# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Wednesday, the 24th February 1954.**

The House met in the Assembly Chamber, Kurnool, at eleven of the clock, Mr. Speaker, (the Hon. Sri N. Venkatramaiya) in the Chair.

## I. QUESTIONS AND ANSWERS

### Starred Questions

*Government Servants Conduct Rules.*

*144 Q.—Sri K. Krishna Rao :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether a rule was made in 1951-52 by the Government stating that inferior Government servants of all categories, should hold certain minimum educational qualifications and if so, whether the Government will please place a copy of the order on the table of the House;

(b) whether it is a fact that a number of inferior servants in the Madras State Government Service were ousted from service, even in cases where they were in Government service for over five years prior to the order in clause (a) on the plea that they do not hold the minimum educational qualifications laid down in the order in clause (a);

(c) whether there is any provision in the rules regulating the service conditions of inferior servants in State service, that any rule made should not adversely affect men already in service; and if there is no such rule regulating inferior services, whether there is any such rule with respect to ministerial services and gazetted posts; and

(d) if so, whether the Government will please place a copy of such rules on the table of the House?

The Hon. Sri T. Prakasam :—(a) There is a rule that candidates for appointment to the Last Grade Service (formerly known as Inferior Service) should be able to read and write in the language or one of the languages of the district in which appointment is to be made. This rule has been in existence for a long time. No rule was made in 1951-52.

(b) The answer is in the negative.

(c) There is no such rule in the Special Rules relating to the Last Grade Service but such a rule exists in the general rules which apply to the Ministerial and Gazetted posts. The principle underlying this rule is, however,

[24th February 1954

observed whenever any new rule is made for any service including the Last Grade Service.

(a)

(d) A copy of the rule referred to is placed on the Table of the House.

Sri K. Krishna Rao:— ఆర్యా, ఈ rule క్రింద, అంట చదవను, వ్రాయను రానటువంటి వారిని inferior గవర్నమెంటు ఉద్యోగులుగా నియమించ కూడదు అనే దానిక్రింద, ఈ rule రానిక్రితం నుండి దాదాపు 10 సంవత్సరాలు సర్వీసుగలవారుకూడా తీసివేయబడ్డారు. ఈవిషయమై 5 సంవత్సరములకంటె ఎక్కువసర్వీసు ఉన్నవాళ్లు petitionలు పెట్టుకొన్నారు. వాటిమీద ఏమిచర్యలు తీసుకొన్నారు?

The Hon. Sri T. Prakasam :—చాలామంది ఉద్యోగస్థులను తీసేశారని కృష్ణారావుగారు చెప్తున్నారు. దానినిగురించి నేను కనుక్కుంటాను. విచారణచేసి కనుక్కుంటాను.

Sri K. Krishna Rao :—Secretary of State Services లో ఉన్నవాళ్ళకు మన Constitution లోని 314 వ rule ప్రకారం వారు service లో join అయినతర్వాత, ఏ రూల్సువచ్చినా వారికి వుండే conditions of service లో ఏమీ adverse గా affect కాకూడదు అనే విషయంవుంది. యీ సూత్రం, అనగా ఒకఉద్యోగి, తను service లో join అయిన అనంతరం రూల్సులో ఎట్టిమార్పువచ్చినా, అతనిని adverse గా affect చేయకూడదు అనే సూత్రం యితర services కు అనగా, యితర Gazetted, Non-Gazetted and Inferior services వారికి వర్తించేటట్లు, ప్రభుత్వంవారు ఏమిచేస్తారు? ఈ విషయమై ఏమైనా చర్యలు తీసుకున్నారా?

The Hon. Sri. T. Prakasam :—Notice.

*Police people in the State.*

*145 Q :—Sri T. Lakshminarayana Reddi :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state what the number of Police constables, Sub-Inspectors, Circle Inspectors and Deputy Superintendents of Police and the monthly expenditure for them in the Andhra State is?

The Hon. Sri N. Sanjeeva Reddi :—The number of Police constables, Sub-Inspectors, Inspectors and Deputy

(a) Vide - Appendix I at page 279 infra.

24th February 1954]

Superintendents of Police and the monthly expenditure incurred for them is as follows:—

| Designation | Number of posts | Monthly expenditure incurred |
|---|---|---|
| Constables | 10,719 | 5,42,200 |
| Sub-Inspectors | 753 | 92,100 |
| Inspectors | 133 | 37,700 |
| Deputy Superintendents of Police | 39 | 14,400 |

Police constables 10,719. వాళ్ళకు monthly expenditure 5,42,200 రూపాయలు; Sub-Inspectors 753 మంది: ఖర్చు 92,100; Inspectors 133 మంది ఖర్చు రు. 37,700; Dy. S. P లు 39 మంది ఖర్చు రు 14,400 లు.

Sri T. Lakshminarayana Reddi:— ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత వారి సంఖ్య పెరిగిందో లేదో చెప్పలేకపోయినా, వారి ఖర్చు పెరిగిందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— ఖర్చు తగ్గిందో, పెరిగిందో, ఎంతో ఆలెక్కలను ఎప్పుడుఅంటే అప్పుడు వ్యవధి లేకుండా చెప్పడం సాధ్యంకాదు.

Sri N. Sivarami Reddi :— Circle Inspectorలకు D. S. P లకు మధ్య Dy. S. P.•లు వున్నారు. అనవసరము కాబట్టి Dy. S. P. పదవులను రద్దుచేసినట్లైతే ఖర్చు తగ్గుతుంది కదా? ఈఅభిప్రాయం చాలా మందికి ఉంది. Dy. S. P. లను రద్దుచేసే విషయమై ప్రభుత్వం వారికి కూడా ఇలాంటి అభిప్రాయమేమైనా ఉన్నదా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఈ Dy. S. P.లకుఅయ్యే ఖర్చు 14 వేలు మాత్రమే. ఇది ఏమంత పెద్దఖర్చు కాదు. Dy. S. P. లను తీసివేసే అభిప్రాయంమాత్రం మాకులేదు. ఈ Dy. S. P.లు D. S. P.లకు Circle Inspectorsకు మధ్య administrative affairs కు అడ్డం కల్గిస్తున్నారన్నారు. Dy. S. P.లు కనుకలేక పోతే D. S. P.లు జిల్లాలో ఒకచోటఉండి జిల్లాఅంతటిలోని విషయాలను చూసుకోవడం కష్టం. అందుచేత Dy. S. P. లు ఉండాలి. అందులోను కర్నూలు జిల్లాలో అయితే ఒక్కొక్క circle ఒక province అంత ఉంటుంది. అందుచేత Dy. S. P.లను తీసివేయడం జరగదు. ఇంకా

[24th February 1954

కొంతడబ్బు ఖర్చయినా 3, 4 మంది Dy. S. P.లను వేయడం ఇప్పుడు అవసరం.

Sri P. Pundarikakshacharyulu:— ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి Dy. S. P.ల ఖర్చు గురించి చెప్పారు. ఇది వారి నెల జీతములకయ్యే ఖర్చు మాత్రమేనా లేక వారి ఆఫీసులలో సిబ్బందికయ్యే ఖర్చు కలుపుకుని కూడానా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:— వాళ్ళకు ఆఫీసులు ఎక్కడుంటాయండీ. వాళ్ళకు ఒక్క గుమాస్తామాత్రమేఉంటాడు. వాళ్లకు జవానులు Police constables ఎలాగా ఉండనేఉన్నారు. వాళ్ళ నెల జీతం గుమాస్తా జీతములు కలిపి ఉన్నాయండి.

Sri Vavilala Gopalakrishnaiah :— వారి కున్నటువంటి orderlies కయ్యేఖర్చు కూడా Dy. S. P. ఖర్చులక్రిందకే వస్తాయి. అంటే ఆ గుమాస్తాజీతం, వారివద్దనుండే 3 గురు 4 గురు orderlies ల జీతాలుకూడా వారిఖర్చుక్రిందకే వస్తాయి. ఆ orderlies వారి నిమిత్తమే నియమింపబడిన వాళ్లు కాబట్టి అదికూడా వారి ఖర్చుగానే లెక్కవేయు బడుతుంది. అందుచేత Dy. S. P. లను తీసివేస్తే చాలాఖర్చు తగ్గుతుందని ఒప్పుకుంటారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—గుమాస్తాల ఖర్చులను మాత్రం వీరి ఖర్చులక్రిందనే వేయడం జరిగింది. వారిక్రింద orderliesగా పనిచేసేవారు constables. అటువంటప్పుడు ఈ orderliesకి అయ్యేఖర్చు constables కొరకు అయ్యే 5 లక్షల 42 వేల రూపాయలలోనే ఇమిడి యున్నది. మొత్తంమీద Dy. S. P. లకు అయ్యేఖర్చు తక్కువే. ఇంకో 3, 4 వేలు ఎక్కువైతే అవుతాయి, అయినా Dy S. P.లను తీసివేయడం జరగదు.

Sri Pillalamarri Venkateswarlu:—Dy. S. Psకు ప్రత్యేకంగా ఉండేటువంటి పనులు ఉండవు. కనుక ఈ Dy. S. P. posts ను రద్దుచేయడం మంచిది. ఈ posts అనవసరమని అందరూ భావిస్తు న్నారు. వీరు కేవలం D. S. P.లకు , Circle Inspectorsకు మధ్య ఉండి administration లో అడ్డంకు కలిగిస్తున్నారు. అందుచేత Dy. S. P. posts ను రద్దుచేయడం గురించి ఇదివరకేమైనా ఆలోచనలు జరిపారా ? లేకపోతే ఈవిషయమై మీరు ఆలోచిస్తారా ?

24th February 1954]

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఈ విషయం గురించి 2, 3 సార్లు పరిశీలన జరిగింది పరిశీలన జరిపి అన్ని విషయములు తెలుసు కున్నాము; రద్దుచేస్తే సంభవించే విషయాలన్నీ తెలుసుకున్నాం. అందువల్ల ఈ విషయమై ఇంకొకసారి పరిశీలన జరపనవసరం లేదను కుంటున్నాను. అయినా ఆలోచిస్తాము.

Sri K. Govinda Rao :—ప్రతిజిల్లాలోను 10 లేక 20 మంది Sub-Inspectors పని లేకుండా వున్నారని తెలుసా? కొన్నికొన్ని జిల్లాల్లో పోలీస్ స్టేషన్‌లకు సబ్ ఇన్‌స్పెక్టర్లు వచ్చి సంతకములు పెట్టి వెళ్ళిపోతున్నారనీ, వారుఅక్కడ పోలీస్‌స్టేషన్లో వుండడం లేదనీ, ఉండ కుండా ఇంటికివెళ్ళి పోతున్నారని ఉపముఖ్యమంత్రిగారికి తెలుసునాండి?

The Hon. Sri N. Sanjeeva Reddi :—తెలీదండీ.

Sri G. Rama Rao :—Dy.S.P. లకు నెలజీతాలకన్న T. A. లు ఎక్కువ వస్తాయని మంత్రిగారికి తెలుసునాండి?

The Hon. Sri N. Sanjeeva Reddi :—తెలుసునండీ, పనిమీాద వాళ్ళు ప్రయాణం చేసినపుడు T. A. యివ్వనవసరం లేదంటారా? వారిని దేనికైనా పనికి పంపినపుడు తప్పక వాళ్ళకు T. A. లు యివ్వ వలసిందే. యివ్వక తప్పదు.

Sri P. Narasimha Reddi :—కర్నూలు జిల్లాలోవున్న పోలీస్ constables ఇక్కడ పనికిరాకనా లేక చాలకనా కడప, మొదలైన ఇతర జిల్లాలనుండి constables ను transfer చేసినది? వారిలో చాలా బీదవారున్నారు. చాలాబాధపడుతున్నారు. వారి కుటుంబాలు ఇళ్ళు లేక, డబ్బు చాలక చాలాఅవస్థ పడుతున్నారు. అట్టివారు కనుక, petitionలు పెట్టుకుంటే వారిని తిరిగి వెనుకకు పంపేస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi ;—వారు ఏ కారణముల వల్ల యిక్కడికి పంపబడ్డారో తెలుసుకుంటే ఆ విషయమై ఆలోచించు తాను. ఆకారణము లేవో తెలుసుకోండి.

Sri P. Narasimha Reddi :—వారు petition పెట్టుకుంటే వారి case consider చేసి వెనుకకు పంపేస్తే మీాకు చాలా thanks చెప్పుకుంటారు. వారిలోకొందరు బందోబస్తుకై యున్నారు. చాలామంది బాధపడుతున్నారు. అందుచేత వారిని వెనుకకు పంపుటకు ఆలోచిస్తారా?

[24th February 1954

The Hon. Sri N. Sanjeeva Reddi:—మిత్రులు వారిని transfer చేయడానికి గలకారణములు తెలుసుకుంటే వాటిని బట్టి విచారించ గలను.

Sri M. Hanumantha Rao :—అధ్యక్షా! ఉపముఖ్యమంత్రిగారు ఈ విషయమై ఇదివరలో పరిశోధనలు జరిపామంటున్నారు. జరిపినట్లైతే వాటి పర్యవసాన మేమిటో తెలియజేస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—పర్యవసాన మేముంది ? Dy. S. P. లను రద్దు చేయకుండా ఇలాగ continue చేయటమేనని పర్యవసానం.

Sri K. Malakondayya :— Dy. S. P. లకు చాలా తక్కువ డబ్బు ఖర్చవుతున్నదని మంత్రిగారు సెలవిచ్చారు. అసలు Dy. S. P.లు ఉండడం అనవసరమని చాలామంది constables, Sub-Inspectors, సెలవిచ్చి యున్నారు. దానినిగురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నారా !

The Hon. Sri N. Sanjeeva Reddi:- ఈ Police department police constables యొక్క sub-Inspectors యొక్క opinions ప్రకారం పనిచేయదు. అందుచేత ఈ constables యొక్క, Sub Inspectorsయొక్క opinions consider చేయడం అనవసరం. Sub-Inspectors ను అడిగితే వాళ్ళు Dy. S. P లను తీసేసినట్లైతే వారే ఈ పనులుఅధికారం నిర్వహిస్తా మంటారు. అందుచేత వాళ్ళ opinions ప్రకారం చేయడం జరగదు.

Sri S. Vemayya :—అయ్యా, ఇప్పుడు మంత్రిగారు చెప్పడంలో ఉద్యోగుల సంఖ్య శెలవిచ్చారు. ఇందులో హరిజనులు ఎంతమంది ఉన్నారో చెప్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ప్రత్యేక ప్రశ్న వేస్తే జవాబు చెప్తాం.

Sri R. Siddanna Gowd :—ముందు నోటీసు అవసరమైతే ఇస్తాం. ఇందులో D. I. G. లు ఎంతమంది ఉన్నారో శెలవిస్తారా ?

The Hon. N. Sanjeeva Reddi :—ఇందులో ముగ్గురు ఉన్నారు. ఆవిషయం నాకు తెలుసు.

Sri K. Krishna Rao :—కడపజిల్లానుంచి transfer చేశారని చెప్పారు. నెల్లూరు జిల్లానుంచికూడా transfer చేసి అక్కడనుంచి 400 మైళ్ల దూరంలో ఎందుకు పడేస్తున్నారో శెలవిస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఆ సంగతి విచారిస్తాం అని చెప్పానుగా !

Sri S. Kasi Reddi :—అధ్యక్షా, నెల్లూరుజిల్లానుంచి constables కొందరిని ఇక్కడికి transfer చేశారు. అందువల్ల వాళ్ళను వెంటనే అక్కడికి మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

The Hon. Sri N. Sanjeeva Reddi :— ప్రతిజిల్లా వాళ్లూ ఒక్కొక్కళ్లేలేచి చెపుతున్నారు. అందర్నిగురించి ఆలోచిస్తాం అని చెప్పాను.

Sri S. Narayanappa :—చాలామంది Sub-Inspectors గా పనిచేసిన వాళ్ళను Head Constables గా revertచేసినట్లు తెలుస్తున్నది. అలా revert చేసిన వాళ్ళను తిరిగి Sub-Inspectors గా మార్చడానికి ప్రయత్నం చేస్తారా !

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఈవిషయంలో గత సారి సమాధానంచెప్పాం. హైద్రాబాదుకు ఈరాష్ట్రంనుంచి కొంత మంది పోలీసుసిబ్బందిని పంపినప్పుడు కొంతమంది Head Constablesను తాత్కాలికంగా promote చేశారు. తిరిగి ఆ సిబ్బంది వచ్చినతరువాత వీళ్లను revert చేయవలసి వచ్చింది. కాని వాళ్లయొక్క యోగ్యతలను బట్టి promote చేస్తాం.

Sri K. Subba Reddi :—మంత్రిగారు తెలవిస్తూ Dy. S. P. ల దగ్గర Constables కూడా పనిచేస్తున్నారని చెప్పారు. Constables నే ఆర్డర్లీస్‌గా పనిచేయిస్తే ఖర్చు తగ్గుతుందికదా ! దీన్ని చట్టసమ్మతంగా చేస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—తప్పకుండా చట్టసమ్మతంగా చేస్తాం. ఆఫీసుపని చేయుటంలో తప్పేమీ లేదు.

Sri K. Rajagopala Rao :— సబ్ ఇన్‌స్పెక్టర్లను depromote చేయడం విషయంలో కొన్ని కోర్టుకుకూడా ఎక్కినట్లున్నది. వాటి పర్యవసానం ఏమైనదో చెప్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—నాకు తెలియదు.

Sri C. Subbarayudu :—ఈ పోలీసు డిపార్టుమెంటులో ఆంధ్రుల కంటె ఆంధ్రేతరులు చాలామంది చేరారనే సంగతి తెలుసునా? దాన్ని గురించి ఏమైనా చర్య తీసుకుంటారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:— All India Services తో మనకేమి సంబంధంలేదు. అయినప్పటికి అరవరంగు ఉన్నంత మాత్రంచేత వాళ్లు ఇక్కడ పనిచేయకూడదని లేదు. ఎక్కడో South Africa లో ఉన్నరంగు విధానాన్ని మనం అనుసరించడం బాగుండదు.

Sri V. Sri Krishna :—పోలీసువాళ్ల డ్యూటీని గురించి చెప్పారు. అధికార్ల పిల్లలను ఎత్తుకుమోయడం, నీళ్లబిందెలు తేవడంకూడా వాళ్ల డ్యూటీలోవేనా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఎవరైనా ముద్దుగా ఉన్న పిల్లలు కనిపిస్తే వాళ్లను ఎత్తుకోవడం సహజం. దాంట్లోతప్పేమీ లేదనుకుంటాను అవి డ్యూటీస్‌లోకరావు.

Sri Vavilala Gopalakrishnaiah:— ఈమధ్య కాన్‌స్టేబుల్స్‌ను అదనంగా రిక్రూట్ చేసినట్లు కనబడుతోంది నిజమేనా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—Constables ను అదనంగా రిక్రూట్ చేయలేదు.

Sri G. Rama Rao :—ఆర్డర్లీలకు బూట్లు తుడవడంకూడా ఒక పనేనా ? అయితే Dy. S. P.లు వీరి నందుకు ఉపయోగించవచ్చునా?

The Hon. Sri N. Sanjeeva Reddi :— ఏమేమి తుడుస్తుంటారో నాకు తెలియదు. నేను చూడలేదు.

Sri P. Pundarikakshacharyulu :— పోలీసు Sub-Inspectors గురించి, Circle Inspectors గురించి స్పెషల్ బ్రాంచి పోలీసువాళ్ల ఖర్చుగురించి చెప్పారు. స్పెషల్ బ్రాంచి పోలీసుల ఖర్చు ఇందులో ఉందా లేక స్పెషల్‌గా వాళ్లకు ఎంత ఖర్చు అవుతున్నదో చెప్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—పోలీసు ఖర్చు అంతా కూడా అందులో చేరి ఉంటుంది.

Sri Pillalamarri Venkateswarlu :—ఈ Dy. S. P. లు పోలీసు Department లో ఈ Department పుట్టినప్పటినుండి ఉంటున్నారా లేక ఈ మధ్య వచ్చారా ? ఈ పదవులను రద్దుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— ఇది ఎప్పుడు పుట్టింది కూడా నాకు తెలియదు. నోటీసు ఇస్తే దానికి సంబంధించిన వివరాలు ఇస్తాం.

24th February 1954]

Sri K. Venkayya :—పోలీసులచే తోటలకు నీళ్లుపోయిస్తుండగా చిత్రాలు తీయడం కూడా జరిగింది. ఇప్పుడైనా మంత్రిగారు వాటి విషయంలో విచారించి దాన్ని సక్రమమైన పద్ధతిలోకి తీసుకొన్నారా అని పశ్నిస్తున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఒకరు బూట్లు తుడిపిస్తున్నారని, ఇంకొకళ్లు పిల్లలను ఎత్తుకుంటున్నారని, తరువాత తోటలకు నీళ్లుపోయిస్తున్నారని చెప్పారు. ఈ విషయంలో ఒక general circular మాత్రం ఉంది. దాన్ని వాళ్లు అనుసరిస్తారని నాఉద్దేశం.

*Land revenue in Anantapur district.*

*146 Q.—Sri T. Lakshminarayana Reddi :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) the balance of land revenue to be collected in Anantapur district in October 1953;

(b) why penalty is levied on cholam and ragi cultivation in tank-bed lands; and

(c) the total penalty levied in Agraharam tank cultivated land and the penalty on cultivated land in Bukkapatnam tank?

The Hon. Sri K. Koti Reddi :—(a) Rs. 8,20,285-14-2.

(b) Penalty is levied in F.1363 as cultivation of tank-bed lands without permission is prima facie objectionable.

| | |
|---|---|
| (c) Penalty levied on cultivated land in Agraharam Tank in Penukonda Tank in F. 1363. | Rs. 844-3-0. |
| Penalty levied on the cultivated land in Bukkapatnam tank in F. 1363. | Nil. |

Sri T. Lakshminarayana Reddi :— అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి tank bed lands కు పెనాలిటీలు నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. ఇప్పుడున్న కష్టపరిస్థితుల్లో ఆ వసూలుచేసిన డబ్బు తిరిగి వాళ్లకు ముదరా ఇచ్చేసంగతి ప్రభుత్వం ఆలోచిస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—ఆలోచిస్తాం.

Sri N. Sivarami Reddi :—ఈ tank beds లో ఉండేటటువంటి lands కాక వాటికి దూరంగా foreshore లో ఉండే landsలో కూడా పెనాలిటీ వసూల్లుచేయడం జరుగుతున్నది. అక్కడనుంచి

వాళ్ళను తరమడం కూడా జరుగుతున్నది దాన్నిగురించి ప్రభుత్వం స్పష్టంగా ప్రకటిస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—ఈ విషయం నిన్నకూడా చెప్పాను ముఖ్యంగా ఈ tank bed lands లో ఉన్న మన్నంతా కొట్టుకొనిపోయి నీళ్లు ప్రవహించకుండా చేయడంవల్ల ఈ భూమంతా పాడైపోతుంది. రెండవదేమంటే అలాంటి సందర్భాలలో ఈ tank యొక్క capacity increase చేయవలసిన అవసరాలు కూడా వస్తుంటాయి. అలా కెపాసిటీ హెచ్చుచేయవలసి వచ్చినప్పుడు ఈ ప్రక్కన ఉన్న భూములుకూడా మునిగిపోతాయి. ఇప్పుడు వాటికి పట్టాలు ఇస్తే ప్రభుత్వం వాటిని తిరిగి కొనుక్కోవలసి వస్తుంది. కాబట్టి అటువంటి వాట్లకి హెచ్చుగా ఏమైనా పెనాలిటీలు వేస్తే దాన్నిగురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Sri T. N. Venkata Subba Reddi :—మంత్రిగారు tank bed lands నుసాగుచేయడంలో prima facieగా అభ్యంతరకరమని చెప్పారు. Tank bed lands ను, కరణాలు, రెడ్లు కొంతడబ్బు తీసుకుని, సాగు చేసుకోవచ్చునని చెపుతున్నారు. ఏయే tank bed lands సాగుచేసుకో వచ్చో, ఏవి సాగుచేసుకోకూడదో ప్రజలకు చెప్పి వాటిబాధ్యత అంతా వాళ్లమీదేపెట్టి వాళ మీద అనవసరంగా penalties వెయ్యకుండా చేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—ఏవో కొన్ని సందర్భాలలో మాత్రమే tank beds ను సాగుచేసుకోడానికి అనుమతి యిస్తారు. వర్షాలు లేకగాని ఇతర కారణాలవల్లగాని కరువువస్తే ప్రత్యేకంగా permission యిస్తారు. ఈ permission కూడా కరణముగాని రెడ్డిగాని యివ్వడానికి అధికారంలేదు. Permission లేకుండా సాగుచేస్తే మాత్రం penalty వేస్తారు. ఎక్కడైనా రెడ్డిగాని, కరణముగాని permission యిచ్చినట్లు మానోటీసులోకి వస్తే మేము తప్పకుండా చర్యతీసుకుంటాము.

Sri T. N. Venkata Subba Reddi :—No, Sir, the point is this. Unless the ryot has been given a permit to cultivate tank bed, he cannot cultivate it; if he does cultivate it without a permit he will be liable to be charged with a penalty. So, when the village officers want that tank beds should not be cultivated, they should say that tank beds should not be cultivated whenever they see them being cultivated, and not keep quiet.

24th February 1954]

The Hon. Sri K. Koti Reddi:—ఇటువంటి విషయాలు దొంగతనంగా జరుగుతూ వుంటాయి. కరణాలు, రెడ్లు డబ్బు తీసుకొని tank beds సాగుచేసుకోవచ్చునని ఎక్కడైనా పర్మిషన్ యిచ్చినట్లు నా నోటీసులోకి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము.

Sri K. Bapanna Dora:—అధ్యక్షా, ఈ tank beds, వుంతలు మైనర్ ఇరిగేషన్ చెరువులు, P. W. D. చెరువులు ఇంకా మంత్రిగారి ఇంటిముందు ఖాళీభూములు అన్నీ encroachments లో వున్నాయి. ఎన్నాళు వీటిని ఈ విధంగా కొనసాగిస్తారో తెలియడంలేదు. వీటిని వెంటనే ఆపుచెయ్యనైనా చెయ్యాలి లేకవాళ్ళకు యివ్వనైనా యివ్వాలి. ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో చర్య తీసుకుంటుందా?

The Hon. Sri K. Koti Reddi:—వివరాలు నాకు తెలియవు. వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెప్తాను. వీరి ప్రశ్న చాలా వివరాలతో కూడుకుని వుంది.

Sri T. Nagi Reddi:—అభ్యంతరకరమైన tank beds ను సాగు చేయడం మంచిదికాదని ప్రభుత్వోద్దేశ్యము. Tank bedsలో ఉపయోగకరమైనవి, నిరుపయోగకరమైనవికూడా వున్నాయి. ఉపయోగకరమైనవి, నిరుపయోగకరమైనవికూడా సాగుచెయ్యకూడదని చెపితే కొన్నికొన్ని చోట్ల నిరుపయోగకరమైనవేవో తెలియక ఉపయోగకరమైన tank beds కూడా సాగుచెయ్యడం జరుగుతూ వుంటుంది. నిరుపయోగకరమైన tank beds సాగుచేసుకోడానికి పర్మిషన్ యిస్తే ఉపయోగకరమైన tank beds సాగుచెయ్య కూడదని వారికి తెలుస్తుంది. కాబట్టి ప్రభుత్వం ఆవిధంగా చేస్తారా?

The Hon. Sri K. Koti Reddi:—నిరుపయోగ కరమైన tank beds (abandoned tank beds) మంజూరు చెయ్యమని మాకు అర్జీలు వస్తున్నాయి. వాటిని తీరా మంజూరు చేశాక ఏకారణంచేతనైనా ప్రభుత్వం సదరు చెరువులు మరమ్మత్తు చేయాలంటే కష్టం అవుతుంది. తీరా వారు సాగుచేసిన భూములనుకూడా నష్టపోతారు కాబట్టి శాశ్వతమైన పట్టాలు యివ్వకూడదని నిశ్చయించాము.

Sri V. Rama Rao:—అధ్యక్షా, జమీందారీ విధానం రద్దుచేసిన తర్వాత అనేకమంది జమీందార్లు సెటిల్మెంటు ఆఫీసర్లను స్వాధీన పర్చుకొని చెరువుగట్లను ఆక్రమించుకొని ప్రజలకు చాలా యిబ్బందుల

కలుగజేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం సదరు జమీందార్లను ఆక్రమణల నుంచి తొలగించడానికి యేర్పాట్లు చేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—ఇదివరలోనే జమీందార్ల పేర పట్టాలు పుట్టబడితే వారిని తొలగించడానికి వీలుండదు. కానిపట్టాలు పొందని ఆక్రమణలుంటే మాత్రం ప్రభుత్వం చర్య తీసుకోవచ్చు.

Sri K. Rajagopala Rao :— ఈ ప్రశ్నలో జనరల్ పాలసీ గర్భితమై వుంది. పేదరైతులమీద ఒక్కొక్కసారి 10 రెట్లు, 20 రెట్లు penalties విధిస్తున్నారు. చాలచోట్ల జమాబంది జరుగుతుంటంవల్ల, యీ విషయాన్ని గురించి వివరంగా చర్చించడానికి అరగంట వ్యవధి యివ్వాలని కోరుతున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi :—మీకు కావలిస్తే మధ్యాహ్నం పెట్టుకోవచ్చు.

Sri Pillalamarri Venkateswarlu :—Penalties వెయ్యకుండా హామీ యిస్తే ½ గంట చర్చ అవసరంలేదు. మంత్రిగారు ఉద్యోగస్తులకు ఆవిధంగా హెచ్చరికలు చేయడానికి అంగీకరిస్తే చాలు.

Mr. Speaker :—The answer is, in all cases encroachments are objectionable; there are general instructions to that affect ; and so in such cases penalties will be levied.

Sri K. Rajagopala Rao :—ఈ చర్చలో ప్రభుత్వాన్ని మేము convince చెయ్యగలిగితే చాలామందికి penalties లేకుండా చెయ్యగల్గిన వాళ్లమవుతాము. కాబట్టి తమరు మరికొంత చర్చకు అనుమతించవలసిందిగా మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—I cannot allow any debate. But I can allow some more supplementary questions.

Sri Pillalamarri Venkateswarlu:—అభ్యంతరంలేని భూములు ఆక్రమణ విషయమై penalties వేయకూడదన్నారు. అదే విషయాన్ని మంత్రిగారు చెప్పడం అవసరం. అసలు చిక్కేమిటంటే కరణాలు, మునసబులు, రెవెన్యూ ఆఫీసర్లందరూ కలిసి ప్రతిదానిని అభ్యంతరమైనదని వ్రాయడం జరుగుతోంది. Specific గా కొన్ని tank bedsను చూపించి వాటిని తప్ప ఇతరమైన వాటిని ఆక్రమించకూడదని చెపితే రైతాంగానికి వీలుగా వుంటుంది. లేకపోతే వారు అయోమయస్థితిలో వుండడం, ప్రభుత్వం అనుకున్న దానికి భిన్నంగా ఆక్రమణలు వగైరాలు జరుగు

తుండడము సంభవిస్తుంది. ఒకసారి తీరా penalty వేసినతర్వాత దానిని తగ్గించుకోడానికి రెవెన్యూబోర్డు దాకా పోయి చాలా యిబ్బందులకు గురికావలసి వస్తోంది ఒక అరగంట చర్చకు అవకాశం యిస్తే దీనిని గురించి వివరంగా చెప్పడానికి అవకాశం కలుగుతుంది.

Mr. Speaker: I feel there is no need for a half-an-hour debate. As I can understand the position, the rule is always there; it is a general rule. The accused in such cases will always be the karnam, the Reddi, or the village officer. If they misbehave proper action may be taken against them. How can general instructions, particularly as to which encroachments are objectionable and which encroachments are not objectionable, be issued. It cannot be generalised. So I do not allow any half-hour debate.

*Petitions for house-sites.*

*147 Q.—Sri M. Lakshmanaswami:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(a) whether the Government received petitions for house-sites in the years 1951-52 and 1952-53 from the following villages of the Vijayawada taluk:—

1. Uppalur.
2. Garikaparru.
3. Nidamanuru.
4. Edupogallu.
5. Gudavalli.
6. Thenneru.
7. Thotlavalluru.
8. Velagaleru.
9. Boddapadu.

(b) the action taken thereon; and

(c) the stage of each of these cases?

The Hon. Sri D. Sanjivayya:—(a) Yes.

(a)

(b) & (c): The information is placed on the table of the House.

Sri V. Sri Krishna:—ఇక్కడ మీరు ఇచ్చిన information బట్టి కూడా 1950-51 సంవత్సరములో వచ్చిన పిటిషన్లు draft declarations అయినప్పటికీ రెండుసంవత్సరాలు పట్టింది. మిగతా పనులు అవ

(a) Vide Appendix II at page Infra

[24th February 1954

డానికి 1954 వరకు పట్టింది. ఇంకా పూర్తికాలేదు. దీనికి departmental delays కారణమా? Under-staff అవడం కారణమా! కొన్నిసందర్భాలలో 1943 కేసు ఇప్పటికీ dispose కాకుండా వున్నప్పుడు ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకుంటారా?

The Hon. Sri D. Sanjivayya :—1943 నుంచి pending గా వుంటున్నది ఏమిలేదు. 1949 కి సంబంధించినది కూడా complete అయినది అని ఇక్కడే వున్నది. The acquisition of land was there and after that the award was passed in March 1953; and then, the land was handed over to the Harijans in Aug. 1953. తరువాత staff తక్కువ అవడం కారణం అంటున్నారు. Statement లోనే నాల్గవ కేసు చూడండి. Objection was raised by the owner who has some alternative dry land. The alternative lands were considered suitable but a report regarding the suitability of the land under public health point of view is awaited from the District Health Officer. తరువాత కోర్టులకు వెళ్లిన కేసులువున్నాయి. కొంత ఆలస్యం జరుగుతుంది కోర్టులకు వెళ్ళినప్పుడు ఏమిచేస్తాము?

Sri K. Rajagopala Rao :—నాల్గవ అంశాన్ని ఉదాహరణగా చూపించారు ఆరో అంశం చూడండి అసలువ్యవహారం తెలుస్తుంది. The District Welfare Officer inspected the land on 13-12-53. The Collector has promised to send draft declaration soon. 19 1లో application పెట్టారు. 1951 లో కలెక్టరుకు త్వరగా పంపిస్తాము అన్నారు. అంటే అప్లికేషను పెట్టుకున్నాక వాళ్ళందరికి విచారణ జరుగుతునే వుంటుందన్నమాట. దీన్నిబట్టి యీ ప్రొసీజరులోనే లోపమున్నదని తేలుతుంది. ఆ పద్ధతిని మార్పించి దీని పనులు త్వరగా జరిగించడానికి తగిన ఏర్పాట్లు చేస్తారా?

The Hon. Sri D. Sanjivayya :—Procedure లో defects వున్న విషయం వాస్తవమే. ఈ defects ను తీసివేయడానికి Land Acquisition Act ను amend చేయవలసివుంటుంది. అది పెద్ద సమస్య. దీనిలో అనుభవంవున్నవారంతా ఆలోచించి దీని విషయం చేయవలసి వుంటుంది.

Sri V. Sri Krishna :—మీరిచ్చిన వివరాల్లో 1943 లోని కేసులు వున్నాయి అని నేను చెప్పలేదు. 1949 నుంచి ఇందులోవున్నాయి.

కాని 1943 కు సంబంధించినది బాపట్ల తాలూకా మంతెన వారిపాలెం నుంచి ఒకటివున్నది. దాని విషయం ఇన్స్పెక్టరుకు వ్రాస్తే వారు రిపోర్టు పంపించకుండావున్నప్పటికి action తీసుకోని సందర్భాలు వున్నాయి. కొన్నిప్రాంతాల్లో under staff అవడం మూలాన జవాబులు రాలేదంటున్నారు. కారణం విచారించి త్వరగా పూర్తి ఏర్పాట్లు చేస్తారా ? రావడానికి 6 నెలలు పడుతోంది అప్పులుచేసి కట్టినడబ్బు నిలువ వుండడంమూలాన delays జరుగకుండా వెంటనే తగు శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను.

The Hon. Sri D. Sanjivayya :—ఆఫీసర్ల అశ్రద్ధవల్ల ఏమీ జరుగలేదని నేను అనుకుంటున్నాను. ఆఫీసర్లు జిల్లాకు తగినంతమంది లేరని నేను అనుకోంటున్నాను. ఎక్కువమందిని నియమించకపోడానికి సాధారణంగా వుండే కారణం వుండనే వున్నది. జిల్లా అంతకి ఒకే Welfare Officer వుంటాడు ఆయన conveyanceకు జీపు ఏమీ వుండక పోవడంమూలాన రైలు, బస్సులమీద వెళ్లాలి. వీటినన్నింటిని నివారించి త్వరగా పనులు అవడానికే మేమూ ఆలోచిస్తున్నాము.

Sri V. Rama Rao :—Alternate dry lands అని చెబుతున్నారు. Wet lands అయినప్పుడు పల్లెకు దగ్గరగా వుంటే అనుకూలంగాని ఒకమైలు, రెండుమైళ్లు దూరంలో dry lands ఇస్తామంటున్నారు. Wet lands ఇవ్వడాన్ని దృష్టిలో పెట్టుకుని వాటినిఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

The Hon. Sri D. Sanjivayya :— హరిజనులను గ్రామాలకు చాలా దూరంగా తీసుకుపోయే పరిస్థితులు వుంటె wet lands కూడా acquire చేయమని ఉత్తర్వులు ఇస్తున్నాం.

*Abolition of Prohibition*

*148 Q.—Sri P. Syamasundara Rao:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

(a) whether the Government propose to abolish Prohibition; and

(b) if not, why not ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—(a) As the hon. Member is aware, a Committee has been appointed to review the working of Prohibition and examine the entire question. On receipt of the recommendations of

the Committee the Government will consider the whole question regarding the future policy of Prohibition.

(b) This does not arise in view of the answer to clause (a) above.

గతమాసంలో మద్యపాన నిషేధం గురించి సమగ్రంగా పరిశీలించి నివేదించడానికి ఒక సంఘాన్ని నియమించిన విషయం గౌరవనీయులైన సభ్యులకు తెలిసినవిషయమే. ఆసంఘం ఆ విషయాన్ని పరిశీలించి ఒక నివేదికను తయారుచేసిన విషయంకూడా అందరికీ తెలుసు ; ఆనివేదికను బల్లపైన పెట్టాముకూడ. ఆ నివేదికనుగూర్చి విచారణచేసి ముందు ఏమి చేయవలసింది అనేవిషయం మంత్రివర్గం నిర్ణయించ నున్నది . ప్రశ్న 2 వ భాగంకు సమాధానం ; లేదు.

Sri K. Rajagopala Rao:—మంత్రివర్గం ఇంకా నిర్ణయించ లేదని చెబుతున్నారే ! అయితే కమిటీ రిపోర్టును ప్రభుత్వం అంగీకరించబోవడం లేదని ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు చేస్తున్న ప్రకటనలూ, ఇస్తున్న ఉపన్యాసాలు వ్యక్తిగతమైనవే నంటారా ? ఆ విషయంలో యీ మంత్రిగారికి కూడా ఏమైనా ఉత్తరువులు వచ్చాయా ? ఈ ప్రొహిభిషన్ పై ప్రభుత్వ పాలసీ ఏమిటి ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—ఉత్తరువుల సంగతి నాకు తెలియదు కాంగ్రెసు పార్టీకి సంబంధించి ఆయన చెప్పారు. నేను కాంగ్రెసువాణ్ణే. మంత్రివర్గం ఇంకా నిర్ణయానికి రాలేదు. పరిశీలనా చేయలేదు పరిశీలన చేసిన తరువాతగాని పాలసీగురించి చెప్పలేను.

The Hon. Sri N. Sanjeeva Reddi :—నేను కమిటీ గురించి చెప్పలేదు. కాంగ్రెసువాడిగా ప్రొహిబిషను అమలుగురించి చెప్పాను. 20 ఏళ్లబట్టి చెబుతున్నాను అదే repeat చేస్తున్నాను. క్రొత్త ఏమీ లేదు.

*Co-operative Stores, Bhimilipatnam.*

*149 Q.—Sri M. Veerabhadram :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(a) whether the Deputy Registrar of Co-operative societies, Visakhapatnam, had received petitions in the months of September and October 1953 containing misappropriation charges against the President, Co-operative Stores, Bhimilipatnam; and

24th February 1954]

(b) if so, the action taken thereon?

The Hon. Sri D. Sanjivayya :—(a) Yes, Sir.

(b) The Deputy Registrar of Co-operative Societies, Visakhapatnam, made a surprise visit to the Stores on 8-11-'53, when the cash balance of Rs. 8,497-11-0 was produced before him for verification. In the course of inspection of the Stores, he, however, noticed that heavy cash balances were being retained by the President. He, therefore, instructed the President to remit the cash balances to the Vizianagaram Central Bank and the Vizianagaram Central Stores to which the Bhimilipatnam Co-operative Stores is indebted. As the affairs of the Stores were also found to be far from satisfactory, the Deputy Registrar has ordered an enquiry into the affairs of the Stores under section 38 of the Madras Co-operative Societies Acts 1932, to decide its future.

Sri M. Hanumantha Rao :—అధ్యక్షా! తాము యిదివరకు కూడా 1, 2 సార్లు శెలవుయిచ్చారు. కాని యిక్కడ తెలుగుమాత్రమే వచ్చిన సభ్యులు చాలమంది వున్నారు. కనుక తెలుగులో కూడా చెప్పమని కోరుతున్నాను.

(No reply)

Sri T. Nagi Reddi :—చాలమందికి యింగ్లీషురాదు అన్న విషయం అందరికీ బాగా తెలుసు అనుకుంటున్నాను. ప్రశ్నలు అడగాల్సిన మంత్రిగారికి కూడా తెలుగు బాగావచ్చు. అయితే వారు చదివిన యింగ్లీషు reply చూస్తూనే తెలుగులో చెప్పడానికి అభ్యంతరం ఏమున్నది?

(No reply)

Sri G. Anjaneyulu :—మంత్రులు యింగ్లీషులో సమాధానాలు చెప్పడం మాములై పోయింది. తెలుగులో సమాధానాలు చెబితే సప్లిమెంటరీ ప్రశ్నలడగడానికి యింగ్లీషురాని వారికి కూడా అవకాశం వుంటుంది. అలాంటి అవకాశాలు యివ్వడానికి, సాధ్యమైనంతవరకు అన్ని విషయాలు తెలుగులో చెప్పించి మాహక్కులు కాపాడవలెనని Speaker గారిని కోరుతున్నాను.

(No reply)

Sri K. Govinda Rao :—ఎవ్వరన్నా కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. ఈ కోఆపరేటివ్ stores President గా వున్నారా?

[24th February 1954

The Hon. Sri D. Sanjivayya :—కో ఆపరేటివ్ stores President పేరు, వారు ఏ పార్టీకి చెందారో భోగట్టా తెప్పించి చెబుతాను.

Sri M. Veerabhadram :-నవంబరు 8వ తారీఖున రిజిస్ట్రారు వెళ్లి విజిటు చేశారు అని చెప్పారు. అప్పుడు cash balance ఎంతవున్నది అది Central Bank లో deposit చేయించకుండా వారివద్దనే వుంచడానికి కారణం ఏమిటి ?

The Hon Sri D. Sanjivayya :—దానికి సమాధానం original answer లో వున్నది. They were instructed to deposit into the Vizianagaram Central Bank immediately.

Sri T. Nagi Reddi:—Cash వారిచేతనే deposit చేయించారా? లేక enquire చేసి దాన్ని తీసుకొని ఎందుకు deposit చేయలేదు ? defalcation చేసేవారివద్ద cash balance ఎందుకు వుండనిచ్చారు?

The Hon. Sri D. Sanjivayya :—దీనిలో defalcation యేమీలేదు, Registrar గారు deposit చేయాలని ఎక్కడాలేదు.

Sri T. Nagi Reddi :—అప్పుడున్న cash balance ఎంత ? ఆ cash balance లేకుండా చేశారా ? యిప్పుడైనా deposit చేయక పోవడానికి కారణం ఏమిటి?

The Hon. Sri D. Sanjivayya :—8-11-53 తారీఖున వెంటనే విజయనగరం సెంట్రలు బ్యాంక్‌లో deposit చేశారు.

Sri T. Nagi Reddi:—ఎంతచేశారు ? ఎప్పుడుచేశారు ?

The Hon. Sri D. Sanjivayya :—Details కావాలంటే ప్రత్యేకంగా ప్రశ్న వేయండి

Sri T. Nagi Reddi :—ఇంత చిన్న details లేకపోవడానికి ఆ కారణం ఏమిటో విచారిస్తారా ?

The Hon. Sri D. Sanjivayya —వివరాలు యిక్కడ లేవు.

Sri T. Nagi Reddi :—మంత్రిగారి స్థానంలో వున్నవారు యీ ప్రశ్నలు వస్తాయని గ్రహించి వివరాలు సేకరించవలసింది.

The Hon. Sri D. Sanjivayya :— ప్రశ్నలు ఒక దృష్టితో అడుగుతారు. మేమొక దృష్టితో ఆలోచిస్తాం అప్పుడు కోరిన వివరాల్లో కొన్ని రాకపోవడం సహజం.

24th February 1954]

Sri Pillalamarri Venkateswarlu :— మంత్రిగారు చెప్పినట్లు ప్రత్యేక ప్రశ్న అడగడం ఈ ప్రధాన ప్రశ్నకు సంబంధించినది కాకపోతే అడుగవచ్చు. కాని యిది ప్రధాన ప్రశ్నకు సంబంధించినది కాబట్టి ఉప ప్రశ్నలకుసమాధానంయివ్వడం మెంబర్ల హక్కునుమన్నించినట్లవుతుంది. ఇది మెంబర్ల హక్కుకు భంగకరం అవునో కాదో ruling యివ్వాలని కోరుతున్నాను.

The Hon. Sri D. Sanjivayya :—సభ్యులు కొన్ని ప్రత్యేక విషయాలూహించి ప్రశ్నలు వేస్తారు. వాటికి సమాధానం చెప్పడంలో మేము కొన్ని సంగతులు తెప్పిస్తాము. వారికింకా కావలసిన భోగట్టాలు మేము ఊహించకపోవడంవల్ల సమాధానం రాకపోతుంది ఇది సభ్యుల హక్కులకు భంగకరం కాదు.

Sri T. Nagi Reddi:—Speakers' Conference లో జరిగిన కొన్ని నిర్ణయాలను అధ్యక్షులవారి దృష్టికి తీసుకువస్తున్నాను. సరిగా ముఖ్యమైన ప్రశ్నలకు పూర్తి సమాధానం ప్రభుత్వం తరఫున మంత్రి గారు యివ్వలేకపోతే అది పౌరహక్కులకు భంగకరం. కాబట్టి తగిన చర్య తీసుకోవలసిన అవసరాన్ని మీముందు పెడుతున్నాను. ఇప్పుడు యీ ప్రశ్న ఒక M. L. A. కు సంబంధించిన చాల ముఖ్యమైన ప్రశ్న. దీనిమీద చాలా supplementary questions వస్తాయని తెలుసుకొని వుండివుండాలి. ఇకముందైనా పూర్తి వివరాలున్న సమాధానాలు యిప్పించాలని మంత్రిగారికి చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Speaker :—I have made it clear that the Minister should try to secure as much information as possible centering the main question. This will be observed, I think by the Minister.

Sri M. Veerabhadram :—Petitions ఎప్పుడు వచ్చాయి ? ఎప్పుడు enquire చేశారు ? యీ విషయాలనుగురించి సరైన సమాధానం యిప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను

The Hon. Sri D. Sanjivayya :—ఈ ప్రశ్నకు ఊహించినంత మట్టుకు వివరాలు సేకరించి చెప్పాను. ఊహించని supplementary ప్రశ్నలకు ప్రస్తుతం సమాచారం లేనందున సమాధానం యివ్వలేకపోయాము. ఇది సభ్యుల హక్కులకు భంగంకాదు.

Mr. Speaker: Is it not possible to get the name of the particular President?

[24th February 1954

The Hon. Sri D. Sanjivayya :—I never thought that the legislators would ask for the name of the President, nor for the party to which he belongs.

The Hon. Sri N. Sanjeeva Reddi:—I submit the nature of the crime and the action Government has taken are important. The action taken by the Government in the matter is always uniform. It does not depend on the *locus standi* person, or to which side of the House, he belongs.

Mr. Speaker ;—Order, order. ఈ సబ్జక్టులో ప్రెసిడెంటు పేరు ఏమిటి మున్నగు వివరాలు కనీసం curiosity కి అయినా తెలుసుకొని యుండాలి.

The Hon. T. Viswanatham :—ఇప్పుడు వేసిన question details curiosity కి సంబంధించినటువంటిది కాదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఒక complaint చేశారు. దానిమీద తీసుకున్న action గురించి జవాబు యిచ్చారు. అంతేగాని దానియొక్క పరోక్ష వాద ప్రతివాదాలచర్చ judgment చేయడం Legislative Assembly పని కాదు అని మనవిచేస్తున్నాను. Floor of the Assembly ని court గా చేయడం సరైనటువంటిది కాదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker : Anyhow, detailed information relating to the question must be furnished by the Department.

Sri T. Nagi Reddi :—Deposit కట్టారో లేదో information లేదు. Deposit కట్టిన date తెలియదంటారు. ఈలాగు సమాధానమిస్తే యిక supplementary questions వేయడములో అర్థముఉండదు.

The Hon. Sri T. Viswanatham :—అధ్యక్షా, సభ్యులు అసెంబ్లీని court గా భావించి తమ యిష్టమువచ్చిన questions వేస్తున్నారు. ఇది court క్రింద మారిపోయింది. ప్రభుత్వమునారు ఒకపనిని చేయకపోతే ఆపని ఎందుకు చేయలేదని అడుగవచ్చునుగాని court లోని వ్యవహారాలుగా మాట్లాడకూడదు.

Sri T. Nagi Reddi :—వెనుకటి మద్రాసు అసెంబ్లీలో రాజగోపాలాచారిగారు మాట్లాడినట్లు ఇక్కడ విశ్వనాథంగారు కూడ జవాబు యిస్తున్నారు.

The Hon. Sri T. Viswanatham :—ప్రశ్నలుకూడ ఆలాగు వుంటాయి కాబట్టి.

24th February 1954]

Mr. Speaker:— Much can be said on both sides. యిరువైపుల చెప్పడానికి వీలు వుంటుంది. ప్రభుత్వము వీలైనంత detailed information తెప్పించిన మంచిది

*Agricultural Research Farms.*

*150 Q.—Sri S. Vemayya:—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

(a) the number of agricultural research farms in the State; and

(b) the kind of paddy discovered by each research farm?

The Hon. Sri P. Thimma Reddi :—(a) Fifteen.

(b) The more popular strains of paddy evolved at the various Research Farms where research on paddy has been conducted are indicated below :—

| NAME OF STATION | STRAINS OF PADDY EVOLVED |
| --- | --- |
| 1. Agricultural Research Station, Maruteru. | Bontha Akkullu |
| | Potti Basangi |
| | Bontha Krishna Katukulu |
| | Sanna Krishna Katukulu |
| | Guthi Kusuma |
| | Sanna Kusuma |
| | Garika Sanna Vari |
| | Dalwa Sannam |
| | Budama |
| | Vanka Sannam |
| 2. Agricultural Research Station, Samalkota. | Sanna Konamani |
| | Gova Akkullu |
| | Guthi Kitchili |
| | Garika Sanna vari |
| | Sannarlu |
| 3. Government Paddy Farm, Butchireddipalem | Sanna Mulagulukulu |
| | Mulagulukulu |
| | Atragada |
| | Pishanam |
| | Sannavadlu |
| 4. Sugarcane Research Station, Anakapalli | Garikisannam |
| | Mypali |
| | Varganam. |

(a) రాష్ట్రములో వ్యవసాయ పరిశోధనా కేంద్రములు 15 వున్నవి.

[24th February 1954

(b) మారుటేరు అగ్రికల్చరల్ రిసర్చి స్టేషన్‌లో బొంత ఇక్కుళ్లు, పొట్టి బసంగి, బొంతకృష్ణకాటుకులు, సన్నకృష్ణకాటుకులు, గుత్తికుసుమ, సన్నకుసుమ, గరికసన్నవరి, దాల్యాసన్నము, బుడమ, వంకసన్నము; నామర్లకోట అగ్రికల్చరల్ రిసర్చి స్టేషన్‌లో సన్నగోణామణి, గోవా అక్కుళ్ళు, గుత్తికిచ్చిలి, గరికసన్నవరి, సన్నార్లు; బుచ్చిరెడ్డి పాలెము Government paddy farmలో సన్నములగొలుకులు, ములగొలుకులు, ఆట్రగడ్డ, పిపానము, సన్నరడ్లు; Anakapalli Sugarcane Research Station లో గరికసన్నము, మైపాలి, వరిగనము

Sri C. Subbarayudu:—బళ్ళారి జిల్లాలోని ప్రాంతాలకు ఉపయోగపడుటకు సిరిగుప్ప, హగరిలలో Agricultural Research Stations వుండినవి. ఇప్పుడు ఇవి మైసూరులో కలపడముచేత బళ్ళారిలోని ఆంధ్రప్రాంతానికి ఉపయోగించుటలేదు కనుక యీ ప్రాంతానికి ఉపయోగపడే కాటన్, మిల్లెట్ రిసర్చిస్టేషన్ పెట్టడం ప్రభుత్వ ఆలోచనలో ఉందా ?

The Hon. Sri P. Thimma Reddi:—ఇప్పుడు నంద్యాలలో ఒక పరిశోధన కేంద్రమున్నది. అది ఇతరప్రాంతాలకు అంతగా ఉపయోగపడదు. సిరుగుప్ప కేంద్రము పెద్దది. ఇదిచిన్నది. యీప్రాంతానికి ఉపయోగపడే మరొక కేంద్రాన్ని స్థాపించాలనే విషయం ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి వుంటుంది.

Sri P. Pundarikakshacharyulu:—ఉత్తర విశాఖలో Agricultural Research Farm పెడ్తామని మద్రాసు శాసనసభలో చెప్పారు. ఇప్పుడు యీ ప్రభుత్వము అక్కడ Research Station పెట్టడానికి పూనుకుంటారా ?

The Hon. Sri P. Thimma Reddi:—మద్రాసు ప్రభుత్వము అనేక విషయాలు చెప్పివుండవచ్చు, ప్రతిజిల్లాలోను ప్రతిప్రాంతములోను ఆయాప్రాంతములోని అవసరాలను అనుకూలములనుబట్టి పరిశోధన కేంద్రములు పెట్టాలని ప్రభుత్వ ఉద్దేశము. అట్టి అవసరమున్నపుడు ఎక్కడ పెట్టాలో ప్రభుత్వము నిర్ణయము తీసికొంటుంది.

Sri Pragada Kotaiah:—అధ్యక్షా, యీ పరిశోధనా కేంద్రములు ఆహారధాన్యములకేనా ? లేక వాణిజ్యపంటలకు కూడానా ?

The Hon. Sri P. Thimma Reddi:—వాణిజ్య పంటలకు సంబంధించిన పరిశోధనలు కూడా జరుపుతూవున్నారు.

24th February 1954]

Sri M. Hanumantha Rao :—మీరు యిచ్చిన రకాలు ప్రజల కందరికి తెలుసు. యీ రకాలుకాక ఇంక ఏమైన కొత్తరకాలను కని పెట్టుటకు పరిశోధనలు చేస్తారా?

The Hon. Sri P. Thimma Reddi:—యితర దేశములలోకంటె మనదేశములో ఎక్కువగా పండించాలని మా కోరిక. పంటకు పురుగు పట్టకుండ గింజలు తగ్గిపోకుండ ఏ ఎరువు వేస్తే ఎక్కువ పండునో అనే వాటిపైన పరిశోధనలు చేస్తారే కాని, ఆకాశమునకు వెళ్లి మేఘాలనుంచి వర్షము రప్పించే శక్తి ఎవరికి లేదు. ఎక్కువ పంట పండించడానికి కృషిచేస్తారు.

Sri K. Govinda Rao :—ఆంధ్రలో వేరుశెనగపంట చాల ఎక్కువగా పండుతుంది. దీని విషయములో పరిశోధన లేమైన చేస్తున్నారా?

The Hon. Sri P. Thimma Reddi :—వేరుసెనగ పండు ప్రాంతాలలో పరిశోధనలు జరుగుతున్నాయి

Sri V. Sri Krishna:—మంత్రిగారిచ్చిన సమాధానాన్నిబట్టి సగటున జిల్లాకొక కేంద్రంవుంది. రాష్ట్రి మొత్తముమీద పరిశోధనా కేంద్రములు చాలకావలసివున్నవి. ఇప్పుడు అగ్రికల్చరల్ కాలేజినుండి 1951–52 నుండి ఉత్తీర్ణులైనవారు ఉద్యోగాలులేక ఖాళీగావున్నారు. అలాంటివారిని అందరిని పరిశోధనా కేంద్రములలో నియమించి సంఖ్య పెంచితే నిరుద్యోగం పరిష్కారమౌతుంది, వ్యవసాయము, పంటల అభివృద్ధి జరుగుతుంది గదా! అలాచేస్తారా?

The Hon. Sri P. Thimma Reddi :—ఆర్థిక సౌభాగ్యము పెంపొందిన అన్నిప్రాంతాలలో కూడ పరిశోధనాకేంద్రములు పెట్టెదము.

Sri V. Rama Rao :—పదిసంవత్సరముల నుంచి వేరుశెనగకు పురుగుపట్టి పంటపాడైపోతున్నది. యీ విషయమై ప్రభుత్వమేమైన శ్రద్ధ తీసికొని పురుగును పోగొట్టడానికి కృషిచేస్తారా?

The Hon. Sri P. Thimma Reddi :—వేరుశనగ పంటకు 10సంవత్సరాలనుంచి పురుగుపట్టి నాశనమైపోతే రైతులు యీ పంటను వదలుకొనేవాండ్లు. యీ పురుగును చంపడానికి పరిశోధన కేంద్రాలలో పరిశోధన చేస్తున్నారు.

Sri G. Satyanarayana :—పరిశోధన కేంద్రాలలో వంక సన్నాలు, సన్నాలు, కృష్ణకాటుకలు మాత్రమే ఎక్కువగా పరిశోధన

జరుగుతోందని మంత్రిగారు చెప్పారు. చాలాకాలంగా యీ రకాలు ఉన్నప్పటికి ఇదివరకటివాటికీ, యిప్పటివాటికీ రాలుబడిలో మార్పులు కనిపెట్టారన్న సంగతి మంత్రిగార్కి తెలుసునా?

The Hon. Sri P. Thimma Reddi :—అన్నిరకాలు ఎక్కువ పంటపండేటట్లు పరిశోధనలు జరుగుతున్నాయి.

Sri B. Lakshminarasaraju :—రైతులకు మంచిరకపు విత్తులు అందడములేదు, దానిని గురించి ప్రభుత్వమేమైన ఆలోచించినదా?

The Hon. Sri P. Thimma Reddi :—రైతులకు మంచి విత్తులను సరపరాచేయుటకు కృషిచేస్తుంది. చౌకగాకూడ సరఫరాచేస్తుంది.

Sri N. Sivarama Reddi :—హాగరిలోవున్న ఆంధ్ర ఉద్యోగులు యిక్కడకు రావలెననే ఉద్దేశ్యం ఉన్నట్లు ప్రభుత్వమునకు తెలుసునా? ఏమిచేశారు?

The Hon. Sri P. Thimma Reddi :—అక్కడి ఉద్యోగస్తులు రాదలచుకుంటే, ప్రభుత్వం తగు ప్రయత్నాలు చేస్తారు. మిగతాచోట ఆంధ్రులు వున్నారు. అక్కడివాళ్లకు సౌకర్యం లేకుంటే యిక్కడకు రావాలంటే ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Sri K. Veeranna Padal :—చింతపల్లి ఏరియాలో పండ్లు విస్తారము పండించవలసి యున్నది. అట్టి పరిశోధనకు ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేస్తున్నదా?

The Hon. Sri P. Thimma Reddi :—పండ్ల పరిశోధనకేంద్రం ఒకటి కోడూరులో వున్నది. ఇంకొక కేంద్రం వుండవలసిన అవుసరం వుంటే ప్రభుత్వం యోచిస్తుంది?

Sri K. V. S. Padmanabha Raju :—పొడుగుపత్తి విషయములో పరిశోధనలు ఏర్పాటు చేస్తారా?

The Hon. Sri P. Thimma Reddi :—ఆ. చేస్తాము.

Sri P. Narasimha Reddi :—కేంద్ర ప్రభుత్వమువారు ఆంధ్రరాష్ట్రములోని కోడూరులో మొత్తం భారత దేశానికి గాను పండ్ల పరిశోధనా కేంద్రాన్ని స్థాపించాలని మనం ఉమ్మడిరాష్ట్రములో వుండేటప్పుడు మద్రాసు ప్రభుత్వముతోటి, కొంత భోగట్టా [illegible] ఉత్తరప్రత్యు[illegible]త్తరాలు నడిపినట్లు విశ్వాసనీయంగా తెలిసింది, మద్రాసు ప్రభుత్వము [illegible]

24th February 1954]

వారు కేంద్రంవారు అడిగిన బోగట్టా యివ్వలేదని అకారణంగా కోడూరులో పెట్టాలనుకున్న కేంద్రపరిశోధనా స్థానాన్ని ముక్కలుగా విడగొట్టి కొంత భాగం దక్షిణాన, మరికొంత భాగం ఉత్తర భారతంలోను పెట్టదలచుకొన్నట్టు కూడా విన్నాము. ఈ విషయం ఆంధ్ర ప్రభుత్వాన్నికేమైనా తెలుసా ? దీనిపై వుత్తరప్రత్యుత్తరాలేమైనా నడచినవా ?

The Hon. Sri P. Thimma Reddi:—శ్రీ నరశింహా రెడ్డిగారు చెప్పిన దానిని గురించి యోచన చేస్తాము.

Sri G. Latchanna :—54-55 సం॥ రానికి నూతన పరిశోధనా కేంద్రము ఏర్పాటు ఎక్కడ చేసినది ?

The Hon. Sri P. Thimma Reddi :—అటువంటిది ఏర్పాటు చేస్తే త్వరలో తెలుపబడుతుంది.

Sri T. Lakshminarayana Reddi :—అనంతపూర్ లో పరిశోధనా కేంద్రము పెట్టమని ప్రభుత్వమును కోరినారా ?

The Hon. Sri P. Thimma Reddi :—అనంతపురంలో పెట్టమని అడుగుచున్నారు. కాని పూర్తిగా నిర్ధారణకాలేదు.

Sri R.Siddanna Gowd :—ధర్మవరంలో థర్మల్ స్టేషన్ స్థాపించడానికి ఏమైన ఏర్పాట్లు చేసినారా ?

The Hon. Sri P. Thimma Reddi :—దీనిని గురించి త్వరలో తెలుపబడుతుంది.

Sri S. Narayanappa :—నా ప్రశ్నను రేపు తీసుకుంటారా ?

Mr. Speaker :—The office will make a note of it.

*157 Q.—Sri C. V. K. Rao :—Will the Hon'ble the Minister (Planning and Public Health) be pleased to state :

(a) the amount that has been sanctioned to East Godavari District under the Five Year Plan; and

(b) the various works that are completed year by year?

The Hon. Sri D. Sanjivayya :—

Clause (a) : The Five Year Plan is not drawn up district wise and no specific amount has been allocated to the East Godavari district as such under the State Plan. A scheme for establishing a co-operative stores in the East Godavari Agency for hillmen at an estimated cost of

[24th February 1954

Rs. 70,000 is included in the Plan. A sum of Rs. 1,73,600 has also been allotted to this District from the grant of Rs. 14.25 lakhs made by the Government of India for the programme of "Local Development Works".

Clause (b): The co-operative stores commenced functioning in 1951-52 and is in progress. A sum of Rs. 76,180 was sanctioned for 1953-54 as grant to ten local schemes under the programme of Local Development Works.

Sri K. Krishna Rao:—Question No. 156 about Sivayajama cultivation is an important question and I request that it might be taken up tomorrow.

Mr. Speaker:—Hon. Members will please give their requests in writing so that office may note them and put them on tomorrow's agenda.

## II. PRIVILEGE MOTION

Mr. Speaker:—Sri Bapayya Chowdary gave notice of a privilege motion yesterday. In this motion I find absolutely no details. The hon. Member is requested to furnish the details, either the name of the newspaper or some other document in which the alleged speeches have been reported. I am taking up the matter tomorrow.

## III. ADJOURNMENT NOTICE RE: COLLECTION OF LAND REVENUE

Mr. Speaker:—Sri S. Kasireddi has given notice of an adjournment motion regarding collection of land revenue. It reads as follows.

"This House stands adjourned to discuss a matter of definite, urgent and public importance viz., the situation arising out of the forcible collection of land revenue for the last four years in a lumpsum in the famine affected upland taluks of Nellore district i. e. Darsi, Podili and Kanigiri".

I rule the motion out of order.

Sri S. Kasi Reddi:—I want to say something on the matter.

Mr. Speaker: I will not allow any speeches to be made on this matter. If land revenue collection is to be made the subject matter of an adjournment motion how is it possible to conduct any business in the Assembly?

## IV. GOVERNMENT BILL

## THE MADRAS DISTRICT BOARDS (AMENDMENT) ANDHRA AMENDMENT BILL 1954 (Contd.)

Sri K. Venkayya :—అధ్యక్షా, ఈ బిల్లు వుద్దేశ్యము ప్రకటించిన సందర్భములో జిల్లాబోర్డులను రద్దుచేయాలనే నిశ్చయానికి ఇదివరకే మంత్రివర్గము వచ్చిందని, ఆవిధంగా చేయటం జరిగిందని చెప్పారు. ఇది చాలా దురదృష్టకరమైననిశ్చయం. ఈనిశ్చయానికి ప్రభుత్వం రావటానికి యెట్టికారణాలు చెప్పకుండాను, దీనిమీద అసెంబ్లీవారి అభిప్రాయము తెలుసుకోకుండాను, ఇదిచేశారు. ఇదివరకు అనేకసారులు, ప్రజాస్వామికము పెరగాలని, స్థానిక స్వపరిపాలనను అభివృద్ధి పరుచుటనుగురించి, బడ్జెటు సమావేశములలో వివిధ సమస్యలు చర్చకుతీసుకొని వచ్చిన సందర్భములో చర్చింపబడిన సంగతులు గూడ ప్రభుత్వదృష్టికి తేవడం జరిగింది.

వీటిని త్రోసిపుచ్చి జిల్లాబోర్డులను రద్దుచేయబోవుచున్నామనీ, వీటిస్థానాల్లో ఏవివుండాలో ఆలోచిస్తామనీ ప్రభుత్వం అంటున్నది. జిల్లాబోర్డుల కాలపరిమితిని పొడిగించే సందర్భములో యిది యిరికించటం అసందర్భమైంది. ఈ ముఖ్యమైన విషయములను మరుగుపరచి, ఇది యీ రూపములో శాసన సభలోపెట్టటంమోసంతప్ప యింకొకటికాదు. నిజంగా జిల్లాబోర్డుల స్థానములో యింకొక సంస్థలు తేవటం అల్లావుంచి— అసలు జిల్లాబోర్డులను రద్దుచేయటం ఎందుకుఅని పరిశీలించవలసి వున్నది. స్థానిక స్వపరిపాలన సిద్ధాంతాలప్రకారం ప్రజాస్వామికము వృద్ధికావాలని అందరు చెప్పతునేయున్నారు.

ఇప్పుడు జిల్లాకలెక్టర్ల అధికారాలు చాలా నిరంకుశముగా వున్నాయి. వారిని అదుపులో పెట్టే స్థితిలో లేవు. స్థానిక పరిపాలన ప్రజల హక్కులను పెంచేదిగా వుండాలి. 1949 సం॥ ఎన్నికలలోవచ్చిన అధ్యక్షులు దుష్టవిధానాలను అవలంభించారు. దానివల్ల ప్రజలలో ఒక దురభిప్రాయము ఏర్పడింది. ఈ జిల్లాబోర్డులు రద్దుచేయుటకు అది ఒక కారణముగా ప్రభుత్వమంత్రులు యిక్కడ తీసుకోవటం జరిగింది. నిజంగా యీ 11 జిల్లాల ఆఫీసరులలో 9 మంది కాంగ్రెస్ అధికారులుగా వున్నారు.

మిగతా యిద్దరినిగూడ ఒకరు కాంగ్రెస్‌కు అభిమానులు; మరొకరు కాంగ్రెసు దగ్గిరలోవున్న K. L. P. పార్టీవారు. వీరపరిపాలనలలో, వారు చేపట్టిన పద్ధతులు ప్రజలకు వ్యతిరేకమైనవి. ప్రతివిషయములోను,

[Sri K. Venkayya] [24th February 1954

స్థానిక కాంగ్రెసువాదులు కలుగజేసికొని ఆ పరిపాలనను ప్రక్కమార్గాన పట్టించడం జరుగుచున్నది. రాష్ట్రపరిపాలనగూడ, యిట్లాగే జరుగుచున్న సంగతి, జాగ్రత్తగా పరిశీలిస్తే అర్థమవుతుంది. వీటిని సవరించటానికి ప్రభుత్వము ఏలాంటిచర్యలు తీసుకోనలేక పోవుచున్నది.' విద్య, ఆరోగ్యం మొదలైన ప్రజావసరాలు తీర్చే వుద్దేశ్యముతో ఏర్పాటు చేయబడినవి జిల్లాబోర్డులు. అటువంటి జిల్లాబోర్డులు సక్రమ మార్గములో నడుపబడక పోవుటచేత జిల్లాబోర్డు అధ్యక్షులంటే, ప్రజలలో హేయమైన అభిప్రాయము ఏర్పడింది.

ఎప్పుడైతే ప్రజాస్వామికమును పాటించక ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా తప్పటడుగులు వేస్తూ మీావాళ్లు తప్పులు చేశారో అప్పుడు ప్రజలు అసంతృప్తి చెందారు. ప్రజలు ఈవిధంగా అసంతృప్తి చెందారని జిల్లాబోర్డులను రద్దుచేస్తామంటే, ఇది ప్రభుత్వముయొక్క నిరంకుశ స్వభావాన్నే తెలుపుతుంది.

ఇక కొంతమంది మిత్రులు ఈ జిల్లాబోర్డు పరిపాలన ద్వంద్వ . పరిపాలన అంటూ ఈ ద్వంద్వ పరిపాలన పోవాలి గనుక ఈజిల్లాబోర్డులను రద్దుచేయాలనే ఒక కొత్త argument తీసుకువచ్చారు. ప్రగడ కోటయ్య మొదలైనవారు ఈ ద్వంద్వ పరిపాలనవల్ల మన కార్యక్రమాలకు ఆటంకము కలుగుచున్నది గనుక ఇవి పోవాలని చెప్పారు. ఇప్పుడు జిల్లాబోర్డుల పరిపాలనలో లోపములున్నాయంటే, వాటిని తొలగించి సక్రమ పద్ధతులలో వ్యవహరించడానికి సరియైనటువంటి పరిస్థితులు, అవకాశాలు సృష్టించుకొనుటకు బదులు ఇది ద్వంద్వపరిపాలన కాబట్టి ఇవి ఉండకూడదని చెప్పడం చాలా విచారకరమైన, ఆశ్చర్యకరమైన విషయముగా ఉన్నది. ప్రభుత్వము నిరంకుశ అధికారులను వీటికి అధికారులుగా ఉండేటట్లు జిల్లా కలెక్టర్లను నియమిస్తున్నది. అదేవిధముగా Health విషయములోగాని, Education విషయములోగాని, తతిమ్మా డిపార్టుమెంటులలో ప్రత్యేకంగా ప్రభుత్వ అధికారులుండడంవల్ల ఇది ద్వంద్వ పరిపాలనగా సంభవించింది. అటువంటప్పుడు ఇటువంటి ద్వంద్వ పరిపాలన జరుగకుండా, జిల్లాబోర్డుల పరిపాలనాధికారాన్నంతయు, వాటి ఆధీనములో పెట్టి దీనిని సవరించవలసియుంటుందిగాని, అది లేకుండా, ఇందులో ద్వంద్వ పరిపాలన ఉన్నది కాబట్టి వీటిని రద్దుచేసి ఈ అధికారాలన్నీ ప్రభుత్వ అధికారులకు, వప్పజెప్పడమంటే, ఇది ప్రజాస్వామిక

పద్ధతికి చాలా విరుద్ధంగాను, చాలా నష్టదాయకముగాను ఉంటుందని గమనించవలసిన అవసరమున్నది. అందరకు తెలిసినట్లుగా ఈ జిల్లా బోర్డులనుంచి చాలారోడ్లు Highways డిపార్టుమెంటుకు వప్పజెప్పారు. దాదాపు మెటల్ వేసినటువంటి రోడ్లన్నీకూడ ఈ Highways Department కు చెందడంవల్ల 5, 6 సంవత్సరముల పూర్వమున్న వాటి స్థితికిని, ఈరోజు పరిస్థితికిని సంబంధము లేదు. ఈ రోడ్లన్నీ లేకుండాపోయాయి. ఇదివరకు వేసిన పాతరోడ్లుగురించి పట్టించుకోకుండా కొత్తరోడ్లు వేయాలని, వాటికి పంచవర్ష ప్రణాళిక తయారుచేస్తామని, ఈవిధంగా పాత రోడ్లను గమనించకపోవడంవల్ల, పాతరోడ్లన్నీ తుడుచుకుపోయాయి. నేను ఈ విషయంగురించి 3, 4 సందర్భాలలో Highways Department నోటీసుకు తీసుకొని వచ్చినప్పటికిని, వారు ఏమీ శ్రద్ధ తీసుకోకపోగా, సమాధానముకూడ లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. ఒక రోడ్డు విషయములో మాత్రము సమాధానం ఇచ్చారు. మిగతా వాటి విషయములో ఏమిచర్య తీసుకొంటున్నారో ఎటువంటి సమాధానం లేకుండాపోయింది.

ఇక విద్యావిషయములో చూస్తామంటే, ఈ విద్యావిధానాన్ని అంతయు, వీటిపరిపాలనఅంతా ప్రభుత్వాధికారుల చేతులలో పెట్టాలని అనుకొంటున్నారు. నిజంగా ఈరోజున ఈ అధికారులు చేస్తూయుండే టటువంటి దుశ్చర్యలు చెప్పనలవిగాదు. చాలా దురదృష్టంగా ఉన్నది. ఈ సందర్భమున ఒకవిషయము మాత్రము మనవి చేస్తున్నాను. ఇక aided school పంతుళ్ళు మేనేజర్ల యొక్క దుష్కార్యానికి లోను అవుతున్నారు. అదేవిధంగా ఇన్‌స్పెక్టర్ల దుండగాలకు గూడ పూర్తిగా లోను అవుతున్నారు. ఎవరైనా ఇద్దరు కలసి ఈ వ్యవహారాన్ని కొంచెము జాగ్రత్తగా విచారించి నట్లైన నిజమంతా బయటపడుతుంది. మేనేజరు teachers కు మూడురూపాయలు contribution ఇవ్వవలసి యున్నది. కాని అది ఇవ్వడంలేదు. కాని వారివద్దనుండి అందుకుగాను రసీదులు మాత్రము తీసుకోవడం జరుగుచున్నది. అదీకాక ఒక టీచరు జీతములో 5 మొదలు 12 రూపాయలవరకు కోతపెట్టడం జరుగుతున్నది. దీంట్లో ఇన్‌స్పెక్టరుగూడ భాగస్థుడుగా ఉన్నాడు. ఇదంతా రుజువు చేయగలము. ఇటువంటి పద్ధతులలో ఈనాడు ఈ పరిపాలన జరుగుచున్నది. జిల్లాబోర్డుల క్రింద ఉండే కనీసహక్కులుగూడ వారికి లేకుండా పోతున్నవి. జిల్లాబోర్డు పరిపాలనలో ఏమైన లోపములున్నట్లైతే వాటిని చక్కపెట్టడానికిని, సరియైన సభ్యులను, ప్రెసిడెంట్లను ఎన్నుకొనడానికిని

[Sri K. Venkayya] [24th February 1954

మూడు సంవత్సరముల కొకసారి ఎన్నికలు ఏర్పాటుచేశారు. అటువంటి ప్రజాస్వామికహక్కు ఈ రోజు లేకుండా చేస్తూ వీటిని రద్దుచేయడమంటే అది చాలా అసమంజసముగా యుంటుంది. కనుక ఈ ప్రయత్నమునుంచి విరమించుకోవలెనని కోరుచున్నాను. ఒక వేళ ఎన్నికలు ఇప్పుడే పెట్టడానికి వీలు లేకపోతే, ఒక మూడు నెలలు వ్యవధో, కనీసం అవసరమైన కాలమును తీసుకొని వాటిని జరపడం మంచిది. కనుక వీటిని రద్దు చేయాలనే సూచనను అందరు వోడించాలని విజ్ఞప్తిచేస్తూ విరమిస్తున్నాను.

Sri K. V. Ramesam :—అధ్యక్షా, గవర్నమెంటు ప్రతిపాదించిన బిల్లు ప్రకారం Special officers యొక్క period ఈ సంవత్సరం 31 మార్చితో అంతమౌతుందని అందరికిని తెలిసిన విషయమే. అయితే, ఇప్పుడు వెంటనే adult franchise ప్రకారం జిల్లాబోర్డు ఎన్నికలు జరిపించడం సాధ్యంకానిపని అనిగూడ సభ్యులకు తెలిసినవిషయమే. గవర్నమెంటువారు ప్రతిపాదించిన బిల్లులో జిల్లాబోర్డులను abolish చేయవలసిన అగత్యమున్నది అనే అంశముపైన చాలా దీర్ఘమైన చర్చ ప్రారంభమైనది. ఈ సందర్భమున నేను ఒక విషయాన్ని మనవిచేయ దలచుకున్నాను. జిల్లాబోర్డులు నిర్వహిస్తున్నటువంటి పనులలో ముఖ్యమైనటువంటివి విద్య, వైద్యము, రహదారులు. స్థానిక ప్రభుత్వము ఈ పనులను, వీటియొక్క కష్టసుఖములను తెలుసుకొని సరిగా నిర్వహించగలవని గత 30, 40 సంవత్సరములనుంచి వీటిని ఏర్పాటు చేశారు. అయితే, ఇటీవల యుద్ధానంతరం, కొన్నిమార్పులవల్ల, ముఖ్యంగా Highways లోను, Health లోను, Education లోను, కొన్ని శాఖలు పెంచి అవి ఈ జిల్లాబోర్డులకు విధించిన బాధ్యతలలో కొంత జోక్యము చేసుకొని ఆ పనులు కొంతవరకు duplicate కాబడుతున్నవి. దీనివల్ల జిల్లాబోర్డులు నిర్వహిస్తున్నటువంటి బాధ్యతలు పూర్తిగా నిర్వహించుటకు అవకాశములేని పరిస్థితులు లేకుండా, ఆటంకములు వస్తున్నవి.

అంతేకాకుండా, గత 30, 40 సంవత్సరములలోని అనుభవమునుబట్టి చూస్తే, ఈ జిల్లాబోర్డులు వాటిలో ఉన్నటువంటి సభ్యులు చేసేటటువంటి సూచనలను ఎంతవరకు అమలు పెట్టగలుగుతున్నారనే అంశాన్ని గురించి ఆలోచించ వలసియున్నది. ఇది ఇట్లుండగా, ఈ

మధ్యన జారీకాబడినటువంటి, పంచాయతీబోర్డు అక్టు ప్రకారం, ఆంధ్రదేశములోకూడ, 5 వందలకుగాని, వెయ్యికిగాని మించిన జనాభా ఉన్నటువంటి ప్రతిగ్రామమునకు ఒక పంచాయితీ బోర్డు నెలకొల్పుటకు గవర్నమెంటు పూనుకొనవలసియున్నది. దీనివల్ల స్థానికంగా ఆయా గ్రామములో ఉన్న వైద్యము, విద్య, రహదారిలు. ఆగ్రామానికి సంబంధించి నంతవరకు ఆ పంచాయితీబోర్డు నిర్వహించవలసి యుంటుంది. వాటి నిర్వహణకు ఈపంచాయితీ బోర్డులకు ఎంతవరకు సావకాశమున్నది. వాటి పరిమితి ఏమి అనేదాన్ని గురించి ఆ చట్టములో కొన్ని నిబంధనలున్నవి. అయితే వాటియొక్క ఆర్థిక పరిస్థితిబట్టి, ఇంకను వాటికి పూర్తిగా సావకాశం లేదని మనం కొంత గుర్తించి యున్నాము. అందుకొరకు, ఈ పంచాయితీ బోర్డులకు తగు ఏర్పాట్లు చేయవలసియుంటుంది వాటియొక్క ఆర్థికస్తోమతను పెంచ వలసియుంటుంది. గనుక గవర్నమెంటు దీనికి తగిన చర్యతీసుకొని కొన్ని మార్పులు చేయవలసియుంటుందని ఇదివరకు సభ్యులు హెచ్చరించి యున్నారు. అయితే, స్థానికంగా ఏగ్రామానికి ఆగ్రామము ఈప్రకారం వైద్యం, విద్య మొదలగు పనులను ఆ యా పంచాయితీ బోర్డులు నడిపించుటకు అవకాశము కలిగినప్పుడు, జిల్లాబోర్డులు ఎంత వరకు వీటివిషయమై జోక్యము కలుగజేసుకొని సమన్వయ పరచవలసి యుంటుంది అనే ప్రశ్న బయలుదేరుతున్నది. అందువల్ల, అప్పుడు ఈ జిల్లాబోర్డులను continue చేయుడమా, abolish చేయుడమా అనే విషయముగురించి ఆలోచించేటపుడు, ఇదివరకు పంచాయితీబోర్డులునిర్వహిస్తున్నటువంటి బాధ్యతలు ఏమి, ఇకముందు నిర్వహించబోయే బాధ్యతలు ఏమి, వాటి విషయమై ప్రభుత్వము ఏమిచేయదలచుకున్నది, జిల్లా బోర్డులు వీటివిషయములో ఎంతవరకు జోక్యము కలిగించుకొని నిర్వహించవలసియుండును? మొదలగు అంశాలన్నికూడ గమనించినట్లైన, జిల్లాబోర్డులు పనిచేసే అవకాశముతేవని అర్థమవుతుంది. ఏగ్రామానికి ఆగ్రామము ఈవిద్య, వైద్యము, మొదలగుపనులు నిర్వహించే టప్పుడు, వాటికి సరియైన ఆర్థికస్థితి ఉండినట్లైన, ఇక జిల్లాబోర్డులయొక్క అవసరమేమి అని ఆలోచించవలసి యుంటుంది.

కాని ఒకసందర్భములో జిల్లా మొత్తముమీద అన్నికార్యక్రమాలను సమన్వయపరచటానికి,గ్రామగ్రామానికి మధ్యఉండేటటువంటివ్యవహారము లన్నియు నెరవేరగలందులకు, ప్రభుత్వము పునరాలోచన చేయువలసినఅగ

త్యము ఏర్పడింది రాష్ట్రములో జిల్లాబోర్డులే పని చేయడానికి వీలులేదు అంటే దానికి అనేక కారణాలు ఆర్థికయిబ్బందులువుండవచ్చును. తరువాత estimates తయారుచేయడములో యింజనీర్లు, యింజనీరింగు శాఖఉద్యోగులు వల్లు నిర్వహించవలసిన బాధ్యతలు డబ్బులేనికారణంచేత, నిర్వహించలేకపోతున్నారు జిల్లాబోర్డులకు ఆర్థికదుస్థితిఏర్పడడముమూలాన, యీ యింజనీరింగు డిపార్టుమెంటువారు వారు చేయవలసిన విధులు నిర్వహించలేని స్థితిలో వున్నారని ప్రభుత్వము గుర్తించగలిగినందున యీ జిల్లాబోర్డులకు తగిన ఆర్థిక సహాయము చేయవలసిన అగత్యము ఏర్పడింది. ఈవిధంగా ప్రతి సంవత్సరము ప్రభుత్వ సహాయమువల్లనే యీ జిల్లాబోర్డుల పరిపాలన కొంత రకమైన నిర్వహింపబడటానికి వీలు కలుగుతున్నది. ఈవిధంగా యీ జిల్లాబోర్డుల పాలన ప్రభుత్వ సహాయముచేత ఎంతకాలము సాగించగలుగుతారో గుర్తించాలి. ప్రభుత్వము యొక్క ఆర్థికపరిస్థితికూడా అంతంతమాత్రముగా ఉన్నది. లోటుబడ్జెట్టుతో పరిపాలన సాగుతున్నది. ప్రభుత్వమువారి సహాయములేకుండా యీ జిల్లాబోర్డులు పరిపాలన చేయలేని పరిస్థితులలోకి వచ్చినవి గనుక ప్రభుత్వం వీటివిషయము పునరాలోచించి యేదో ఒకమార్గములో రాష్ట్రములోని జిల్లాల పరిపాలన సక్రమముగా సాగించటానికి ఒక సంవత్సరము కాలపరిమితి కోరుతూ యీనాడు యీ సభవారి ఎదుటకు యీ బిల్లును ప్రభుత్వము తెచ్చిపెట్టారు. ఈ కాలపరిమితి యెంతవరకు వుండాలి అనే విషయము యీనాడు యీ సభవారు పరిశీలించి ఆమోదించవలసియున్నది. ఈ బిల్లుయొక్క అంశగారము చూస్తే జిల్లాలో ప్రభుత్వము వారు ఏదో ఒక agency ని create చేసి తద్వారా యీ జిల్లా పరిపాలన పంచాయతిబోర్డులు సక్రమపద్ధతిన నడపటానికి అనేదిగా కనబడుచున్నది. ఏదైనా ఒక ఏజన్సీ వుంటేనేగాని గ్రామాలలో వున్న పంచాయితీ బోర్డులు సక్రమంగా నడపబడజాలవు. ఇందుకుగాను ఒక common board గాని, regional board గాని ఏర్పాటు చేస్తేనేగాని బండి సాగదు అనే నా అభిప్రాయము. ఇదే వుద్దేశ్యముతోనే ప్రభుత్వము యీ బిల్లును తెచ్చినట్లు కనబడుతున్నది. కాని యీ బిల్లువల్ల ప్రజల హక్కులకు భంగము కలుగుతుందనే వుద్దేశ్యము ప్రజలు భావించ నవసరములేదు. ప్రభుత్వము జిల్లాబోర్డుల పరిపాలన Special Officers మూలంగా నడుపుతున్నారు. ఈ ఏర్పాటులు ప్రజల హక్కులకు భంగము కలుగకుండా తగిన అవకాశాలు ప్రజలకు కలుగచేయవలసిన

అవసరము ఎంతో వుందని ప్రభుత్వము గుర్తించాలి. ఇప్పుడు ప్రభుత్వము యీ జిల్లాబోర్డుల పరిపాలన సక్రమ మార్గములో నడపటానికి, వేరు మార్గమున తీసుకునిపోవటానికి ఒక సంవత్సరము గడువు కోరుతున్నారు. జిల్లాబోర్డుల పరిపాలన, పంచాయితీబోర్డుల పరిపాలన సక్రమ పద్ధతిలో నడపటానికి ఒక ప్రణాళికను సిద్ధము చేయటానికి ప్రభుత్వము సదుద్దేశ్యముతో ఒక సంవత్సరము గడువు కోరుతూ యీబిల్లును తెచ్చారు గనుక, ప్రభుత్వానికి యీ అవకాశము యిస్తే మంచిదని సభ్యులందరు ఆమోదించాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

Sri D. Seetharamayya :—అధ్యక్షా, ఈ బిల్లును స్థానిక పరిపాలనాశాఖ మంత్రిగారు ప్రవేశపెడుతూ కొన్నికారణాలు వాదనలు తెచ్చారు. వాటిని బలపరుస్తూ విరుద్ధకరమైన కొన్నివాదనలువచ్చాయి. వాటినిగూడ పరిశీలించ వలసిన అవసరంవుంది. స్థానిక సంస్థలలోకి ప్రధానమైనది జిల్లాబోర్డుసంస్థ. ఇది ప్రజల హక్కుతో కూడుకున్నది. విటిని రద్దుచేయడం ప్రజాస్వామ్య మనిపించుకోదు. వాటికి యెన్నికలు జరుపితే, వాటిని హస్తగతము చేసుకోలేమని, యీ జిల్లాబోర్డులను రద్దు చేయాలని కాంగ్రెసు మంత్రివర్గమువారు యీ బిల్లును తీసుకొని వస్తున్నారని అందరికీ తెలుసు. ఇట్లు యీ జిల్లాబోర్డులను రద్దుచేయడమంటే, ప్రజలకు వున్నయేకైకమైన హక్కును తీసివేస్తున్నారన్నమాట కనుక ప్రజల హక్కులను సాధించుటకు ప్రజాప్రతినిధులందరూ యెన్నికలను జరపుటకు కృషిచేయ వలసిన అవసరము వారిపైవుంది. అది ఒక్కటే మార్గం. అటువంటి మార్గాన్ని రద్దుచేయ చూస్తున్నది యీ మంత్రివర్గము. ఈ బిల్లును తీసుకురావడం ప్రజాసాంప్రదాయం కానేరదని నేను చెప్తున్నాను.

ఇకపోతే, కొంతమంది తెచ్చిన బలహీనవాదనలను మనం చూస్తున్నాము. అదేమిటంటే, జిల్లాబోర్డులకు చాలఅప్పులు అయ్యాయి. కాబట్టి వీటిని రద్దుచేస్తే బాగుంటుందని చెప్తున్నారు. వీటిని రద్దుచేసినంతమాత్రాన వాటి అప్పులు రద్దు అవుతాయా? యని ప్రశ్నిస్తున్నాను. చాలకాలంనుండి కాంగ్రెసువారు యీ జిల్లాబోర్డులను పరిపాలన చేస్తూ వచ్చారు. వారి పాలనక్రింద యీ బోర్డులు లోపభూయిష్టమై, అప్రతిష్టపాలయ్యాయి. తాముచేసిన యీ పాపాలన్ని జిల్లాబోర్డులకు అంటగట్టి వాటిని రద్దుచేయాలని కాంగ్రెసువారు ప్రయత్నిస్తున్నారు. ఇది ప్రజావంచనకాక మరేమి? శ్రీ రామబ్రహ్మంగారు చిత్తూరుజిల్లాబోర్డు పరి

పాలనను పొగుడుతూ చెప్పారు. ఈ బోర్డుయొక్క సంగతిచూచిన, యీ జిల్లాబోర్డులను కాంగ్రెసువారు యే విధంగా పరిపాలించారో తెలుస్తుంది. చిత్తూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు road contracts యివ్వడంలో తమ బంధువులకు, మిత్రులకు, సన్నిహితులకు పెద్దపెద్ద కాంగ్రెసు భూస్వాములకు, పెద్దపెద్ద మొత్తాలకు యిస్తూ వచ్చారు. Bidders లేకుండా, tenders పిలవకుండా contracts యిస్తూవచ్చారు. శ్రీ తంబళ్ళపల్లి నాగిరెడ్డిగారికి ఒక పెద్ద contract ను tender లేకుండా, bidding లేకుండా యిచ్చారు. చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షులుగా వుండిన శ్రీ చెంగల్వరాయనాయుడుగారు ఆయనకు contract మంజూరు కాకపూర్వమే పని ప్రారంభించమని వుత్తర్వులు యిచ్చారు.

లక్షరూపాయలు విలువచేసే రోడ్లకు కావలసిన మెటల్ అంతా సంపాదించుకొనడానికి contract కాకపూర్వమే, రోడ్లపని సాగించడానికి అనుమతి యిచ్చారు. వారు కూలీలకు సరిగా కూలి యివ్వకుండా ధనం పోగుచేసిపెట్టారు. ఈవిధంగా కంట్రాక్టు మంజూరు కాకపూర్వమే పని పూర్తిచేయించారు. ఇందుకు Divisional Engineer గారు ఆక్షేపణ చేశాడని, ఆయనను చంగల్వరాయుడు నాయుడుగారు, వారి కాంగ్రెసు మిత్రులు అక్కడనుంచి transfer కూడా చేయించారు. ఇటువంటి అన్యాయాలు కాంగ్రెసు వారిక్రింద అన్ని జిల్లాబోర్డులలో జరుగుతూవచ్చాయి

ఇక buildings కట్టడము విషయములో పెద్ద పెద్ద bidders లేకుండానే, పెద్దపెద్ద contracts అన్నియుకూడా వారికి కావలసిన వారికి యిస్తూవచ్చారు. ఇవన్నీ జిల్లాబోర్డు అధ్యక్షులు చేశారంటే, ఆబోర్డులను తమ జమీందారీలలాగ, స్వంతకమతాలలాగా కాంగ్రెసువారు చూస్తూ వచ్చారేగాని ప్రజాసంస్థలని భావించలేదు. ఈవిధంగా జిల్లాబోర్డులలో కాంగ్రెసువారుపనిచేశారు. జిల్లాబోర్డులకు అప్పులుఅయినాయి అంటే, కారణము తెలియనిదికాదు. అలాంటి వ్యవహారాలను విచారించుటకు ప్రతిపక్ష సభ్యులతోను, తదితరులతోను ఒక కమిటీని నియమించాలి. ఈ జిల్లాబోర్డుల పరిపాలనా కాలములో చేసిన అన్యాయాలను గురించి విచారణజరపండి.

అన్యాయాలు జరిగిన విషయములో ఎవరెవరు అయితే డబ్బును దుర్వినియోగము చేశారో వారివద్దనుంచి డబ్బును రాబట్టండి. ఈలాగు

చేస్తే జిల్లాబోర్డుల అప్పులు చాలవరకు తీరును. అప్పులు అయినాయి కాబట్టి వీటిని రద్దుచేస్తామని చెప్పడం సమంజసముకాదు. ఇదంతా ఎట్లా వుందంటే, అన్నముతింటే ఖర్చుఅవుతుంది గనుక, పస్తుపడుకుందాము అన్నట్లుగా వున్నది. ఇదంతా మేము బైటపెట్టితే, "ప్రజాస్వామిక వాదులము మేము, కమ్యూనిష్టులు నిరంకుశవాదులు" అని కాంగ్రెసు నాయకులు చెప్పుకుంటారు. జిల్లాబోర్డులకు యెన్నికలు జరిపితే చాల ఖర్చుఅవునని కొందరు కాంగ్రెసువారు వాదించారు. తిండికొరకు ఖర్చు చేయడం ఎంతఅవసరమో, యీ జిల్లాబోర్డు ఎన్నికలకొరకు ఖర్చు చేయడంకూడా అంతఅవసరము. కాంగ్రెసు ప్రభుత్వము ఎన్నో విధాల దుబార ఖర్చుచేస్తున్నారు. మంత్రుల జీతాలు వెయ్యినుంచి అయిదు వందల రూపాయలు వుండాలని శాసనసభ తీర్మానము చేస్తే వెయ్యి రూపాయలకు తిరిగి పెంచుకొన్నారు. పోలీసుశాఖపై, కంట్రాక్టులపై కాంగ్రెసుప్రభుత్వం దుబారా చేయడంలేదా? ఈనాడుకూడా జిల్లాబోర్డు ఎన్నికలవల్ల దుబారాఖర్చు జరుగును కాబట్టి, ఎన్నికలు అక్కరలేదు, రద్దుచేస్తామని చెప్పడమనేది, సాహసమని చెప్పక తప్పదు. కాంగ్రెసు వారు 1938 వ సంవత్సరంనుంచి జిల్లాబోర్డుల పరిపాలనలోకి వచ్చిన తరువాత ఉపాధ్యాయుల విషయంలో ఎన్నో అన్యాయాలు జరిగాయి. అందుచేత కొంతమంది ఉపాధ్యాయులు యీ జిల్లాబోర్డులు అంటే వ్యతిరేకిస్తున్నారు. ప్రాథమిక విద్యాశాఖను పూర్తిగా, రాష్ట్రప్రభుత్వానికి అప్పచెపితేమంచిదని అభిప్రాయపడుతున్నారు. జిల్లాబోర్డులలోని అవినీతిపరులైన కాంగ్రెసు నాయకులను ఎన్నికలద్వారా నెట్టివేస్తే సమస్య తీరుతుంది. మనంవాస్తవంగా చూస్తే, యీ చిన్న ఉపాధ్యాయులకు నెలకు యిచ్చే యీ కొద్దిపాటి జీతాలుగూడా సక్రమముగా యివ్వక పోవడం, ఏ మూడు, నాలుగు మాసాల కొకతూరి వారికి జీతాలు యివ్వడం, యింకను గవర్నమెంటు పాఠశాలలో పనిచేసే వారికన్న తక్కువజీతాలు వారికి యివ్వడం జరుగుతున్నది. ఈ ఉపాధ్యాయులకు జీతాలు చాలతక్కువ ఖర్చులుమాత్రం హెచ్చుగావున్నవి. వారువుండే చోట్లలోనే వారికి తక్కువ ఖర్చులు అవుతాయని అప్పులు కూడా దొరుకునని అక్కడనే వుంటాము, అక్కడనుంచి మార్చవద్దుఅని అంటే, యీ జిల్లాబోర్డువారు వారికి ఓట్లు యివ్వని కారణములవల్ల తమ కోర్కెలు తీర్చనందువల్ల వారిని అక్కడినుంచి మార్చివేయడం జరుగుతున్నది. తమకు ఓట్లుయివ్వనివారిని, తమకు అనుకూలంగా పనిచేయని

[Sri D. Seetharamayya] [24th February 1954

వారిని మారుమూలలకు మార్చుతూ, వారిస్థానాలలో తమకు అనుకూలురైన టీచర్లను వారికోర్కెమీద వేస్తున్నారు. లేక ఏ Head-master కైనా టీచర్లు పడకపోతే, అటువంటి టీచర్లు కమ్యూనిష్టులని హెడ్‌మాష్టరు చెప్పగానే, ఆటీచర్లను అక్కడనుండి మార్చివేయడం జరుగుతూన్నది.

ఈవిధంగా జిల్లాబోర్డు అధ్యక్షులు, మెంబర్లుగూడా న్యాయాన్యాయ విచక్షణ లేకుండా యీ ఉపాధ్యాయులయొక్క జీవితములను వారి పొట్టన పెట్టుకుంటూవచ్చారు. ఉపాధ్యాయులయొక్క కష్టాలు యేమియు యింతవరకు తీరలేదు. మా చిత్తూరుజిల్లాలో నిమ్మనపల్లి అనే గ్రామం వుంది. ఆ గ్రామంలో ఒక ప్రముఖ రౌడి అయిన ఒక ఉపాధ్యాయుడు త్రాగుడు దురభ్యాసాలకు అలవడ్డాడు. ఆ విషయము విచారణకు వచ్చినతరువాత చిత్తూరు జిల్లాబోర్డు Special Officer గారి Personal Assistant గారు, ఆ వుపాధ్యాయుడు అక్కడ వుంటే బాగుండదని అంటూ ఆయనను transfer చేస్తే, Local Administration మంత్రి గారు జోక్యము కలుగజేసికొని ఆ ఉపాధ్యాయుని తిరిగి అక్కడికే transfer చేయమని Special Officer కు ఒక letter వ్రాశారనిన్నీ, ఆ Personal Assistant తన పూర్వపు ఆర్డరును వెంటనే రద్దుచేయుటకు యిష్టపడనందున Special Officer గారే ఆర్డరు వేశారని తెలుస్తున్నది. తదుపరి Personal Assistant గారు యీ అవమానాన్ని భరించలేక సెలవుపెట్టి వెళ్ళిపోయినారు. మంత్రులు యిటువంటి విషయములలో జోక్యము కలుగజేసుకొనడము మంచిదేనా ?

The Hon. Sri P. Thimma Reddi:—ఇక్కడ ఒక చిన్న విషయము చెప్పవలసిన అవసరం వున్నది. ఆ Personal Assistant గారు రిటైరు కాబోయేముందు leave preparatory to retirement తీసుకున్నారు. అంతేకాని ఇది transfer చేయబడిన ఉపాధ్యాయునికి సంబంధించిన విషయముకాని నాకు సంబంధించినదికాని విషయము కాదు.

Sri D, Seetharamayya :—ఇంతేకాదు, స్థానిక పరిపాలనా మంత్రిగారు చిత్తూరుజిల్లా పర్యటించిన సమయములో తమ సన్నిహితుల కోర్కెలపై అనేక teachers ను అనేకచోట్లకు transfer చేస్తున్నారు. టీచర్లకు జరుగుచున్న యీ అన్యాయాలనుగురించి "చిత్తూరు జిల్లాబోర్డు [illegible] జిల్లాబోర్డు" అని ఒక కరపత్రము వచ్చినది. [illegible]

చిన్న విషయాలలో మంత్రులు జోక్యము కలుగజేసుకోనకుండా వారి కుండే మర్యాదలు నిలబెట్టుకోవడం మంచిదని మనవి చేస్తున్నాను. ఇటువంటి విషయాలు జిల్లాబోర్డులను రద్దుచేయటంతోటే పోవు. జిల్లా బోర్డులకు ఎన్నికలు పెట్టడంద్వారానే యీలోపాలు పోగలవు. ఉపాధ్యాయులకు, యితరులకు అన్యాయాలు యీ జిల్లాబోర్డులను రద్దు చేయడంద్వారా కాకుండా, ఎన్నికలు మరల జరిపించడంద్వారా ఓటర్లు ప్రజాహితులను ఎన్నుకోవడంద్వారానే, వారియొక్క యిబ్బందులు తొలగగలవనిన్ని, అవసరాలు తీరగలవనిన్ని తెల్పుతూ యింతటితో విరమిస్తున్నాను.

Sri B. Sankarayya :—అధ్యక్షా, యిప్పుడు మనముందు వున్న బిల్లు చాల చిన్నబిల్లు. అందులో వున్న ఒక ఆశయం తెలియజేసేవి రెండుక్లాజులున్నవి. స్థానిక స్వపరిపాలన శాఖామంత్రిగారు అమలు పరిచే పద్ధతి మంత్రులు చెప్పే ఉపన్యాసాలు యీ మూడింటిని మొత్తముగా కలిపి ఆలోచించి నట్లయితే యీ స్థానిక స్వపరిపాలన యెంతటి దుస్థితికి వచ్చినదో స్పష్టంగా తెలుస్తుంది. అందులో ముఖ్యముగా ఆంధ్రదేశములో యీ స్థానిక స్వపరిపాలన సిద్ధాంతాలకు కాంగ్రెసు పార్టీవారుగాని, మంత్రివర్గముగాని కట్టుబడలేదని యీ రోజున స్పష్టమవుతున్నది. పొదిలిగ్రామంలో ఒక accident జరిగితే, ఆ accident జరిగినవానిని హాస్పటల్ కు తీసుకొనిపోగా, కుట్టటానికి దారము కూడా లేనందువల్ల, సూదిమాత్రము ఆయన తలలోనే పెట్టి, దారము కోసము మనిషిని పంపితే, ఆయన వచ్చేలోపుగా ఆ నొప్పికి తాళలేక వెళ్లిపోయినాడు. ఆ పొదిలి డాక్టరు శెలవులో వెళ్లిపోయి యిప్పటికి మూడుమాసాలు అయినది. పొదిలి తాలూకా Headquarters Hospital లో డాక్టరు యీనాటివరకు లేదు. నెల్లూరుజిల్లాబోర్డులో వున్న Special Officer స్థానిక స్వపరిపాలన ఏవిధంగా అమలు జరుపుతున్నారో అక్కడవున్న ప్రజలందరికి తెలిసిన విషయమే. ఎన్నో పంచాయితీబోర్డులు, తమక్రింద వుండే కార్మికులకు D. A. ప్రభుత్వం యివ్వాలని కోరుచున్నవి. D. A. యివ్వాలని ఎన్నో తీర్మానాలు వచ్చినప్పటికికూడా, దానిమీద చర్య తీసుకోలేదు. చాలా ప్రాంతాలలో యీ కార్మికులకు D. A. రావటంలేదు. రోడ్లవిషయం చూస్తే, 5 సంవత్సరాల క్రింద నిర్మించిన రోడ్లలో ఒకటి [illegible] రోడ్డు. అది యిప్పటికి ఒక్క [illegible] [illegible] [illegible]. [illegible]

కోవూరు తాలూకాలోనిది ఇందుపూరు.) ఆ ఫర్లాంగురోడ్డు అప్పుడు వేయలేదు. యిప్పటివరకు అలాగే నిలిచిపోయింది. అక్కడ ప్రజలకు బండ్లు పోవుటకు చాలా ఆటంకముగా వున్నది.

ఈవిధంగా యీస్థానికపరిపాలన అమలు జరుగుచున్నది. మంత్రి వర్గముగాని కాంగ్రెసు పార్టీనాయకులుగాని దీనిని గుర్తించారా? యిటీవల మంత్రిగారు నెల్లూరు పర్యటనకు వచ్చినప్పుడు ఒకముఠావాళ్లు అక్కడవుండే Executive Officerను మార్చాలన్నారు. వెంటనే ఆత్మకూరుకు ట్రాన్సఫర్ ఆర్డరు పుట్టింది. రెండురోజుల తరువాత మరొక ముఠావాళ్లు వారిని తిరిగి అక్కడికే transfer చేయుమని మంత్రిగారిని కోరగా, వారిని అక్కడికే మరల ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఇక్కడవున్న మంత్రిగారిని గాని ఆడిపార్టుమెంటు వారినిగాని యిప్పుడైన అడిగి తెలుసుకోవచ్చు. సంజీవరెడ్డిగారు నెల్లూరు జిల్లాలో పర్యటన చేసేటప్పుడు, ఆ ఆర్డరులు మూడు రోజులలోనే cancel కావడం, ఆయనను అక్కడనే వుంచడం గూడా జరిగింది. ఆవిధంగ ఉపముఖ్యమంత్రి చేశారేమో వారినే అడిగి తెలుసుకోవడం మంచిది. ఇందులోవుండే నిజానిజములు యిక్కడ నేను చెప్పినంతమాత్రాన మీకు తెలియకపోతే, ఆఫీసు files లో చూస్తే, విషయాలు బోధపడగలవు. స్థానిక పరిపాలనా విషయములో, యిప్పుడు బహిరంగముగా ఎన్నికలలో చేతులెత్తే పద్ధతిరద్దు చేస్తామని అంటున్నారు. ఈ మంత్రివర్గము యేర్పడిన తరువాత, ఎన్నో Bye-elections జరిగాయి. మంత్రివర్గంవారిని యీ బహిరంగ ఎలెక్షను పద్ధతిని మార్పించమని కోరినప్పుడు మార్చుతామని, మంత్రివర్గంవారు వారి యిష్టమువచ్చిన ఉపన్యాసాలు చేయడమేగాని, యింతవరకు ఆపద్ధతి మార్చటానికి ఏచర్యతీసుకోలేదు. ఆత్మకూరు తాలూకాలో పంచాయితీ బోర్డుల మహాసభజరిగింది. ఆ సభకు శ్రీ తిమ్మారెడ్డిగారువచ్చి ఉపన్యాసాలుగూడా చేశారు.

అప్పుడు తిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ "పంచాయితీ బోర్డులకు అసలు ఎన్నికలు జరపకుండానే, members ను నియమించే పద్ధతి ఏర్పాటుచేస్తే బాగుండునన్నారు. ఈసారినుంచి ఎన్నికలు లేకుండా పంచాయితీబోర్డులను ఏర్పాటుచేయడం మంచిది" అని చెప్పారు. జిల్లా బోర్డుల విషయంలో ఎన్నికలను ఒక సంవత్సరం కాలం వాయిదావేస్తూ Special Officers యొక్క కాలపరిమితి ఒక సంవత్సరం పొడిగిస్తూ ఒక

ప్రతిపాదన తీసుకువచ్చారు. ఇదివరలో మద్రాస్ రాష్ట్రంలో రాజగోపాలాచారిగారి ప్రభుత్వం 1952 December లో జిల్లాబోర్డు ఎన్నికలను వాయిదా వేసినప్పుడు ఇచ్చట నున్నవారిలో అధిక సంఖ్యాకులము వ్యతిరేకించాము. ఇప్పుడు మన స్థానిక స్వపరిపాలనా మంత్రిగారైన శ్రీ తిమ్మారెడ్డిగారు, అప్పుడు ప్రతిపక్షనాయకులు విశ్వనాథంగారు కూడా చాలా తీవ్రంగా వ్యతిరేకించారు. అప్పుడు ఆ కాలపరిమితిని ఒక సంవత్సరంనుంచి ఆరు నెలలవరకు మాత్రమే తగ్గించి ఆగడువు తీరిన వెంటనే ఎన్నికలు జరుపుతామని మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిఅయిన రాజగోపాలాచార్యులుగారు, స్థానిక స్వపరిపాలనా మంత్రి శంకరరెడ్డి గారు హామీ యివ్వడం జరిగింది. కాని ఆ కాలపరిమితి అయిపోయి దాదాపు ఒకసంవత్సరం కావచ్చింది మనకు రాష్ట్రంవచ్చింది. కాని ఈరోజున ఆ హామీలు ఏమయ్యాయో ఎవరికీ తెలియదు మరల యిప్పుడు మన ఆంధ్రప్రభుత్వంవారు ఇంకొక సంవత్సరం ఎన్నికలను వాయిదా వేస్తూ Special Officers యొక్క కాలపరిమితిని పొడిగించుటకు, తరువాత జిల్లాబోర్డులను రద్దుచేయుటకు ఒక ప్రతిపాదనను ఈసభ ముందుకు తీసుకువచ్చారు. జిల్లాబోర్డులు ఆర్థికంగా దివాలా తీశాయని చెప్పి ఎన్నికలను వాయిదావేస్తున్నాము. వాటి నిర్వహణకు జిల్లాకలెక్టర్లను Special Officersగా నియమించుచున్నామని చెప్పి మొట్టమొదటగా మద్రాస్ ప్రభుత్వంవారు తీర్మానం తీసుకువచ్చారు. ఇప్పుడు మన ఆంధ్రప్రభుత్వం ఇంకొక సంవత్సరమునకు ఎన్నికలు వాయిదావేస్తూ Special Officerల యొక్క కాలపరిమితిని పొడగిస్తూ, తరువాత జిల్లా బోర్డులను, రద్దుచేస్తామని అంటూ ప్రతిపాదించారు.

జిల్లాబోర్డు ఎన్నికలను వాయిదావేసి, Special Officers ను వేసిన తరువాత ప్రజలు చాలా యిబ్బందులకు లోనవుచున్నారు. జిల్లాబోర్డులకు పంచాయితీ బోర్డులకు Revenue ఆదాయంలోను, traffic అనగా రహదార్ల ఆదాయంలోను, 12½% ప్రభుత్వాదాయంనుంచి రావలసి యుంది. 1951 లో చేసిన Panchayat Act ప్రకారం ప్రభుత్వ భూమి శిస్తు ఆదాయంలో 12½% పంచాయితీ బోర్డులకు రావలసియున్నది. ఆ 12½% కనుక వచ్చినట్లైతే జిల్లాబోర్డులకు, స్థానిక సంస్థలకు ఏమాత్రం ఆర్థికంగా యిబ్బంది వుండదు. ఈరోజునుంచీ ఎన్నికలకు అవసరమైన పనులుచేయుటకు మొదలుపెడితే ఇంకనాలుగు నెలల్లో ఎన్నికలుజరిపివేయవచ్చు. మొన్న తిరువాన్కూర్-కొచ్చిన్ స్టేట్ లో శాసనసభకు ఎన్నికలుజరిగాయి.

రాష్ట్రమొత్తంలో ఎన్నికలు అంత త్వరగా జరిగితే ఒక్కొక్క జిల్లాకు సంబంధించిన ఎన్నికలు జరపడానికి ఎంతో కాలం అవసరంలేదు. అందువల్ల మన జిల్లాబోర్డు ఎన్నికలను ఈవిధమైనటువంటి సాకులు చెప్పి వాయిదా వేసేకంటె వాటిని సాధ్యమైనంత త్వరలోనే మొదలుపెట్టేలాగ ప్రభుత్వంవారు చర్యలు తీసుకోవాలి. ఇపుడు జిల్లాబోర్డుల పరిపాలన Special Officers యొక్క ఆధ్వర్యంక్రిందకు వచ్చినతరువాత అచ్చట వారి పరిపాలన చాలా తీవ్రమైన పరిస్థితులను దాల్చుచున్నది. అందుచేత జిల్లాబోర్డు ఎన్నికలు జరిపించుట ఇపుడు చాలా అవసరం. నేను ఈ Special Officerల కాలపరిమితిని పొడిగిస్తూ, జిల్లాబోర్డుల ఎన్నికలను వాయిదా వేయడం, జిల్లాబోర్డులను రద్దుచేయాలి అన్ని ప్రభుత్వం తీసుకువచ్చిన తీర్మానానికి నా తీవ్రఅసమ్మతిని తెలియజేస్తూ ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేసి ఓడించాలని అందరికీ మనవి చేస్తూ నేను యింతటితో విరమిస్తున్నాను.

Sri K. Bapanna Dora :—అధ్యక్షా! ఇప్పటికినేను మూడురోజులనుంచి మాట్లాడడానికి chance యివ్వమని మిమ్మల్ని కోరుతూ యున్నాను. కాని యింతవరకు నాకుమాట్లాడడానికి chance యివ్వలేదు. నా తరువాత చెప్పినవారికి రెండు chanceలు యిస్తున్నారు. వారేమైనా మీ దగ్గరకువచ్చి influence చేసుకున్నారా? నేను కూడా ఏమైనా influence చేసుకుంటే నాకు chance యిస్తారా?

Mr. Speaker :— మీకూ chance వస్తుంది. యిపుడు కూర్చోండి.

Sri Vavilala Gopalakrishnaiah :—అధ్యక్షా! ఇపుడు జిల్లాబోర్డుల ఎన్నికలను ఆపివేయటానికి ఈబిల్లు వచ్చింది. యిపుడు ఒక సంవత్సరంవరకు జిల్లాబోర్డుల ఎన్నికలను వాయిదా వేస్తూ Special Officersకు కాలపరిమితికూడ ఒకసంవత్సరానికి పొడిగిస్తూ ఈబిల్లును తీసుకురావడం జరిగింది. ఈ జిల్లా బోర్డుల పరిపాలనాస్థితి సరిగాలేదని అవి ఆర్థికంగా చాలా నష్టం కల్గిస్తున్నాయని వాటి విషయమై ఆలోచించటానికిగాను, [illegible] సంవత్సరం ఎన్నికలను వాయిదావేయడం జరుగుతోందన్నారు. [illegible] జిల్లాబోర్డులు అన్నికూడా ఆర్థికంగా వెనుకబడి వున్నాయి. ఇప్పుడు

ఎన్నికలను జరపటానికి చాలా ఖర్చు అవుతుంది. అందుచేత దీని విషయమై ఆలోచించాలి. ఒక సంవత్సరం కాలంవరకు ఈ ఎన్నికలను ఆపి వేస్తున్నామన్నారు. ఈ జిల్లాబోర్డుల ఎన్నికలను జరపడానికి ఇలా గంటున్నారే; మొన్న ఒక్క కాళహస్తి నియోజక వర్గంలో ఎన్నికలు జరిపారు. దానికి ఏమాత్రం డబ్బు ఖర్చయింది? ఆ ఎన్నికల కయిన డబ్బంతా వ్యక్తిగత ప్రయోజనం కోసం, వ్యక్తిగత మైనటువంటి కార్యంకోసం మాత్రమే ఖర్చుపెట్టబడింది. అదేమీ క్రొత్త ఎన్నిక కాదు. ఒకమనిషి ఇంకొక మనిషికి చోటివ్వడానికి మాత్రమే అది జరిగింది. ప్రభుత్వ ధనం, జాతీయ ధనం వృథా కాకూడదని చెప్పే మీరు, ఈ ఎన్నికను ఎందుకు నిర్వహించవలసి వచ్చింది? ఇలాంటపుడు స్థానిక స్వపరిపాలన అంటూ, స్థానిక సంస్థలైనటువంటి జిల్లాబోర్డులను వాయిదా వేస్తున్నారు. ఇది స్థానిక స్వపరిపాలన ఎలా అవగలదు? వ్యక్తిగతమైన సరదాలకు, అధికార కాంక్షలు పూర్తిచేసుకోవడానికి ఖర్చుపెట్టి, చాలా ముఖ్యమైనటువంటి, అందరి ప్రజలకు సంబంధించినటువంటి జిల్లాబోర్డు ఎన్నికలకు ఖర్చు అవుతుందని చెప్పి ఎన్నికలను వాయిదా వేస్తున్నారు. అసలు జిల్లాబోర్డుల పరిపాలన చాలా అవకతవకలుగా ఉంటున్నది, ఆర్థికంగా చాలా నష్టం కల్గించింది, అందుచేత ఈ జిల్లాబోర్డులను రద్దు చేయాలనుకుంటున్నాము అన్నారు. జిల్లాబోర్డుల ఎన్నికలను వాయిదా వేయటానికి అసలు మద్రాస్ ఎసెంబ్లీలో రాజగోపాలాచార్యులుగారు, స్థానిక స్వపరిపాలనా మాత్యులు శంకరరెడ్డిగారు ఒకబిల్లును ప్రతిపాదించారు. ఆంధ్రరాష్ట్రం వచ్చింది అనేకారణంతో ఇంకా గడువుపొడిగించి ఎన్నికలు నడపలేదు. అందుకు అవకాశం యిస్తున్నారన్నప్పుడు రాజగోపాలాచార్యులుగారు దీనిని ఒకసంవత్సరం గడువునుంచి ఆరునెలలగడువుకుతగ్గించడం జరిగింది. ఏ బిల్లునైతే మద్రాస్ శాసనసభలో తీవ్రంగా వ్యతిరేకించారో దానినే తిమ్మారెడ్డిగారు ఇపుడు స్థానిక స్వపరిపాలనా మంత్రిగా ప్రతిపాదించారు. ఈ జిల్లాబోర్డుల ఎన్నికలను వాయిదా వేయడం, అసలు వాటిని రద్దుచేయడం, ప్రజాస్వామ్యపరిపాలనకే చాలవిరుద్ధమైనదని చెప్తున్నాను. ఇది చాలాఅన్యాయం. జిల్లాబోర్డులను రద్దుచేయడం అంటే అసలు జిల్లాపరిపాలనలో ప్రజలకేమాత్రం హక్కుగాని, ప్రజాప్రాతినిధ్యం గాని లేకుండా పోతున్నది. ఇది ప్రజలకు చాలా అన్యాయం చేసినట్లవుతుంది. ఇది న్యాయమైనది కాదు. ఈ ఎన్నికలను వాయిదా

వేయడం, జిల్లాబోర్డులను రద్దుచేయడం కేవలం వారికి సంబంధించిన పక్షం వారు జిల్లాబోర్డులకు రాలేకనో, లేక ఈ వయోజనవోటింగు వల్ల ఎక్కువమంది కాంగ్రెస్‌పక్షమువారు నెగ్గలేరనో ఇట్లాంటివి కాకున్న కారణమేమై ఉంటుంది. అంతేకాని కేవలం ఆర్థికంగా నష్టపడినందువల్ల ఈ ఎన్నికలను వాయిదా వేయటంకాదు. అసలు జిల్లాబోర్డులకు చాలా కాలంనుంచికూడా ఆర్థికంగా చాలా నష్టం వస్తూనేయున్నది. ఈనష్టం ఈ రెండుసంవత్సరములనుంచి మాత్రమేకాదు. అటువంటప్పుడు ఇప్పుడు మాత్రమే ఈనష్టాన్నిగురించి ఆలోచించవలసిన అవసరమేం వచ్చింది? ఈ ఎన్నికలను వాయిదావేసి, జిల్లాబోర్డులను రద్దుచేయుటానికి ప్రభుత్వం ప్రయత్నించటం కేవలం రాజకీయముల దృష్ట్యా మాత్రమే తప్ప, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఎంతమాత్రం కాదని నేను స్పష్టంగా చెప్తున్నాను. ఈ స్థానికసంస్థల ఎన్నికల విషయంలో 1935 సంవత్సరంలో బొబ్బిలిరాజాగారి మంత్రివర్గం ఉన్నపుడు తాముక్రొత్త ఎత్తు వేయకపోతే ఎట్లాగా అని తాలూకాబోర్డులను ఎత్తివేసి, జిల్లాబోర్డులను చీల్చి జిల్లాకు రెండువంతున బోర్డులు ఏర్పాటుచేశారు. అంతకుముందు వోటింగు కాగితంపై గుర్తుపెట్టేపద్ధతిన ఓటింగుఉండేది. దానితో ఈజిల్లాబోర్డుల విభజనతో తమరు మనగలమని శాసనసభఎన్నికల్లో జయించగలమని భావించినారు. ఓటింగ్‌పద్ధతిలో నూతన సంస్కరణ ఫలితంగా 1935 ఆక్టుక్రింద రంగుపెట్టెలు, రహస్యపు వోటింగు వచ్చింది.

వయోజన ఓటింగ్ వచ్చిన తరువాత జస్టిస్‌పార్టీ ఎన్నికలలో రాలేకపోయింది. అసలు తలే ఎత్తలేకపోయింది కూడాను. బొబ్బిలిరాజా మంత్రివర్గం ఉన్నపుడు రంగుబాలట్, ఓటింగ్‌పద్ధతి వచ్చింది. అది ఒకవిధంగా రహస్యఓటింగ్ పద్ధతే! ప్రతిదినము ఈ Local Boards విషయంలో బొబ్బిలిమంత్రి వర్గంవారు అనేకసార్లు వాటి పరిపాలనా విధానాన్ని మార్చడంవల్ల, ఆమంత్రివర్గం పడిపోవలసివచ్చింది. ఆ జస్టిస్‌పార్టీకూడా ఇంతవరకు రాజకీయరంగంలో తలెత్తలేకుండా అయిపోయింది.

అసలు ఆ పార్టీ ప్రజలకే చాటయిపోయింది. ఇపుడు ఈ Local Boards పరిపాలన ఈ మంత్రివర్గంకూడా అలాగే మార్చదలచుకుంటోంది. అలా చేసినట్లయితే ఈ మంత్రివర్గానికి కూడా బొబ్బిలి మంత్రివర్గానికి పట్టినగతే పట్టగలదని నేను స్పష్టంగా చెప్తున్నాను.

ఈ రోజున మన ఆంధ్రప్రభుత్వం అదేవిధంగా ఎన్నికలను వాయిదా వేస్తూ అసలు జిల్లాబోర్డులనే రద్దుచేయటానికి ఒకబిల్లును సభ ముందుకు తీసుకువచ్చినది. ఓటింగు పద్ధతికూడా మార్చాలని గుర్తు పెట్టే పద్ధతి ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నారు. ఉమ్మడి మద్రాసు శాసనసభలో, ఈ బిల్లును ప్రవేశపెట్టినపుడు, రాజగోపాలాచార్యులు గారు ఈ విషయంలో ఈ విధంగా చేయడం బాగుగాలేదని మనం అందరం చెప్పాము. అప్పుడు వారు చివరికి ఒప్పుకొని వారు ఆంధ్రరాష్ట్రం ఏర్పడేవరకు ఎన్నికలు వాయిదా వేస్తున్నాము, ఆంధ్రప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆప్రభుత్వం ఈ విషయంగురించి ఆలోచిస్తుంది, మాకు responsibility ఎందుకు అని 6 నెలలు మాత్రమే జిల్లాబోర్డుల ఎన్నికలను వాయిదా వేయడం జరిగింది. మనకు ఆంధ్రరాష్ట్రం ఏర్పడి, ఆంధ్రప్రభుత్వం వచ్చి దాదాపు 5 నెలలు అయినది. కాని ఈజిల్లా బోర్డుల ప్రస్తావన ఇంతవరకు తేనేలేదు. ఈ 5 నెలలలోను మనశాసనసభా సమావేశం 3 సార్లు జరిగినది. ఈ విషయం మొదటి సమావేశంలోగాని క్రితం సమావేశంలోగాని ప్రవేశపెట్టలేదు. ఇవ్వాళ దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. దీనికి కారణంఏమిటి? అసలు ఆంధ్రరాష్ట్రం ఏర్పడడంతోటే దీనిని అత్యవసరంగా చర్చించి ఉండవలసింది. ఇపుడేమీ time లేనపుడు ఈజిల్లా బోర్డుల ఎన్నికలను వాయిదావేస్తూ సంవత్సరం వరకు Special Officers యొక్క కాలపరిమితి పొడిగిస్తున్నాము, జిల్లాబోర్డులను రద్దుచేస్తాము అని ఈబిల్లును ప్రతిపాదించడంలో అర్థంలేదు. ఇది చాలా పొరపాటు అని ప్రభుత్వానికి ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఈ జిల్లా బోర్డులను రద్దుచేసి తాలూకా బోర్డులను మళ్లీ ఏర్పాటు చేస్తారో, పంచాయితీలకు ఇంకా అదనపు హక్కులను యిస్తారో, జిల్లాబోర్డులను రద్దుచేసి ప్రభుత్వం ఏమి చేయదలచుకున్నదో స్పష్టంగా తెలియపరచలేదు. పంచాయితీ బోర్డులకు మిగతా స్థానికసంస్థలకు ఇంకా ఇపుడున్న అధికారాలకంటె ఎక్కువ అధికారాలను యిస్తారా? తాలూకా బోర్డులను ఏర్పాటు చేస్తారా? ఈ విషయమై ఆలోచించాలి, అందుచేతనే జిల్లాబోర్డుల ఎన్నికలను 1 సంవత్సరందాకా వాయిదావేస్తూ Special Officers యొక్క కాలపరిమితిని పొడిస్తున్నామని అంటున్నారు.

కాని చివరకు వచ్చేటప్పటికి ఇప్పుడు ఈ జిల్లాబోర్డులను కదిలిస్తే ఏమౌతుందా అనే భయం వచ్చింది. తాలూకాబోర్డులకు కొంత అవ

[Sri Vavilala Gopalakrishnaiah] 24th February 1954

కాశాలు యిస్తే బాగుంటుందని చెప్పారు. కాని indirect విధానంవల్ల జిల్లాబోర్డులు అవి పరిపాలనలోకి వచ్చినప్పటికి ఓటింగ్ హక్కు ప్రజలకు లేకుండా పోతుంది. పంచాయితీ బోర్డులకుకూడా indirect elections లేకుండా పోవాలి. అంతేకాకుండా ఈ మొత్తం పరిపాలనా విధానం అంతాకూడా మారాలి. ఎలాగో అలాగ మునిసిపాలిటీలకు మాత్రం ఎన్నికలు జరిగాయి. అన్నిటికికూడా ట్రయాంగ్యులర్ ఫైట్ వచ్చింది. ఒకసారి శాసనసభకు ఎలక్షన్సు పెట్టడమా వద్దా అని అంటున్నారు. సెంట్రల్ అసెంబ్లీ ఎలెక్షన్సు 11 సంవత్సరాలకు ఒకసారి జరిగాయి. పంచాయితీ బోర్డు elections 11 సంవత్సరాలకు జరిగింది. ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. ఇకముందు జరిగేవి indirect elections ద్వారా జరుగుతుందంటున్నారు. చివరకు అసలు electionసే లేవంటారు. ఒక జిల్లాబోర్డు ప్రెసిడెంటు మాట్లాడుతూ ఈ జిల్లాబోర్డులను ఎత్తివేస్తే వదలిపోతుందన్నాడు. అంటే తాముకనుక అక్కడ ఉంటే జిల్లాబోర్డులు ఉండాలి. తాము లేకపోతే జిల్లాబోర్డులు అవసరంలేదు. అంటే వారికి కావలసింది గ్రూపులు, ముఠాలూను. జిల్లాబోర్డుల పరిపాలనమాత్రం ఉండాలి. వాటికి ఎక్కువ అధికారాలను ఇవ్వాలనికూడా మీకు మనవిచేస్తున్నాను. అందువల్ల ఎన్నికలు ఆపుచేయడం అనేది బాగా లేదు. జిల్లాబోర్డుల పరిపాలనలో చాలాడబ్బు ఖర్చౌతున్నది. కాబట్టి స్పెషల్ ఆఫీసర్లను వేస్తున్నాం అంటున్నారు. తీరా స్పెషల్ ఆఫీసర్లు అనేదేమంటే జిల్లాబోర్డులలో డబ్బేమీలేదు చేయడానికి నన్నేమి చేయ మంటారని అంటున్నారు. జిల్లాబోర్డుల పరిపాలన బాగాలేదంటున్నారు. కనుక జిల్లాబోర్డులలో పరిపాలనా లోపంకంటెకూడా వ్యక్తిగత లోపం ఎక్కువగా ఉంది. ఇదివరలో వీటికి ఎక్కువ అధికారాలిమ్మని చెప్పారు. ఈవేళ ఉన్న ఈవిధానం అంతా మార్చి కొత్తపద్ధతి ప్రవేశపెట్టబోతు న్నారు. కమ్యూనిటీ ప్రాజెక్టులను, ఇప్పుడున్నటువంటి విద్యావిధానాన్ని రోడ్లు మొదలైనవాటినన్నిటిని కలిపి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అనే దాన్ని తీసుకొచ్చి పెడుతున్నారు, పరిపాలన అన్న తరువాత తప్పులూ ఉంటాయి, ఒప్పులూ ఉంటాయి. వాటిని తగినట్లు సంస్కరించాలిగాని, ఇప్పుడు కొత్తపద్ధతి ఏదో పెట్టబోతున్నామంటూ జిల్లాబోర్డులు రద్దు చేయడం సబబుగాదు. మీరు మార్పు చేయాలని అనుకుంటే చేయండి. పంచాయితీబోర్డులకు, మునిసిపాలిటీలకు, జిల్లాబోర్డులకు ఏ ఏ అధికారా లివ్వాలో వాటికి ఇచ్చి పరిపాలన నడిపించండి కాని, వాటి ఎలక్షన్లు

మాత్రం ఆపద్దు. అటువంటి బిల్లు తీసుకొస్తే మేము తప్పకుండా ఒప్పుకుంటాం. ఈ పంచాయితీ బోర్డుల్లోను, తాలూకా బోర్డుల్లోను, నెపోటిజం మాత్రం లేకుండా మార్చండి. మాకేమీ భయంలేదు. పైగా Executive Officer ఒక్కడే ఉండడంవల్ల I do hereby resolve అని అన్నీ చేసివేస్తున్నాడు. అందువల్ల ప్రజాస్వామికం నడవాలంటే ఈ ఓటింగ్ విధానం ఉండాలి. ప్రత్యక్ష ఎన్నికలు జరపాలి. పరోక్షపు ఎన్నికలు ఆపాలి. వాటియొక్క అధికారాలు విస్తృతంచేయాలి. అందుచేత జిల్లాబోర్డులకు సర్వాధికారాలు ఇవ్వాలని చెపుతూ నూతనమైన విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయాలని కోరుతూ దీన్ని నేను వ్యతిరేకిస్తున్నాను.

The House then adjourned for lunch.

After lunch 2-0 P. M.

Sri T. Lakshminarayana Reddi :—ఈ బిల్లును గురించి చర్చించే ముందు ఉమ్మడి రాష్ట్రంలో వెనక జరిగిన చర్చను జ్ఞప్తికి తెచ్చుకోవాలి. ఎన్నికలు జరపడానికి కొంతకాలం వాయిదా వెయ్యవసరంలేదని ప్రతిపక్షం వాదించినప్పుడు కాంగ్రెసుపక్షం తరఫున శ్రీ రాజగోపాలాచారిగారు ఈ కొద్ది వ్యవధి అవసరమని కోరుతూ మార్చి లోపలనే తిరిగి ఎన్నికలు జరపబడుతవని హామీ యిచ్చారు. అనవసరంగా వాయిదాలు వేయడమంటే అది ప్రజాస్వామ్యమనిపించుకోదు. పైగా ప్రజాస్వామ్యాని కది గొడ్డలిపెట్టు. ఈనాడు అధికారంలో వున్న కాంగ్రెసుపార్టీవారు ఎప్పుడూ ప్రజాస్వామ్యం పేరిటను ఉపన్యాసాలు చేస్తూవుంటారు. ప్రభుత్వం కోరినవిధంగా ఎన్నికలు వాయిదా వేస్తే తిరిగి ఒక సంవత్సరంవరకు అధికారం కలెక్టర్ల చేతులలోను ఇతర అధికార్ల చేతులలోను వుంటుంది. స్పెషల్ ఆఫీసర్లందరు చెడ్డవాళ్లని నేను అనడంలేదు. ప్రజల యిబ్బందులు వారు లెక్కచెయ్యరు. ఇప్పటికే వారికి చాలాపనులు వున్నందువల్ల ప్రజల కష్టసుఖాలను ఆయాప్రాంతాలకుపోయి స్వయంగాచూసి తెలుసుకోవడం కష్టం. ఇప్పుడు ఎన్నికలను వాయిదావేయడంవల్ల ప్రభుత్వం అనుకున్న దానికంటె ఎక్కువచిక్కులు కలుగుతాయి.

జిల్లాబోర్డుల పరిపాలన అంతా పంచాయతీలకు వప్పచెపితే బాగుంటుందని మంత్రిగారు చెప్తున్నారు. చాలాకాలంనుంచి వున్న జిల్లాబోర్డులను ఒక్కసారి రద్దు చేయకూడదు. ఇంత కాలంగా

ప్రజలు జిల్లాబోర్డుల పరిపాలనలో కొంత అనుభవం సంపాదించారు. కొన్ని స్థలాలలో కొన్ని తప్పులుచేసి వుండవచ్చు. ఇప్పుడు వీటిని తీసివేయడంవల్ల ప్రజలు బాగానష్టపడతారు. పంచాయితీ బోర్డులు జిల్లాబోర్డులపని నిర్వహిస్తాయంటే చాలా కష్టమైనపని. వాటి మీదకూడా ఏమీ ఆరోపణలు వుండవని అనుకోడానికి వీలులేదు. పంచాయితీ బోర్డులు అవసరంలేదని నేను అనను. కాని మనం అనుకున్న ఫలితాలు మాత్రం వాటి ద్వారా చేకూరవు. వాటికి తోడుగా జిల్లా బోర్డులుకూడా వుండాలి. అనంతపురం వగైరా జిల్లాలలో దుబారా ఖర్చులు అవుతున్నాయి. కాబట్టి వాటని సర్దుకోవడం ప్రభుత్వానికి చాలా కష్టంగా వుందని అంటున్నారు. కాని ఒక్కవిషయం ఆలోచించాలి. అవికూడా చెడు ఉద్దేశ్యంతో ఎక్కువ ఖర్చులు చెయ్యలేదు. అదీగాక చాలా బోర్డులు కాంగ్రెసువారి అధీనంలో వుండి పరిపాలన సాగించబడింది. వాటిపై కలెక్టర్లుగాని ప్రభుత్వంగాని ఆరోపణలు చేశారంటే ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెసుపార్టీకికూడా కొంత బాధ్యతవుందని చెప్పాలి. ఏవో కొద్దిలోపాలున్నాయని వాటిని రద్దు చేస్తామని చెప్పడం మంచిదికాదు. అంతేకాక జిల్లాబోర్డులను తీసివేసి వాటి స్థానంలో ఎటువంటి సంస్థలను పెట్టదలచారో సభ్యులకు తెలియపర్చలేదు. అటువంటప్పుడు వీటిని ఇప్పుడు రద్దుచేసే పరిస్థితులు తీసుకురాకూడదు. ఏదైనా మార్పు కావాలనుకుంటే అందరి సభ్యుల సలహాలు తీసుకుని ఇంతకంటె మంచి ఆదర్శాలతో క్రొత్తబోర్డులు నిర్మించడానికి ఏవిధంగా వీలవుతుందో ఆలోచించి చేస్తే బాగుంటుంది. వీటికి రాజకీయ కారణాలుగాని ఎన్నికల కారణాలుగాని సాకుగా తీసుకోకూడదని మనవిచేస్తున్నాను. కాంగ్రెస్‌పార్టీవారు యెన్నికలకుభయపడి యెన్నికలు వాయిదా వెయ్యకూడదు. ప్రజాప్రతినిధుల ద్వారా పరిపాలన సాగించడానికి గాను త్వరలోనే యెన్నికలు జరిపించడానికి అవకాశం కల్పించాలి. మార్చిలోపలనే యెన్నికలు జరపడం కష్టమనే విషయం మేము గుర్తిస్తున్నాము. కొంతమంది జూన్, జూలై, ఆగష్టు వరకు పొడిగిస్తే చాలునని సవరణలు పంపించారు. ఈలోగా జిల్లాబోర్డులలో వివిధమైన మార్పులు తీసుకురాదలచారో ప్రజాభిప్రాయాన్ని సేకరించి దాని ప్రకారం 6 నెలలలోపల యెన్నికలు జరిపించవచ్చు.

ఈ ప్రభుత్వం ఏమి తలపెట్టినా నెగ్గుతుందని మాకు తెలుసు. కాని [illegible] [illegible] ఈనాలుగు గోడలమధ్య మాత్రమే లేదని ప్రభుత్వం

గుర్తించాలి. మీరేది తలపెట్టినా ప్రజలు ఒకళ్లవున్నారని, వాళ్ల అభిప్రాయంకూడా అవసరమని గుర్తించాలి. యెన్నికలు జరపడానికి 6 నెలల వ్యవధిచాలునని, 1 సం॥రం వ్యవధి అనవసరమని, అలాకోరడం రాజ్యాంగ చట్టం ప్రకారం ప్రజల హక్కులను తీసివేయడం అవుతుందని, మీ క్రింద తాబేదార్ల చేతుల్లోను, కలెక్టర్ల చేతుల్లోను, పరిపాలన పెట్టవద్దని కోరుతున్నాను. ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని కూడా మనవి చేస్తున్నాను.

జిల్లాబోర్డులను ఎత్తివేసి పంచాయితీ బోర్డులపై మాత్రమే ఆధారపడడంవల్ల ప్రజలకు మంచిచేయడం జరగదు. అందుచేత 6 నెలల లోపుగానైనా జిల్లాబోర్డులకు ఎన్నికలు జరుపడానికి ప్రయత్నం చేయవలసింది అని, ప్రజలకు జిల్లాబోర్డులపై నమ్మకం వుండడంవల్ల వాటిని ఎత్తివేసే ప్రయత్నం విరమించవలసిందని కోరుచున్నాను.

Sri. K. Bapanna Dora:—అధ్యక్షా, ఇప్పుడు స్థానిక పరిపాలనా శాఖా మంత్రిగారు ప్రతిపాదించిన జిల్లాబోర్డు స్పెషలు ఆఫీసరు అయుష్కాలాన్ని సంవత్సరంవరకు పొడిగించే బిల్లుతో సహకరిస్తూ స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో జరుగుచున్న దుష్కార్యాలగురించి కొంచెం చెప్పదలుచుకున్నాను. స్పెషల్ ఆఫీసర్లు సక్రమంగా పరిపాలన చేయడంలేదు. బ్రిటిషు ప్రభుత్వంవారి పద్ధతుల్లోనే వారు నడుస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో స్పెషల్ ఆఫీసరు, P. A. గారుచేసిన అపకారంగురించి చెప్పదలచుకున్నాను. గత జనవరి 8 వ తారీఖున తూర్పుగోదావరి స్పెషల్ ఆఫీసరుగారు రాజమండ్రి తాలూకాలో ఎక్కువ land revenue చెల్లించే కొత్తపల్లి గ్రామంలో maternity hospital కట్టడానికి sanction చేసి గ్రామస్థులను రు 5000 లు contribution చేయమన్నారు. అందరంకూడా అంగీకరించి అలాగే ఇస్తామని చెప్పాము. దరిమిలా జనవరి session పూర్తిచేసుకొని 12 నాటికి ఇంటికి వెళ్లాను. వారు దగ్గర గ్రామం అవడంవల్ల పిలిచి చెప్పారు. కరువుప్రాంతంలో కష్టంగా వుంటుంది అని నేనుకూడా తిరిగి వసూలుచేసినాను. 27వ తారీఖున డబ్బు కట్టాము. కొత్తపల్లి గ్రామంలో రెండు వీధులున్నాయి. ఒకవీధికి 6000 జనాభా, రెండవవీధికి 5000 జనాభా. 8 వ తారీఖున తాసిల్దారును కలుసుకుని ఒక పట్టాదారు భూమి తీసుకుని అక్కడ hospital నిర్మిస్తే బాగుంటుంది అని చెప్పారు. ఆ ప్రకారమే చేద్దాం

అని అన్నారు. గ్రామస్థులు Special Officer ను కూడా కలుసుకుని, మేము contribution ఇస్తున్నాం, గ్రామంలో నలుగురు పెద్దమనుష్యుల పేర contract ఇస్తే Middle School కు fund గా వుంటుంది అని చెప్పారు. అలాగే చేస్తాము, డబ్బు కట్టండి అని జోకొడుతూ వచ్చారు. ఈలోపుగా 17 వ తారీఖున ప్రారంభించి 27 వ తారీఖునాటికి వసూళ్లు పూర్తిచేసినాము. 28 వ తారీఖున పంచాయితీబోర్డు ప్రెసిడెంటు కంట్రాక్టు ఇవ్వవలసిందిగా పిటీషనుకూడా పెట్టినారు. P. A. గారు పంచాయితీబోర్డుకు కంట్రాక్టు ఇద్దాం అని sealed cover లో Special Officer కు వుత్తరంకూడా వ్రాసారు. 30 వ తారీఖున ఆర్థికమంత్రి విశ్వనాథంగారి tour programme వున్నది కదా అని వెళ్ళి P. A గారిని కూడా కలుసుకున్నాను. పంచాయితీ బోర్డుకు కంట్రాక్టు ఇమ్మని అడిగాను. వారు చెప్పింది ఏమిటంటే 5 వ తారీఖునో 6 వ తారీఖునో కంట్రాక్టు ఇచ్చేశాము రు 3000 లకు మించితే పంచాయితీ బోర్డులకు కంట్రాక్టు ఇవ్వడానికి వీలులేదని అన్నారు. వెంటనే కలెక్టరుగారి దగ్గరకు వెళ్లి అడిగాను వారుకూడా అదే మార్గంలో చెప్పారు. వెంటనే వచ్చి స్థానిక పరిపాలనా శాఖామంత్రిగారికి phone చేశాను. వెంటనే action తీసుకుని గ్రామస్థులు కోరిన ప్రకారం పంచాయితీ బోర్డువారికి కంట్రాక్టు ఇస్తే బాగుంటుందని కోరాను. ఈవిషయాలతో ఒక telegram ఇచ్చాను. ఈ లోగా ఆర్థికశాఖా మంత్రిగారికి ఒక పిటీషను పంపించాను. 30-1-54 తారీఖున జనరల్ నియోజకవర్గంనుంచి వచ్చిన Y.V. Krishna Rao గారు కూడా ఒక టెలిగ్రాం పంపించాము అనిచెప్పారు. తరువాత 12-2-54 తారీఖున డిప్యూటీ ఛీఫ్ మినిష్టరుగారు వస్తున్నారుకదా, మనవిచేసుకుందాం అని వెళ్లాను. ఆయన చాలా తొందరలోవున్నారు. నాకు కనుపించనేలేదు. చూడ్డానికి కూడా సావకాశం లేకపోయింది. 13 వ తారీఖున ఇంటికివచ్చి మళ్లా phone చేశాను, స్థానిక పరిపాలనా శాఖామంత్రిగారికి. వారూ లేరు. దానిమీద Local Boards సెక్రటరీ గారికి, ఎవరో రెడ్డిగారట, phone చేశాను. చేస్తే వారునాకు తెలియదు. మా డిపార్టుమెంటుకు సంబంధించినదికాదు. డెవలపుమెంటు డిపార్టుమెంటువారిని అడగండి అని చెప్పారు. డెవలపుమెంటు డిపార్టుమెంటు సెక్రటరీ ఎవరో ప్రసాదుగారట, నాకు తెలియదు అన్నారు. I do not know English అని వచ్చేశాను. 13-2-54 న మరల phone చేసాను. ఢిల్లీకి విషపడడం పొరపాటులో మరొకరికి చెప్పిందినాకు వినిపించిందో

తెలియదు. స్థానిక పరిపాలనా శాఖామంత్రిగారు కలెక్టరుగారికి ఆర్డర్లు ఇవ్వలేదు అని అన్నారు. మా బాపన్నదొర. ఇక్కడవుండే ఆర్డరు తెప్పించారు అని అక్కడవాళ్ళందరూ ఎగిరిపడ్డారు. వచ్చినఆర్డరు కనిపించలేదు. తరువాత 6-2-54 న ఎందుచేత కంట్రాక్టు ఇచ్చారుఅని P. A. గారిని ప్రశ్నిస్తే మార్చి 31 వ తారీఖులోపులో కంట్రాక్టు complete కావాలి అన్నారు. మార్చి 31కి కంప్లీటు కావలసిన కంట్రాక్టు ఫిబ్రవరి 20 వ తారీఖువరకు పునాదులుకూడా త్రవ్వలేదు. ముందుగా గ్రామంలో మధ్యగావుండే పట్టాదారుని స్థలానికి, పంచాయితీబోర్డు ప్రెసిడెంటుకు దాన విక్రయ సర్వాధికారాలతో ఇచ్చామని వ్రాశారు. తాహసిల్దారుగారు ఇష్టంవచ్చినట్లు కంట్రాక్టు ఇచ్చి ఒకజీపుమీదవచ్చి పట్టాదారుని అడిగారు. పంచాయితీబోర్డు ప్రెసిడెంటును అడగండి అన్నారు. వారు అడుగలేదు. 10,15 రోజులనాటికి ఆ ప్రాంతం చెరువు గర్భంలో వున్నది, సరియైనదికాదని తెలియచేసినారు. ఆ తాహసిల్దారు fields అధికంగా తిరిగినవాడులా లేడు.

3000 రూపాయలకు మించిన కంట్రాక్టులు యివ్వకూడదని ఏ జి. ఓ. లో వున్నదని పంచాయితీబోర్డు ఆఫీసర్ను అడిగాను. పాత పంచాయితీ బోర్డులకుగాని, కొత్త పంచాయితి బోర్డులకుగాని 3 వేలకు పైమించి కంట్రాక్టులు ఇవ్వకూడదని ఎక్కడా లేదని అన్నారు. అలాంటి G. O. లను కొత్తగా సృష్టించినందుకు ఏమిచర్య తీసుకుంటారు? కంట్రాక్టు cancel చేసిన damage ఆ P. A. దగ్గరనుండి వసూలుచేసి G. O. కొత్తగా సృష్టించినందుకు చర్య తీసుకుంటారా? అని గవర్నమెంటును అడుగుతున్నాను. ఆ స్థలం healthy place. 6 వేల 4 వేల ఎకరాల ఆ ప్రదేశాన్ని స్వయంగా తెలుసుకొనికూడా జిల్లా కలెక్టరు, Revenue Department, దానిపై ఏమిచర్య తీసుకున్నారు? ఈనెల 20 వ తేదీన జరిగిన Collectors' conference లో Chief Minister ప్రకాశం పంతులుగారు land revenue చాలా గ్రామాల్లో వసూలు కాలేదనీ, గ్రామాల అభివృద్ధికి సహకరించాలనీ శెలవిచ్చారు. అయితే యీ కంట్రాక్టుపద్ధతి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందా అని అడుగుతున్నాను. ఆ కంట్రాక్టరు నా స్నేహితుడే అయినప్పటికి పదిమంది ప్రజల మేలుకోరి నేనీవిధంగా ప్రశ్నిస్తున్నాను. ఆయన నాతో అన్నాడున్నదా, "ఇలా G. O. ఉంది. దీనికి మీ మంత్రులు ఏమి చేయగలరు?" అన్నాడు. ఇంకా ఏమో అన్నాడుకాని అవి సభలో

చెప్పకూడదని తెలిసికొన్నాను. దీనికి మంత్రివర్యులు ఏమిటంటారు? కంట్రాక్టు విషయంలో ఏమిటంటారో తెలియపరచాలని అడుగుతున్నాను.

Sri K. Santhappa :—అధ్యక్షులవారికిని, ప్రభుత్వపక్షమువారికిని, ప్రతిపక్షమువారికిని నేను మనవిచేస్తున్న దేమిటంటే ప్రభుత్వమువారి యీ బిల్లును నేను బలపరుస్తున్నాను. దీనిలో కొన్ని అంశములను ప్రభుత్వదృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ఇప్పుడు యీ లోకల్ బోర్డు యాక్టు పుట్టి సుమారు 33, 34 సంవత్సరాలు అవుతుంది. పానగల్ మహారాజాగారు బ్రిటిషువారి కాలంలో ప్రభుత్వ పరిపాలన చేస్తూవుండేవారు. అప్పుడు జిల్లా కలెక్టరు, కీర్తిశేషులు అయిన కేశవపిళ్లెగారు, నేను, సిద్దన్నగౌడుగారు సభ్యులుగా వుండేవాళ్లం. సుమారు 12, 13 సంవత్సరాలు జిల్లాబోర్డులో వుండినవారము. అప్పుడు వయోజన వోటింగు అమలులో లేదు. అప్పటి ఆర్థికపరిస్థితి బాగుగా వుండేది. జనసంఖ్య తక్కువ. ఎలిమెంటరీ ఎడ్యుకేషను స్కూల్సు తక్కువ. సెకెండరీ స్కూల్సు తక్కువ. హాస్పిటల్సు తక్కువ. ప్రభుత్వాదాయము ఎక్కువగా వుండేది. బస్సుల ఆదాయము, సెస్సులు బోర్డులకు వచ్చేవి. అప్పటి డిస్ట్రిక్టు బోర్డు పరిపాలన బాగా సాగుతూవుండేది. ఇప్పుడు ఆర్థికపరిస్థితి బాగు లేదు. జనసంఖ్య ఎక్కువ, ఎలిమెంటరీ ఎడ్యుకేషను స్కూల్సు ఎక్కువ. సెకెండరీ ఎడ్యుకేషను స్కూల్సు ఎక్కువ. హాస్పిటల్సు ఎక్కువ. ఆదాయము తక్కువ. అయితే గౌరవనీయులైన ప్రతిపక్ష సభ్యులు ఒకవైపు ప్రభుత్వ డిపార్టుమెంటుల్లోని సిబ్బందికి జీతాలు హెచ్చు చేయమంటారు. వేరొకవైపు తమ నియోజకవర్గములలో శిస్తులు, తక్కావీలు నిలుపుదల చేయవలయునంటారు. ప్రభుత్వంలో నున్న మంత్రివర్గంవారు ప్రణాళికలను తయారుచేసి కొంతవరకు మన రాష్ట్రమును అభివృద్ధి చేయడానికి పూనుకున్నారు. వారికి మనముందరము చేదోడు వాదోడుగా వుండాలని మనవి చేస్తున్నాను. మన యీ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నిలక్షలు ఖర్చు అయిందో ఆలోచించండి. మళ్లీ యిప్పుడు జిల్లాబోర్డు ఎన్నికలకు ఎంత ద్రవ్యము వృధా అవుతుందో వూహించుకోవచ్చు. ఈ మంత్రివర్గం వచ్చి 5 నెలలే కదా అయినది. మనం ప్రభుత్వానికి అండగా వుండాలని నామనవి. ఈ amendment ను ఉపసంహరించుకోవాలని మనవి చేసుకుంటూ విరమిస్తున్నాను.

24th February 1954]

Sri Pillalamarri Venkateswarlu:—అధ్యక్షా, యీబిల్లు ఒకే clause తో కూడిన బిల్లు అయినప్పటికీన్ని ముఖ్యమైన బిల్లు. ఎందుచేతనంటే యిది ప్రభుత్వంయొక్క విధానాల్ని, ప్రభుత్వ వుద్దేశాల్ని వ్యక్తపరచే బిల్లు. దాదాపు 50 సంవత్సరాలనుంచీ వున్నటువంటి జిల్లాబోర్డులకు తిలోదకాలు యివ్వాలని శ్రీ తిమ్మారెడ్డిగారు తలుస్తున్నారు. జిల్లాబోర్డులు మొదటిదశలో nominated members తోను, తరువాత దశలో nominated and elected members తోనూ, తరువాత యిప్పటిదశలో పూర్తిగా elected members తో కూడి పనిచేస్తూ వచ్చాయి. Corruption కారణంగా జిల్లాబోర్డులను రద్దుచేయాలని చెబుతున్నారు. ఏ వేమారెడ్డిగారిలాంటివారో ప్రెసిడెంటు అయితే ప్రజలు ఒత్తిడిచేసి అయినా పనులు చేయించుకోగలరు. బ్యూరోక్రాటిక్ వుద్యోగస్తుల చేతుల్లో పరిపాలన పెట్టడం డెమోక్రటిక్ principles కే విరుద్ధం. Corruption వుంటే 47లో ప్రకాశం పంతులుగారు చార్జి యిచ్చినట్లు ప్రెసిడెంట్లను దారిలోనికి తీసుకురావచ్చు. ఈ వాదన అంగీకరించినట్లయితే అసెంబ్లీని రద్దుచేసి గవర్నరుగారిని నియమించి Chief Secretary ద్వారా పనిచేయించి యీవిధంగా దొంతర్లు ఏర్పరచి మనమందరము యిండ్లకు పోవచ్చు. అందుచేత యీ వాదన సరియైనది కాదనీ, పొరపాటనీ ఋజువవుతుంది.

ఇంతకు ముందున్న జిల్లాబోర్డులను ఏలాగు ఆర్థికంగా బాగుపర్చడానికిపూనుకోవాలి? అనే విషయాలనుఆలోచించాలి. విద్య, వైద్యము, ఆరోగ్యము మొదలగు వాటిపట్ల జిల్లాబోర్డుల పాత్ర ఏమిటో వాటి పరిపాలన ప్రజాస్వామికంగా నడుస్తుందా లేదా? అనేదానిని ఆలోచించాలి. ప్రకాశంగారు గ్రామ పంచాయతీలు కావాలన్నారు. యీనాడు వున్న జిల్లాబోర్డులకు తిలోదకాలు యివ్వడము మంచిదికాదు. యీ బోర్డులకు ఇంకా ఎక్కువ అధికారాలు యివ్వవలసివుంటుంది. పబ్లిక్ హెల్తు, ఎడ్యుకేషన్ మొదలగువాటిని బాగుగా నెరవేర్చడానికిబోర్డులకు అవకాశాలుంటాయి అనే విషయము మరువరాదు. ఆలా ఉన్నప్పుడు అన్ని జిల్లాబోర్డులకు అధికారాలిచ్చి ప్రజలకు ఎక్కువగా ఉపయోగపడేటట్లుచూడాలి. Special Officers కు M.L.A. లను అడ్వైజర్లుగా వేస్తామంటే అది సరిగా జరిగేపనికాదు. శాసనసభ్యులకు అనేకపనులు వుంటాయి. అధికారమంతా కలెక్టర్ల చేతులలో పెట్టి M. L. A. లను అడ్వైజర్లుగా పెట్టితే ఏమీలాభము లేదు. వారిచ్చిన సలహాలను పాటించరు.

మద్రాసు మంత్రివర్గములో వున్న పట్టాభిరామారావు, సంజీవయ్యగార్లు ఇక్కడ వున్నారు. వాండ్లతరఫున, వచ్చే ఆంధ్రరాష్ట్రము తరఫున రాజగోపాలాచారిగారు ఒక assurance యిచ్చారు. దానిని చదివివినిపిస్తాను.

(Madras Assembly Proceedings dated 4th April 1953 p.876-7)

"It is on the basis of this understanding that I asked my colleague to move this Bill, and I shall not just now proceed with this point. I say that the tradition of the leadership of the party to which I belong is not to be led away by partisan interest. We shall do our best to prevent error. I gave a definite assurance that elections will be held as soon as possible. Some members of the Opposition said that elections could be held at once and now. I beg to differ from them. It is not possible to hold elections now. Elections will only make matters worse; and they will not produce good feeling. They will produce confusion and nothing else. We must have patience, and we must wait till at least the preliminary processes of the partition are over and a peaceful atmosphere is created for the constructive work that is necessary for the new State. It should be possible to hold elections then (Interruption) I want hon. Members to drop that complex and to accept what I suggested. If I am proved to be wrong, then it will be easier and time for the Communist Party to say, 'here is a statement made by such and such a person; I expressed my apprehensions then, and my apprehensions are proving true; hereafter, do not trust the Congress at all.' I am only giving hon. Members a further opportunity to strengthen their party. But I hope that such opportunity will not arise, and it will not arise. I am certain about it, because my promise will be respected. Of course we can misunderstand one another. The Andhra State will not take long to be formed. Some, of course, will think that even the preliminary steps that we are taking in respect of the formation of the Andhra State, are intended to delay or procrastinate. The Andhra State will be formed, and I hope the Members of the Opposition who can help in the matter will bring about a state of affairs by which the Andhra State can begin to function even in July. There is nothing very difficult in re-adjusting the dates. (Cheers) If that is done, this particular business of district board elections is only a flea-bite. If once the Andhra State is

formed, hon. Members now sitting on the Opposition will be there in sufficient numbers commanding great influence, and will be able to compel an early democratic step being taken to which they are entitled under the Constitution as has been repeatedly admitted on all hands. I want hon. Members to pass this Bill understanding the things that I have said and not to misunderstand and unnecessarily entertain apprehensions for which there is no justification. This is a very necessary compromise that we have to make. I admit that ordinarily district boards should be run by elected representatives. Last time Mr. T. Viswanatham and I agreed that the period of the district boards should be extended till the end of June. I had every hope that elections would be over by that time. But within 15 days of that settlement, this Andhra state agitation took a particular form and we could not possibly get it out of the way. In January and February things were at their climax, and now the Andhra State formation is going on. Statements have been published and committees have been going on. We all feel that there will be no difficulty and the new State will soon be starting. I find very good symptoms. I should not attach undue credence to what appears in the Press. But the signs are clear that the Centre is willing to help the new State in a liberal manner to put it on its feet as they should. It will give me the greatest pleasure to see that Andhra State functions from as early a date as possible. But I am asking to-day that this necessary compromise should be agreed to in the spirit in which it is proposed, the compromise that since the House has expressed its opinion by a small but clear majority that we should not have an extension of the term of the district boards, and since elections are undesirable ('unnecessary' is not right), and since in one part of the State (which is not a small part) there are even boundary divisions still to be settled, let us agree to the appointment of Special Officers. We shall agree on the understanding that the Govt. undertake, as soon as possible (no period maximum or minimum, is fixed it is left to their honour) to hold elections even in any particular area, apart from the general election. I give that assurance, and I hope that the Bill will get through smoothly, so that there may be no doubt as to the assurance that I have given. If we go on discussing the assurance, we reduce the value of the assurance."

[Sri Pillalamarri Venkateswarlu] [24th February 1954

So from the above it is clear, he has given the assurance on behalf of the Andhra Government.

రాజగోపాలాచారిగారు ఆరోజున ముఖ్యమంత్రిగా వుండి మద్రాసు స్టేట్ తరఫుననేగాక ఆంధ్ర స్టేట్ తరఫునకూడ తప్పకుండా ఎలెక్షన్‌లు జరుపుతామన్నారు. శంకరరెడ్డిగారు యీరోజున మంత్రి వర్గములో లేకపోవచ్చును. రాజగోపాలాచారిగారి మంత్రివర్గములో వున్న యిద్దరు యీనాడు మంత్రివర్గములో వున్నారు.

విశ్వనాధంగారు కూడ 15 రోజులలో ఎన్నికలు జరుపవచ్చునని చెప్పారు. రాజగోపాలాచారిగారు 53 రోజులలో ఎన్నికలు జరుపవచ్చునన్నారు. విశ్వనాధంగారు ఆనాడు కచ్చితంగా జిల్లాబోర్డులు వుండాలన్నారు. తిమ్మారెడ్డిగారి ఉపన్యాసము చదివి వినుపించుతాను. వారి 5th November, 1952, ఉపన్యాసము:

I shall now tell the House what Mr. Thimma Reddi has said in his speech then. You will find it at page 259 in the proceedings of the Madras Legislative Assembly dated 5th November 1952:-

"Let us not give scope to anybody to indict the Government for postponing the elections for this reason or that reason, and with this view or that view. Now, are the municipal elections standing in the way? No. We are adjourning the House itself for about fifteen days so that we may look after the municipal elections. Therefore, let us have the district board elections next month or, as the hon. the Leader of the Opposition Sri Viswanatham says, let us have them within six months. I feel six months' time is not too long a period. Or even we can hold these elections within three months. I would like the Minister for Local Administration to give an assurance to this House that elections would be held as early as possible. He could very easily give an assurance in this House. The Hon. Minister said that elections have to be postponed as there was no time. I don't see any reason why the Government should postpone the elections for one year. One year is too long a period." (Laughter)

ఇది తిమ్మారెడ్డిగారన్నది. దీనిని మీరు చదువుకోవచ్చును. తర్వాత విశ్వనాథంగారు కూడ యీలా చెప్పారు.

Then, this is what Sri T. Viswanatham said: (vide. Page 260, Madras Assembly proceedings, dated 5-11-1952).

'My idea in moving the amendment was not to do away with these district boards.' (Laughter)

So, it is clear he wanted the district boards to continue.

జిల్లాబోర్డు ఎలెక్షన్‌లు పెట్టక పోవడానికి ఎట్టి ఆధారాలు లేవు. తప్పనిసరిగా జిల్లాబోర్డులకు ఎలక్షన్‌లు పెట్టాలి.

[Sri G. Nagabhushanam occupied the Chair.]

టైములేదని యీవిధంగా యీబిల్లును ప్రవేశపెట్టుతున్నారు. ఇది సరియైన పద్ధతిగాదు. జిల్లాబోర్డులను రద్దుచెయ్యటం సరియైన పద్ధతిగాదు. శ్రీ తిమ్మారెడ్డిగారు, 52 లో జిల్లాబోర్డుల ఎన్నికలు జరపాలని ఉపన్యాసాలుచేశారు. ఈనాడు యీవిధముగా మాట్లాడుతున్నారు. జిల్లాబోర్డుల ఆర్థిక స్థితి అధ్వాన్నముగా వున్నదని చెప్పారు వాటిని బాగుచేయటానికేమైనా ప్రయత్నములు చేశారా ? ఏమైనా సూచనలు చేశారా ? ఆదాయం పెరిగేమార్గాలు సూచించారా ?

ఆదాయం పెరిగే మార్గాలనుకూడా మీరే లాక్కున్నారు. చివరకు జిల్లాబోర్డులు అక్కరలేదనే స్థితికి కారణం పూర్వపు కాంగ్రెస్ మంత్రి వర్గం తప్ప, మరెవరూ కాదు. ప్రస్తుత పరిస్థితులనుబట్టి జిల్లాబోర్డులను రద్దుచేయాలనే అభిప్రాయమునకు వచ్చామని చెప్పుచున్నారు.

దీనికి రెండు కారణాలు చెప్పుచున్నారు. (1) వయోజన ఓటింగ్ పద్ధతిమీద ఎన్నికలు జరపటం, (2) ఆర్థికస్థితిని బాగుచేయుటం, దుస్సాధ్యం అని.

మన అసెంబ్లీ యిప్పుడు డెఫిసిట్‌లో నడవటంలేదా? కావలసినప్పుడు కేంద్రమునుండి సహాయం కోరుతున్నాముగదా ! పన్నులు వేసి ధనమును తీసుకొనవచ్చును జిల్లాబోర్డులను రద్దుచేయుటంవల్ల మన State ఆదాయస్థితి పెరుగుతుందా ? పెరుగుతుందని ఎవ్వరూ సాహసించి చెప్పలేరు. జిల్లాబోర్డుల సమావేశాలవల్ల అనేకసమస్యలు చర్చించి ఎక్కడ ఏయే పనులు చెయ్యాలో, వాటి అవసరాలు ఏమిటో తెలుసుకొనటానికి చాలా అవకాశాలు వుంటాయి పంచాయితీబోర్డులను ఏర్పాటుచేయటంవల్ల వాటికి ధనసహాయం లేకుండా, ప్రభుత్వం చేయలేదుగదా ! కొన్నిప్రాంతాలలో డబ్బులేదని, ఆప్రాంతాలనుండి డబ్బురాదని, అక్కడిపనులు చేయుటం మానుకుంటామా? ఈ పనులన్నిటిని

జిల్లాబోర్డులకు అప్పగిస్తే బాగుంటుంది. ఈ ముఖ్యమైన సూత్రాన్ని ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

కరప్షన్ ఎక్కడా లేదనీ, ఏడిపార్టుమెంటులోను లేదని, చెప్పగలరా? కాంగ్రెస్ మంత్రులు వచ్చినతరువాత కరప్షన్ పోయిందని చెప్పగలరా? జిల్లాబోర్డులవల్ల corruption పెరిగిందని చెప్పటంవల్ల, ఏమీ లాభములేదు. కరప్షన్ జరిగినచోట్ల, తగినచర్యలు తీసుకొనడానికి అవకాశాలు వున్నాయి. వాటి అన్నింటిని వదలివేసి, పార్టీ ప్రయోజనాల కోసము జిల్లాబోర్డులనువద్దని చెప్పటం, భావ్యంగాలేదు.

The Hon. Sri T. Prakasam :—ఒక స్టేటుమెంటును చేసిన తరువాత దానిలో అన్నివిషయాలు విపులంగా వుంటాయి. వాటిని గురించి అపోజిషన్ లీడరు శ్రీ నాగిరెడ్డిగారు రాద్ధాంతాలు చేస్తుంటే State పని ఎట్లా జరుగుతుంది?

డిపార్టుమెంట్లమీద యాక్షన్ తీసుకొనవలసివస్తే తీసుకుంటాం.

Sri T. Nagi Reddi:— మొన్న ఈ విషయమును గురించి శ్రీ ప్రకాశంగారు చెప్పినప్పుడు వారికి ఒకసూటిప్రశ్న వేశాను. దానికి వారు సమాధానం చెప్పలేదు. వయోజన ఓటింగ్ కారణంగా జిల్లాబోర్డులను రద్దుచేస్తున్నారా? ఇదే ప్రభుత్వ అభిప్రాయమా? అని అడిగితే ప్రభుత్వం కోపగించుకోవటం న్యాయంగాదు వయోజన ఓటింగు ద్వారా ఒకసంవత్సరం క్రిందట ఎన్నికలు జరపాలని అనుకొని అందుకు విరుద్ధముగా చెయ్యటం మంచిదిగాదు. ఈ విషయం ముఖ్యమంత్రిగారు గుర్తించటం అవుసరం.

The Hon. Sri T. Prakasam :—మా వుద్దేశ్యం అదికాదని చెప్పిన తరువాత దాని గురించే మాట్లాడటం మంచిదిగాదు.

Sri T. Nagi Reddi :—ముఖ్యమంత్రిగారు, వారి అభిప్రాయమును ఇక్కడ చెప్పుతున్నారు కాబట్టి, ఈ ఎడల్టుసఫ్రేజ్ యీ విషయంలోగాని. మరేవిషయంలోగాని, జిల్లాబోర్డులను రద్దుచేయుడానికి కారణంకాదని స్టేటుమెంటు యిస్తారా?

The Hon. Sri T. Prakasam :—నేను కొన్ని సంగతులు చివరకు చెప్పదలచుకున్నాను.

24th February 1954]

Sri M. Hanumantha Rao:—అధ్యక్షా, ఇప్పుడు మీద్వారా ప్రభుత్వానికి నేను గుర్తుకు తేదలచినది ఏమిటంటే, ఇప్పుడు serious గా ఒక మంత్రిశేఖరుడు ఒక బిల్లును ప్రవేశపెట్టి, ఆ బిల్లును ఎందుకు ప్రవేశపెడుతున్నారనేది చెప్పుతూ, దానికి ఒకసంవత్సరంకాలం వ్యవధి కావాలని చెప్పారు. అబిల్లులో దానియొక్క లక్ష్యాలు, ఆశయాలు ఎమిటో స్పష్టీకరించియున్నారు ఇప్పుడు ఆబిల్లునుగురించి చర్చించే సందర్భములో ఉద్దేశ్యము అదికాదని చెప్పినంత మాత్రముచేత, బిల్లుయొక్క లక్ష్యముగాని, స్వరూపముగాని మారిపోతుందని అనుకోవడం పొరబాటు. ఏ లక్ష్యాలను అధారముచేసుకొని ఈ బిల్లును ప్రవేశపెట్టారో ఆ లక్ష్యాలను సవరించుకుంటున్నప్పుడు ఆవిధంగా బిల్లునే ఉపసంహరించుకొని కొత్తబిల్లును తీసుకొనిరావాలి. దానిమీద మరల చర్చించడానికి అవకాశముంటుంది. కనుక అధ్యక్షులవారు ఆవిధమైనటువంటి రూలింగు ఇవ్వడంగాని, లేక ప్రభుత్వాన్ని ఆవిధంగా కోరడంగాని జరుగవలెనని విజ్ఞప్తిచేస్తున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi:—మాకున్నటువంటి అభిప్రాయాన్ని మేముచెప్పాము. ఇదే అభిప్రాయముతోనే ఈ బిల్లును ప్రవేశపెట్టినది. దీనిపైన, మీరు ఇంకొక అర్థంచేసుకొంటే, దానికి మేము బాధ్యులముకాదు.

Sri Pillalamarri Venkateswarlu:—ఈ అభిప్రాయం చెప్పిన దానివల్ల ఏమైనాలాభముంటుందని మేముకూడ ఆశించలేదు. కాని ఒక విషయంమాత్రం స్పష్టము. ఇప్పటికైనా Cabinet కాక, మిగిలిన సభ్యులందరు నిజంగా వారికి ఈ జిల్లాబోర్డులు ఉండవలెనని, వాటివల్ల ప్రజలకు మేలు కలుగుతుందనే విశ్వాసమున్నట్లైతే పార్టీ మీటింగులు వేసుకొని, అక్కడ ఈ విషయాన్ని చర్చించుకొని adult suffrage ప్రకారం ఎన్నికలు జరిపించుటకు నిశ్చయించుకోండి. అందుకు తయారు కాండి. Adult suffrage ప్రకారం జిల్లాబోర్డులు నిర్మింపబడాలి అని మేము చెప్పుతున్నాము. గవర్నమెంటు ఈబిల్లులో adult suffrage ప్రకారం జిల్లాబోర్డు ఎన్నికలు సాధ్యముకాదు అని స్పష్టంగా వ్రాసియున్నది. "As it is not possible etc." అని objects & reasons లో ఉన్నది. దీనిలో ఇంకొక అర్థమేమి లేదు. ఇది మా అభిప్రాయము కాదు అని మీరు చెప్పుటన్నైతే, జిల్లాబోర్డులను రద్దుచేయుము అని

వాగ్దానము చేయమని అడుగుతున్నాను. మాకు కావలసిందల్లా జిల్లా బోర్డులు ఉంటాయా ఉండవా అనే సంగతే. ఇప్పుడు కొంతమంది వీటికి బదులు Advisory Councils ఉంటాయని చెప్పుతున్నారు. ఈవిధంగా మీకు ఏదో itopian plan ఉన్నది. ఇప్పుడు ఒక సంవత్సరం కాలము ఈబిల్లు పొడిగింపు అడుగుతున్నారు. తరువాత మళ్లీ ఇంకొక plan వేసుకొని, దాన్ని చర్చకు తీసుకొనివస్తారు ఈవిధంగా జిల్లాబోర్డులను రద్దు చేయడమనేదాన్ని ప్రధానంగా పెట్టుకొని ఏవేవో plans వేస్తూయుంటారు. Adult suffirage ప్రకారం ఎన్నికలకు భయపడము అని చెప్పవచ్చు. కాని అది వేరే విషయము. ఈ రోజున ఒక సంవత్సరంవరకు జిల్లాబోర్డులు లేకుండా చేస్తున్నారంటె beaurocratic administration పెట్టబోతున్నారని స్పష్టమౌతుంది. లేకున్నట్లైతే, ఎలెక్షన్లు జరపడానికి 2, 3 నెలలు వ్యవధితీసుకొని, జరుపవచ్చును. డైరెక్ట్ ఎలెక్షన్సో ఇన్‌డైరెక్ట్ ఎలెక్షన్సో తరువాత తేల్చుకొందాము. అలాంటి సూచన ఏదీలేకుండా, జిల్లాబోర్డులను రద్దుచేస్తామంటే, అది మీ నియంతృత్వ పాలననే సూచిస్తోంది. అలాంటిదానికి పూనుకో రాదు. వీటి స్థానములో ఏమోరాబోతున్నట్లు ఇప్పుడు అనేక సూచనలు, వార్తలు వస్తున్నాయి. మద్రాసు స్టేటులో తాలూకా బోర్డులు పెడుతున్నారని తెలుస్తున్నది. ఇక్కడ వీటిస్థానములో Advisory Councils పెట్టబోతున్నారని తెలుస్తున్నది. పంచాయితీదార్లచేత ఎన్నుకోబడిన వారితో వీటిని నెలకొల్పుతారని తెలియుచున్నది. ఇవన్నియూ సరియైనవికావు. ఇంగ్లాండులోకూడ levy countees అవన్నీ లేవా! ప్రజాస్వామిక ఎన్నికలు postpone చేయడం ఎక్కడైనా జరిగిందా? ఏ డెమోక్రాటిక్ దేశములోనైనా యిటువంటిది జరిగిందా? రుజువు చేయగలరా? అటువంటప్పుడు, ఏకారణాలవల్ల వీటిని రద్దుచేస్తున్నారు? ఎందుకు ఈ విధంగా ఈ కాలాన్ని పొడిగిస్తున్నారు? పోనీ ఈనాటికైనా జిల్లాబోర్డులను రద్దుచేయము అని చెప్పమని అడుగుతున్నాను.

వీటిస్థానములో వచ్చేటటువంటి కౌన్సిల్సు ఫలానారూపములో ఉంటవని చెప్పారు. పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లు చేత ఎన్నుకోబడినటువంటి సభ్యులు ఆ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించగలరా? ఈ రోజున నందిగామ తాలూకాలో జెగయ్యపేట ఫిర్కాలోని పంచాయితీబోర్డులలో ఒక 15 మంది సభ్యులుఉంటారు. వారిచేత ఎన్నుకోబడినటువంటి వ్యక్తి ఫిర్కాఅంతటికి ప్రాతినిధ్యం వహిస్తాడంటె

అది హాస్యాస్పదంగా ఉంటుంది ఇది democracy ని వెక్కిరించడం కాదా. ఈ విధంగా indirect elections పెట్టవలసిన అవసరమేమి! Elections కు డబ్బు ఖర్చుపెట్టవలసి యుంటుందని అంటారేమో, రోజూ వీటికి ఖర్చుపెడుతున్నామా? వీటికయ్యే ఖర్చుకూడ కొద్దిలక్షలు మాత్రమే ఉంటుంది. ఆవిధంగా ఎలెక్షనుకు డబ్బు ఖర్చుఅవుతుందని అనుకొన్నట్లైతే, మనయొక్క ఎన్నికలకుమాత్రము ఖర్చుకావడంలేదా! అందుకని గవర్నరుపరిపాలనకు అంగీకరిస్తామా? Elections కు తప్పని సరిగా కొంతఖర్చు అవుతుంది. లేక వీటిస్థానే తాలూకాబోర్డులు పెట్ట దలచుకొంటే, అవి ఎన్నటికిని జిల్లాబోర్డులకు ప్రత్యామ్నాయంగా ఉండజాలవు. జిల్లాబోర్డులయొక్క వ్యవహారాలు వేరుగా ఉంటాయి. ఇప్పుడున్నటువంటి Highways విషయంలో జిల్లాబోర్డులకు ఎక్కువ అధికారాలు ఇవ్వవచ్చు. జిల్లాబోర్డులకు అధికారాలు ఇచ్చినట్లైతేనే ప్రజాస్వామికాన్ని ఎక్కువసమర్థతతో అమలుపరచవచ్చును.

అందువల్ల సిద్ధాంతరీత్యా మేము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాము. దీనిలో ప్రధానంగా జిల్లాబోర్డులను రద్దుచేయాలనే ఆశయమున్నది. దీనిని ఏమాత్రము అంగీకరించ దగదు. ప్రజలు తమ కష్టసుఖాలను చెప్పుకోవలసియుంటే తాము ఎన్నుకొన్నటువంటి సభ్యులకుగాని, ప్రెసిడెంటుకుగాని చెప్పుకొనుట సులభమా! ఆఫీసర్లకు చెప్పుకొనుట సులభమా! కొంత ఆలోచించుకొమ్మని అందరి సభ్యులను పార్టీవివక్షత లేకుండా అడుగుచున్నాను. ప్రజలకు ఎవరివద్ద ఎక్కువ అవకాశముంటుందో ఆలోచించుకొమ్మంటున్నాను! ఏమాత్రపు common sense తో ఆలోచించినప్పటికిని, వీరు తలపెట్టిన విధానము సరియైనటువంటిది గాదని తెలుస్తుంది. గత 50 సంవత్సరముల నుండి వీటిని పరిశీలనచేస్తూ, వీటిని సరిగా అభివృద్ధి చేసుకొంటూవస్తూ చిట్టచివరకు ప్రజాస్వామిక పద్ధతిన ప్రజలు సరియైనటువంటి ఎన్నికలకు తయారైనప్పుడు, వీటిని రద్దుచేయాలనే విషయం తీసుకురావడం జరుగుతున్నదంటే, ఈ జిల్లాబోర్డుల పరిపాలన అసంతృప్తి కల్గించడంవల్ల కాదని రుజువుచేయడం కష్టముకాదు. బహుశ వీటిలో corruption జరుగుచున్నదని అంటారేమో, ఏ డిపార్టుమెంటులో corruption లేదో చెప్పండి. Education Department లో corruption లేదా, Prohibition శాఖలో corruption లేదా, దేనిలో corruption లేదో చెప్పగలరా? కనుక ఇటువంటి కారణాలు చెప్పి-వీటిని రద్దుచేయడానికి

పూనుకోవడం సరియైనటువంటి పద్ధతిగాదు. ప్రజలకు ఎప్పుడైతే మీామీాద విశ్వాసం పోయిందో అంతమాత్రాన్నే ఈసంస్థలే సరియైనవి కావని వీటిని రద్దుచేయడం సరియైన పద్ధతికాదు. అది ప్రజాస్వామికమని అనిపించుకోదు.

Corruption ఏ డిపార్టుమెంటులో లేదు? ఎక్కడ చూచినను వున్నది. అందువల్లనేనా యిప్పుడు యీా జిల్లాబోర్డులు రద్దుచేస్తామని అంటున్నారు. జిల్లాబోర్డులు రద్దుచేయవలసిన అవసరము యేమివున్నది? దీన్ని ఆధారంగా తీసుకొని బోర్డులు రద్దుచేస్తే, తక్కిన డిపార్టుమెంట్లు కూడా రద్దుచేయవలసిన అగత్యము వుండదా అని అడుగుతున్నాను. ఈ రోజున కాంగ్రెసువాదులు ప్రజాస్వామికం, ప్రజాస్వామికమని అంటున్నారు. ప్రజాస్వామికంలో మాకు నమ్మకము వున్నదోలేదో అనేవిషయం యీా రోజున కాంగ్రెసునాయకులు బైటపడి అనగలుగుతున్నారంటే దానికి కారణము ప్రజాస్వామికములో నమ్మకములేదని వీరు యీాజిల్లాబోర్డు Amendment Bill ను తీసుకునిరావడమే విదితము చేస్తున్నది. ప్రజలు వ్యతిరేకించే యీా బిల్లును మేము పాసుచేయక పోతే, ఎసెంబ్లీలో వీరికి majority లేకపోయినందున గవర్నరు పరిపాలన వస్తుందని గుర్తించాలి. కాబట్టి అటువంటి అవకాశము యివ్వవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ గవర్నరు పరిపాలనవస్తే, యిప్పుడు ప్రభుత్వము చేయాలనేమార్పు, వారి చేతులలోనుంచే రానివ్వండి. ఇప్పుడే యీామార్పుకుయింతఅవసరమేమున్నది? కమ్యూనిస్టులకు ప్రజాస్వామికమునందు నమ్మకములేదని మాట్లాడము చాలా తేలికే. మంత్రి తిమ్మారెడ్డిగారు కమ్యూనిస్టులకుప్రజాస్వామికమునందునమ్మకములేదని వాదించారు. 1952వసంవత్సరంలో వుమ్మడి మద్రాసురాష్ట్రములో శ్రీతిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ వయోజన వోటింగుద్వారా యెన్నికలు సాధ్యమేనని, 1954లో, యీానాడు అవినీతి పెరిగినదని అంటారా? అవినీతిలేని డిపార్టుమెంటు ఒక్కటి చూపండి? వాటిని రద్దుచేస్తారా? ఆనాడు ఆవిధంగా చెప్పారు. జిల్లాబోర్డులను రద్దుచేయడం అంటే, ఎవరూకూడా వూర్కేనే నామినల్‌గా రద్దుచేయడంలేదు. ప్రజలు ప్రజాస్వామికము కావాలంటున్నారు. కాబట్టి, ఏదోరూపంలో ఒక రకమైనబిల్లు తీసుకొచ్చి ఎన్నికలు జరపాలంటూారు. మేము ప్రభుత్వంవారు తెచ్చేబిల్లును వ్యతిరేకిస్తున్నామంటే, ప్రభుత్వం తెచ్చేబిల్లును ప్రజలముందుపెట్టి, ప్రజలచేత భిన్నాభిప్రాయము చేయించుకోమంటున్నాను. అంతే యీా జిల్లాబోర్డులను రద్దుచేసే

బిల్లు ప్రజలు కోరడములేదు. ప్రజల్లో ప్రకాశము ప్రకాశమే ప్రజలు అని చెప్పేవారు యీనాడు ఆయన ప్రజలముందు వెళ్లలేక పోతున్నారు. ప్రజాస్వామికమునందు నమ్మకమువున్న వారందరు యీ బిల్లును వ్యతిరేకించమని చెబుతున్నాను. యీ బిల్లులో కాలపరిమితి ఒక సంవత్సరము అనివుంది. ప్రగడకోటయ్యగారు వారి సవరణ తీర్మానములలో ఆరు నెలల కాలపరిమితి కావాలన్నారు. కాని మూడు నెలల కాలపరిమితిలో elections జరపటానికి సరిపోతుందని మంత్రి తిమ్మారెడ్డిగారికి తెలుసు. కాని ప్రగడకోటయ్య మొదలైన వారు తెలుసుకోవలసింది ఏమిటంటే, యీనాడు గవర్నమెంటు వుద్దేశ్యములో జిల్లాబోర్డులను రద్దుచేయాలని, తిరిగి ఎన్నికలు పెట్టాలనికాదు. ఈబిల్లు మూలంగా ఏదోవిధంగా టైము వుచ్చుకుంటూ కొంత కాలముపాటు యీ Special Officers వల్ల పరిపాలన కొనసాగించాలని ప్రభుత్వము చూస్తున్నది. మునిసిపాలిటీలు మాత్రం సక్రమంగా పనిచేస్తున్నవా? రోడ్లు సీటివనర్లు ఏర్పాటుచేయడానికైనా బిల్లును తీసుకొని రావడములేదు. పంచాయితీ బోర్డులుకూడా యీనాడు అప్పుతీసుకొంటున్నవి. అందువల్ల వాటినిగూడా రద్దుచేస్తారా ప్రభుత్వము విశ్వాసరాహిత్య తీర్మానానికి దోహదము యివ్వకుండా వుండాలంటే, ఈబిల్లును వుపసంహరించుకోకపోతే, ప్రభుత్వము విశ్వాసరాహిత్యతీర్మానాన్ని ఎదుర్కోవలసివుంటుంది. ప్రజలలో అనైక్యతపోయి, ఐక్యతఏర్పరచటానికి, జిల్లాబోర్డులను రక్షించటానికి అన్నిపార్టీలలోవున్న వారు కూడా కలిసి యీ బిల్లును ఓడించాలని చెబుతూ యింతటితో విరమిస్తున్నాను.

Sri V. Sri Krishna:—Point of information, Sir. ఈవయోజన వోటింగును రద్దుచేసే అభిప్రాయము యేమీ లేదని ముఖ్యమంత్రి గారు యిప్పుడే చెప్పారు. దానిమీద చాలా వాదోపవాదాలుజరిగాయి. ఇప్పుడు జిల్లాబోర్డులను రద్దుచేసేతీర్మానము పెడుతూ, direct elections వద్దంటూ, ఒకమూల ఎన్నికలుపెటుతూ indirect elections పెట్టే సూచనలు తెలుపుతూంటే, చేతులుయెత్తే పద్ధతి గ్రామాలలో పెడుతున్నారుగదా దీనికి అర్థంఏమిటి? మనిషికి, అయిదుఓట్లుయిస్తే మాత్రం ఉపయోగించే అవకాశం కలిగించనపుడు ప్రయోజనంఏమిటి? ఈవిధంగా పంచాయితీరాజ్యము నెలకొల్పుతామంటే నమ్మడం ఎట్లు? దీనిని ముఖ్యమంత్రిగారు స్పష్టంచేయవలెనని కోరుతున్నాను.

The Hon. Sri T. Prakasam:—స్పష్టంచేయవలసినది యేమీా లేదు. చేతులుయెత్తి వోటుచేసే విధానము రద్దుచేయాలనే నావుద్దేశ్యము. Government వుద్దేశ్యముకూడా. ఇందులో ఎవరివుద్దేశాలతోను పనిలేదు. బహిరంగ ఎలెక్షను పద్ధతి రద్దుచేయమని ప్రజలు చెబుతున్నారనిన్నీ, నిజంగా ప్రజలతరఫున ప్రజాస్వామిక పక్షమువారైన మీారు చెబుతున్నారు గనుక, దానికి మీారు ఉపకారము చేసేవారు అయితే, మీాలోచాలమంది దీర్ఘంగా ఆలోచించాలి. నేను మాట్లాడేటప్పుడు ఆసందర్భములో కొన్నివిషయాలు చెప్పదలచుకున్నాను.

Sri Pillalamarri Venkateswarlu:— లేదు, లేదు, మేము అందుకు సంతోషంగానే వున్నాము.

Sri Pragada Kotiah:—On a point information, అధ్యక్షా! శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లుగారు మాట్లేడేటప్పుడు నేను ఆరుమాసాలు అనంతరం ఎన్నికలు జరపాలని చెప్పినట్లుగా చెప్పారు. అట్లుకాదు. నేను చెప్పినమాటలు ఏమిటంటే, ఈ డిస్ట్రిక్టుబోర్డుల స్థానములో యితర ప్రజాసంస్థలు స్థాపించాలని ప్రభుత్వంవారు అనుకొంటున్నారు గనుక అందుకుగాను ఒకబిల్లు తీసుకొనిరావటానికి ప్రభుత్వానికి ఆరుమాసాలు చాలునని చెప్పాను.

[At this stage Mr. Speaker resumed the chair.]

Sri R. Siddanna Gowd :—అధ్యక్షా, ఈజిల్లాబోర్డుబిల్లు విషయములో amendment ను తెచ్చిపెట్టిన, ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడనైన నేను మాట్లాడటానికి అయిదునిమిషములు టైము కావాలని కోరుతున్నాను

Mr. Speaker :—"Yes".

Sri R. Siddanna Gowd :—అధ్యక్షా, ఈబిల్లులో Statement of objects and reasons లో కనబరచిన "It is not possible to arrange for the reconstitution of the district boards on the basis of the universal adult suffrage" ను గురించి నా కమ్యూనిస్టు మిత్రుడు చాలా పెద్దదిగాచేసి చెప్పాడు. అది ముఖ్యంగా clerical error గాని మరొకటికాదు. Printers devil గా చెపుతూ ఇటువంటి absurd statement కు గవర్నమెంటువారు పార్టీగా ఉంటారని నేను కలలోకూడా అనుకోలేదు. ఇటువంటి అర్థముయిచ్చే పద్ధతికి గవర్నమెంటువారు ప్రజాస్వామికము అనే principles కు పార్టీగా వుండి

యిటువంటిదానికి వారు గురిఅవుతారని నేను కలలోగూడా అనుకో లేదు.

తరువాత కాంగ్రెసుపార్టీ సెక్రటరీగా వున్న శ్రీ లక్ష్మణదాసుగారు మాట్లాడుతూ పార్టీలయొక్క సహకారాన్ని, సానుభూతిని అర్థించారు. ఇది అంతయు one way traffic అనేనా అని వారిని ప్రశ్నిస్తున్నాను. దానికి వారుకూడా "give and take policy" అంటే ఇచ్చి పుచ్చుకునే పద్ధతులు అవలంబించవద్దా ? వారు అటువంటి వాతావరణాన్ని కలిగించారా ? ఈ opposition పార్టీవారు ఆరునెలలు మాత్రములోనైనను యీ జిల్లాబోర్డుల బిల్లును సాధించవలసిందిగా సవరణ తెచ్చినప్పటికి, దానికిగూడా ఒప్పుకోకుండా ఒక సంవత్సరము కాలము కావాలని కోరుతూ, కలెక్టర్ల యాజమాన్యముక్రింద యీ జిల్లాబోర్డుల పరిపాలన సాగించాలనే పద్ధతికి తోడ్పడమనేదానిలో అర్థములేదు. అది సహకారమా ? ఆరునెలలు అవసరములేదని నా అభిప్రాయము ఒకవేళ జిల్లాబోర్డులవల్ల అంతా వ్యయమేనని తలచినట్లైతే, వాటి స్థానాలలో తాలూకాబోర్డులు నియమించాలని తలచినను, Divisional Boards ను నిర్మించాలని తలచినను, లేకపోతే పంచాయితీబోర్డులు విరివిగా నెలకొల్ప దలచినను, వేటికైనను ఆరుమాసాలకన్న వ్యవధి అక్కరలేదని నా అభిప్రాయం. ఇదివరలో తాలూకా బోర్డులు ఉండినవి. రెండు, మూడు తాలూకాబోర్డులు ఒకటిగా చేర్చి పరిపాలించబడ్డవి. వాటిని తీసుకొని మరల అమలులో పెట్టడమంటే అవన్నీ ఆరునెలలలో నిర్మించవచ్చును. డాక్టరు సుబ్బరాయన్ వున్నప్పుడు తాలూకాబోర్డులను నిర్మించియున్నారు. ఇప్పుడు అట్లా చేయదలస్తే వీటికి ఒక Act తీసుకొనివచ్చి ఆచరణలో పెట్టటానికి కష్టపడనవసరములేదు. పంచాయితీ బోర్డులు నెలకొల్పదలచారంటే ఆరుమాసాలలో అవన్నియు నెలకొల్పటానికి ఏకష్టము వుండదు. నామిత్రుడు లక్ష్మణదాసు ఈ సహాయాన్ని పొందరాదా అని నా అభిప్రాయము.

ఇక రెండవ విషయంగురించి ఆలోచిస్తే మన opposition పార్టీవారు యీ జిల్లాబోర్డుల పరిపాలన కలెక్టర్ల చేతులలో పెట్టడము సమంజసము కాదని చెబుతున్నారు. ఈ జిల్లాబోర్డులు Statutory Boards కాబట్టి అక్కడ Personal Assistant వున్నప్పుడు, అది అంతా కరువుకు దోవతీస్తుంది. కాబట్టి వారికి తోడ్పాటుగా జిల్లాలోని ఎసంబ్లీమెంబర్లను

[Sri R. Siddanna Gowd] [24th February 1954

Parliament membersను గూడాకలిపి సంపూర్ణంగా ఒక committee ని ఏర్పాటుచేయమనే ఒక modest సలహా గవర్నమెంటువారికి యిస్తే అది వారు ఒప్పుకుంటున్నారా ? మన Local Administration మంత్రి గారుగాని, ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారుగాని ఒప్పుకున్నారా? గవర్నమెంటువారు అవలంబించే విధానము one way traffic అనే policy కి దోహదమిస్తున్నదా? లేదా? చెప్పండి.

రూల్సునుగురించి ఎన్నోమాట్లాడవచ్చును Opposition పార్టీవారు సూచిస్తున్న ఆరు నెలలగడువుకు అంగీకరిస్తే అంతవరకు జిల్లాబోర్డులపరిపాలన కలెక్టర్ల యాజమాన్యాననడుపుట మాకుఅందరికీ సంతోషమే. కాని కలెక్టర్లకు సహాయముగా జిల్లాలో వున్న M. Ps. తో నున్నూ, M. L. As తో నున్నూ ఒక సలహాసంఘము ఏర్పాటుచేస్తే బాగుంటుంది. జిల్లాబోర్డు పరిపాలన విషయములో కమ్యూనిస్టు మిత్రులు సలహాలపైన, సలహాలు యిస్తూ వ్యవహరిస్తున్నారు నిజంగా జిల్లాలలో చేయవలసిన పనులు చాలావున్నవి. డాక్టరు సుబ్బరాయన్, బొబ్బిలిరాజాగార్లు మంత్రులుగా వున్న సమయములోనే జిల్లాబోర్డులు, తాలూకాబోర్డులు, పంచాయితీ బోర్డులువుంటూ వచ్చినవి. అప్పుడే యీ డివిజనల్ బోర్డులుగూడా ఏర్పాటు చేయటానికి ప్రయత్నించారు. అవి ఆకాలములోనే ఏర్పాటు చేయబడి వుండవలసింది. అటువంటివి ఉండకపోతే ఎప్పుడో యివన్ని abolish చేసివుండేవారు. అవి abolish కాకుండా వున్నందువల్లనే యిప్పటివరకు యీ జిల్లాబోర్డులు అమలులో వుంటూవున్నవి. జిల్లా బోర్డులలో పనులుచేయటానికి లక్ష్యము లేకుండావున్నది. Eelementary schools, hospitals ఎక్కువగా లేవు. అవన్ని ప్రజలకు కావలసినవన్ని ఏర్పాటు చేయటానికి సామర్థ్యముకూడా లేదు. నాలుగు మాసాలవరకు హాస్పిటల్సులో డాక్టర్లు లేకుండా ఎప్పుడూవుండలేదు. కాబట్టి జిల్లా బోర్డులు శీఘ్రముగా ఎత్తివేస్తే బాగుంటుంది అంటున్నారు. అవి ఎత్తివేస్తే, యింక ఏమివుండాలి ? ఆకాలంలో రెండు, మూడు తాలూకా బోర్డులుచేర్చి ఒక తాలూకా బోర్డుగాచేసి పరిపాలించారు. ఎక్కువగా ఆర్థిక దుస్థితివల్ల యీతాలూకా బోర్డులను తీసివేశారు.

ఒక ఆంధ్రప్రభుత్వంవారేకాదు, మద్రాసు ప్రభుత్వంవారు జిల్లాబోర్డులు [illegible]గూడా ఎత్తివేసి, తాలూకాబోర్డులనుగాని, స్థానికస్థాయిలలో వివిధసంస్థలను [illegible] ఏర్పాటుచేస్తున్నారు. అట్లాగేమైసూరు స్టేటులో [illegible]

జిల్లాబోర్డులు ఎత్తివేసి Special Officersకు, Deputy commissioners, కు, కలెక్టర్లుకు అధికారము యిచ్చారు. వాళ్లుకూడా తాలూకా బోర్డులుకాని మరేయితర సంస్థలుకాని జిల్లాబోర్డుల స్థానేఏర్పాటుచేయాలనిఅనుకుంటున్నారు, స్వార్థముతో, వేరే దురుద్దేశ్యముతో ఈ జిల్లా బోర్డులు ఎత్తివేస్తున్నారని. యీ వయోజన వోటింగుపైన నమ్మకము లేదని అభిప్రాయ పడుతున్నారని, ఆంధ్ర ప్రభుత్వంవారిని నిందకు గురిచేయుడము అంతసమంజసము కాదు. తాలూకాబోర్డులు అయినా వుంచండి లేకపోతే రెండేసి తాలూకాలకు ఒక బోర్డునైనా చెయ్యండి. లేక రెండుబోర్డులను ఒకటిగానైన చెయ్యండి. అప్పుడు పరిపాలన సమర్థనీయంగా వుంటుంది. ఎవరు తప్పుపట్టటానికి సాధ్యముకాదు. జిల్లాబోర్డుల నుంచి elementary Schools ను తీసివేసి provincialise చేసి, తాలూకాబోర్డుల క్రింద చేర్చవచ్చును. గవర్నమెంటువారు పంచాయితీల కన్నిటికి Federation of Panchayats అని ఒకటి ఏర్పాటు చేయవచ్చును. సుమారు 20, 30 తాలూకాలలో వున్న పంచాయితీలకు ఒక Federation ఏర్పాటుచేసి, అధికారులు, direct or indirect elections ఎర్పాటుచేయవచ్చును. ఈ Federations కు జిల్లాలోవున్న M. Ps., M. L. As. ను, యీపంచాయితీల తరఫువచ్చే ప్రతినిధులను జిల్లాలోవున్న వైద్య, విద్య సంస్థలమీద అజ్మాయిషి అధికారాలు యివ్వవచ్చును. లేదా రెవిన్యూ ఉద్యోగస్థులకు యీ అధికారాలు యిచ్చినట్లైతే కలెక్టరు వారిసహాయముతో Executive Officers కు అయినా అధికారాలు యివ్వమని అంటున్నాను. జిల్లాబోర్డుల పరిపాలన చాలాఅధ్వాన్న స్థితిలోవున్నవి. కాబట్టి అవి శీఘ్రముగా ఎత్తివేసి, వీటిస్థానాలలో తాలూకాబోర్డులను నెలకొల్పవచ్చు. కాబట్టి "ఆరుమాసాల వరకు" అనే amendment ను బలపరుస్తూ యింతటితో ముగిస్తున్నాను.

The Hon. Sri T. Prakasam :—Sir, కేవలం నేను కొన్ని మాటలు చెప్పవలసినవి వున్నాయి. తిమ్మారెడ్డిగారు యీ Bill పై జవాబుచెప్పేలోగా, కొన్ని సంగతులు యిక్కడవుండే సభ్యులకు అందరికీ చెప్పడం అవసరమనితోచి నేను నిలుచున్నాను. చాలా వేడి, బయటవుండే వేడికాదు లోపలవుండే వేడికూడా చాలా ఎక్కువగా పనిచేసేటట్లుగా తీవ్రంగా మాట్లాడారు. ఆ మాట్లాడడంలో కూడ, మీరు (అధ్యక్షులు) లేరు. యిక్కడ, మీ స్థానే కూర్చున్న

[The Hon. Sri T. Prakasam] [24th February 1954

వారు కొందరున్నారు. ఏ సంగతిని విస్తారంగా మాట్లాడకూడదో, ఆ విషయం మాట్లాడేటప్పుడు నేను లేచి, యిక్కడ మీ సమక్షములో ఒక statement చేసిన తరువాత, మరల అదే మాట్లాడుతూవుంటే, దానిని గురించి ఆటంకపరచవలసి వచ్చింది. ఆటంకపరచినందుకు నన్ను మీరు క్షమించవలెను. ఇక్కడకూర్చున్న వారందరికీ నచ్చచెప్పి యేదోవిధంగా పనిచేసుకొని బయటపడదామనే వుద్దేశ్యముతో పని చేస్తున్నాముకాని, మరొక వుద్దేశ్యముతో కాదు. ఇప్పుడు District Boards విషయమై చాలమంది మాట్లాడారు. ఒకవైపున వాటికి తాలూకాబోర్డులు పెట్టకూడదు, అవి వుండవలసివుంటుందని చెప్పి వాదించే section ఒకటివుంది. వారు వాదించారు. దానికి వ్యతిరేకంగా జిల్లాబోర్డులు పోవలసినదేకాని వుండకూడదనే వాదనకూడ స్నేహితులు చేశారు. ఇప్పుడు District Boards విషయమై చాలకాలం నుంచికూడ అందరికీ తెలిసివున్న వ్యవహారము. మీకందరికీ తెలియక పోవచ్చునుగాని, నాకు చాలకాలంనుంచి తెలుసు. ఈవేళ శంకరరెడ్డి గారు యిక్కడ లేచి, జిల్లాబోర్డుల విషయము ఏదో సమర్థించడానికి మాట్లాడారు వారు. ఈవూరులో కొన్నిసంవత్సరాల క్రిందట జిల్లా బోర్డు యెన్నికలు జరిగాయి ఆరోజులలో నేను రాష్ట్ర కాంగ్రెసు కమిటీతరఫున President గా వున్నాను. శంకరరెడ్డి గారు ఈ జిల్లా బోర్డుకు Presidentship కు candidate గా నిలుచున్నారు. ఆ జిల్లాబోర్డు election time లో నేను యిక్కడకు వచ్చి అందరు మెంబర్లను కలుసుకొని, అందరమూకలసి, సుంకేశలపోయాము. యీవచ్చినంది మెంబర్లు పోయికూర్చుని, తలుపులు వేసుకొని, మాట్లాడుకొన్నాం. అసలు మెంబర్లనే ఎత్తుకుపోతారనే భయంతో, ఆశ్వంకేశల పోయి అక్కడకూర్చుని, పనిచేసుకొని వచ్చాము. శ్వంకేశల పోయిమేమందరం కూర్చుని, మాట్లాడుకొని, మెంబర్ల అంతా యేస్థితికి వచ్చామో, అదంతాజరిగి యిప్పటికప్పుడే 16 సంవత్సరాలైంది.

16 ఏళ్లయినతరువాత ఈదేశం మళ్లీ ఆస్థితి లోకివచ్చింది. చాలా చిక్కు దశలోకి వచ్చాము. ఈ జిల్లా బోర్డుల విషయమై చాలామంది మిత్రులు techinical గా Law point గా పట్టుకొని వాదిస్తున్నారు. Law point లాగా మాట్లాడితే నాకూ

చాలా సంతోషం. Law points గా నామిత్రులు దీనిపై వాదిస్తున్నారంటే నేను Law లో పుట్టిపెరిగాను కాబట్టి నాకు చాలా సంతోషంగా ఉన్నది. నేనుదాన్ని వదిలినా, నన్ను అది ఈపరిస్థితిలో కూడా ఇంకా వదలిపెట్టలేదు. అపుడు అంత మందిసభ్యులు ఒప్పుకోగా నిర్దుష్టంగా ఒక సభ్యుడు ఒకమాట చెప్పాడు. ఏమని అన్నాడు అంటే "మేము అందరం శంకరరెడ్డిగారిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నాము. నన్ను మాత్రం Vice-president గా చేయాలి" అని చెప్పిన తరువాత ఇంకొక ముఖ్యమైన మాటచెప్పాడు. అదేమిటంటే. "నేను Vice-president గా ఉండగా నాకుచాలా నష్టంవచ్చింది. మళ్ళీ మీరుకనుక నాకు Vice-president యిస్తే నేనుమరల ఆ నష్టాన్ని తీర్చుకోగలను. మీరు అంతా శంకరరెడ్డిగారిని President గా ఎన్నుకోనడానికి ఒప్పుకొన్నారు. నాకుమాత్రం Vice-president-ship యివ్వండి" అన్నాడు. అంటే 16 ఏళ్ళక్రితం ఈజిల్లాబోర్డుల విషయం ఆస్థితిలో ఉన్నదన్నమాట. ఇపుడు మనజిల్లాబోర్డులు ఆర్థికంగా చాలా నష్టపడిఉన్నాయి. ఇపుడుకూడా జిల్లాబోర్డులకు 16 ఏళ్ళ క్రితంఉన్న గతేపట్టి, అదేస్థితిలోఉన్నాయి. 16 ఏళ్ళనుంచి కొద్ది ఇంచుమించు ఇప్పటికికూడా ఒకేస్థితిలో జిల్లాబోర్డులు ఉన్నాయి. ఇపుడు మీరంతా జిల్లాబోర్డులకు క్రొత్తగాఎన్నికలు పెట్టాలి అంటున్నారు. జిల్లాబోర్డులు ఈ విధంగా అవకతవకస్థితిలో, ఆర్థికంగా చాలా దివాలాస్థితిలో ఉన్నాయి. ఇటువంటిపరిస్థితిలో జిల్లాబోర్డులఎన్నికలుపెట్టడం ప్రభుత్వానికిఅసలేడబ్బులేనపుడు ఏర్పాటు చేయడానికి వీలుండదు. జిల్లాబోర్డులు ఇంకమీదటకూడా ఇలాగేవుంటాయి. అందుచేత వాటి నిర్వహణ భారం మరింత హెచ్చయిపోయి ప్రభుత్వానికి యింకా ఎక్కువ ఖర్చవుతుంది. అంతేకాని వేరే యేమి ఉపయోగము ఉండదు. జిల్లా బోర్డులలో వచ్చే ఆదాయంకంటె ఖర్చులెక్కువగా ఉంటున్నాయి. అందుచేత జిల్లాబోర్డుల వల్ల ప్రభుత్వానికి చాల నష్టంవస్తుంది. మీరంతాఎన్నికలు పెట్టవలయుననే అంటున్నారు. అలాఅని అడుగుతున్నా దానిని తృణీకరిస్తున్నాము అనుకోనవద్దు. అసలు ఏదైనాపనిచేస్తే దానిని సవ్యంగాచేసి దానిని అందరికీ అనుకూలంగా చేయాలి. ఈ జిల్లాబోర్డు ఎన్నికలు వాయిదా వేయడంవల్ల, జిల్లాబోర్డులను రద్దుచేయడంవల్ల, ప్రజలుకు ఏమాత్రం కష్టంరాదు. రాకుండానే చూస్తాము. జిల్లాబోర్డు ఎలెక్షన్లు

ఏ యే జిల్లాలో ఎలాజరిగాయో నాకు అన్నీ తెలుసును. క్రితంసారి జిల్లాబోర్డు elections పశ్చిమగోదావరి జిల్లాలో జరిగినపుడు మేము అందరం ఆశ్చర్యపడ్డాం. నాకుఅన్ని జిల్లాబోర్డులసంగతి, అన్నిజిల్లా బోర్డుల ఎలెక్షనులు తెలుసు. ఇప్పుడు వెంకటేశ్వర్లుగారు, నాగిరెడ్డిగారు, జిల్లా బోర్డుల ఎలెక్షన్‌లు ఎందుకుతీసేశారు అనిఅడుగుతూ, ఎన్నికలుజరగాలి, జిల్లాబోర్డులుండాలి అనిఉపన్యాసాలు చెప్తున్నారు. ఆలాగేఇంకొకరులేచి జిల్లాబోర్డులు అసలే వుండకూడదని అంటున్నారు. సిద్ధన్నగౌడుగారు జిల్లా బోర్డులు ఉండకూడదని స్పష్టంగాచెప్పేశారు. జిల్లాబోర్డులుఉండి ప్రజలకు ఉపయోగపడవని నాకు ఏమీ అనుమానం, సందేహం లేదనికూడా చెప్పాడు. కాని ఈవెంకటేశ్వర్లు, నాగిరెడ్డిగార్లు జిల్లాబోర్డులుపోకూడదు, ఎన్నికలు కావాలి, అవి వుంటేనే కాని ప్రజలకు సౌకర్యములు కలుగవని అంటున్నారు. వారికి ఈజిల్లాబోర్డులమీద ప్రేమ ఎప్పుడునుంచి వచ్చింది. ఎప్పుడునుంచి వచ్చిందో నాకు తెలియదు. ఎలావచ్చిందో కూడా తెలియదు. మన ఆంధ్రరాష్ట్రం మొత్తంలో 11 జిల్లాబోర్డులు అన్నీకూడా మనకు అందరకు తెలిసినవే. కాని వీళ్ళకు జిల్లాబోర్డులపైన మాకులేని ప్రేమ ఏలాపుట్టుక వచ్చింది?

Sri T. Nagi Reddi :— మీకు వాటిపై ప్రేమ ఎపుడుపోయిందో అప్పటినుంచి మాకువాటిమీద ప్రేమవచ్చిందండి.

The Hon. Sri T. Prakasam :—మాటకుమాట చెప్పడంలో credit వీళ్ళకే యిచ్చేశాను. ప్రతివిషయంలోను వీళ్ళుమాత్రం మాటకు మాట చెప్తారు. వాళ్ళమాటే పైననుండాలని, వాళ్ళమాటే ఆఖరుకు మిగలాలని, వాళ్ళమాటే final అని అసలు సిద్ధన్నగౌడు అన్నాడు. అతను అందరిమాటకన్న అతనిమాటే రైటనీ, అదే final అని అంటూ ఉంటాడు. అసలు ఈ Communist లు వారికి అధికారం ఉన్నాసరే లేకపోయినాసరే వారు మాత్రం వాళ్ళమాట ప్రకారమే అంతాజరగాలి అంటారు. వాళ్ళకు అధికారం ఉన్నాసరే, లేకపోయినాసరే. అక్కడ స్పీకర్ ఉన్నాసరే, లేకపోయినాసరే, ఇది Assembly అయినాసరే, కాకపోయినాసరే వాళ్ళు చెప్పినప్రకారం, వాళ్ళ ఇష్ట ప్రకారం జరగాలి, అంతా ఆలాగేనడుచుకోవాలంటారు. వాళ్ళ మాటప్రకారం నడుచుకుంటామయ్యా, నడుచుకుంటే బాగానే ఉంటుందనుకుందాం, అయితే

కథ జరగకూడదాఅని వాళ్ళకు అధికారంలేదు. వాళ్ళకు అధికారం ఇచ్చేస్తాం. మేము ఇచ్చినంత మాత్రాన అది కూడదరవద్దు, అసలుకథనడవద్దూ! నేను ఒప్పుకున్నంత మాత్రాన మీకు అధికారంరాదు. ఇప్పుడు కథ నడవదు అనేస్థితిలోనికి వచ్చాము. మనము జిల్లాబోర్డుల విషయంలో అవి లేకుండువల్ల ప్రజలు చాలా కష్టపడు తున్నారని మనవిచేస్తూన్నారు. Local Boards పరిపాలనతో ప్రజలు కష్టపడుతున్నారు. ఎందుకంటే ఇదివరకు, అపుడేదో వాటి విషయంలో ఏదో జరిగిందని అదే ఇప్పటి వరకు కూడా మన గొంతుమీద కూర్చుంటోంది. అందువల్ల ఈ స్థానిక సంస్థలయిన జిల్లాబోర్డులయొక్క నిర్వహణ చాలా లోపభూయిష్టంగాను, ప్రజలకు చాలా యిబ్బందిగాను మాత్రమే ఉన్నది. అందుచేతనే ఈ జిల్లాబోర్డులను తీసివేసి ప్రజలకు ఉపయోగపడే టటువంటి పరిపాలనకు ఏర్పాట్లు చేస్తే బాగుగాఉంటుందని ఆలోచించి ఒక ప్రతిపాదన తీసుకు రావడం జరిగింది. దానికి మీరంతా, కాంగ్రెస్‌పార్టీ ఏదోకుతంత్రం చేస్తోందని, ఎన్నికలంటే భయంవల్ల ఎన్నికలను రద్దు చేయడం జరిగిందని జిల్లాబోర్డులలో ఇకమీదట కాంగ్రెస్‌పార్టీకి ఏ మాత్రం లాభంఉండదని జిల్లాబోర్డులను రద్దు చేస్తున్నారని చెప్తున్నారు.

కాంగ్రెస్ పార్టీకిమాంత్రం ఇష్టంలేదని ఫీటిని ఎత్తిపారేయటానికి ప్రయత్నిస్తున్నారని, మీరందరు arguments చేస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీ జిల్లాబోర్డులలో నెగ్గలేదని, ఎలక్షన్‌లను రద్దుచేయుడంగాని, జిల్లాబోర్డులను ఎత్తిపారేయటంగాని జరగడంలేదు. అసలు అన్నిజిల్లాబోర్డులలో కొద్ది ఇంచుమించుగా Members అంతా కాంగ్రెస్‌వారే, President లు అంతాకాంగ్రెస్ వారే ఉంటున్నారు. ఇదివరకేమో కాంగ్రెస్‌వాళ్లే జిల్లాబోర్డుల పరిపాలన చేస్తున్నారు. అందుచేత జిల్లాబోర్డులను రద్దుచెయ్యాలి, ప్రజలకు చాలాఅన్యాయము జరుగుతున్నాయని కమ్యూనిష్టులు ఇదివరలో అంటూవచ్చారు. కాని ఇపుడు ఈరోజున కాంగ్రెస్ వారు ఎత్తేస్తున్నారని చెప్పి జిల్లాబోర్డులను ఉంచాలి, అపుడు కాని స్థానిక స్వపరిపాలనఅనేది సక్రమంగా ఉండదు అని వాదిస్తున్నారు. అంటేవీరు కాంగ్రెస్‌వారు ఏది చేయదలుచుకుంటే దానికి వ్యతిరేకించుతారు. కాంగ్రెస్‌వారితో తగవులాడడమే కమ్యూనిష్టులకు ముఖ్యం గాఉన్నట్లునాకు కనపడుతోంది నాకు కాంగ్రెస్‌పార్టీ గురించి తెలుసు, కమూనిష్టుల గురించి తెలుసు. మొదట కాంగ్రెస్ పార్టిలో ఉన్నపుడు వాళ్లతో దెబ్బలాడి, ఎదిరించి రాగల్గిన వాడిని నేను.

[The Hon. Sri T. Prakasam] [24th February 1954

తరువాత U. D. F. కు నాయకుడ్నిగా ఉన్నపుడు కమ్యూనిష్టులతో కలిశాను. తరువాతల్లో తత్వములు, policy నాకు నచ్చక, పడక నేను బయటికి వచ్చేశాను. నేను యిపుడు కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిష్టుపార్టీలమధ్యన ఉండిమీరు వాదోప వాదాలు తీవ్రంగాచేస్తుంటే చూస్తూ కూర్చుంటునాను. వాళ్లుచేసిన పనులను వీళ్లు, వీళ్లుచేసిన పనులను వాళ్లు ఒకళ్ళ నొకళ్లు ఖండించు కుంటూఉన్నారు. ఇవన్నినేను చూస్తూ కూర్చుంటున్నాను, కాంగ్రెస్ వాళ్ళతో కలిసిపనిచేసే hope నాకుపోయింది బయటకువచ్చేశాను. తరువాత U. D. F. నిర్మాణం జరిగినపుడు కమ్యూనిష్టులతో కలిసి దానికినాయకత్వం వహించాను. అపుడుకమ్యూనిష్టులతో కలిసిపనిచేయడంకష్టమైంది. సాధ్యమైనంతవరకువాళ్ళకు తెలియచెప్పాలని చూచా. అంతకీ ఏమీనాకు వాళ్ళతో సరిపడలేదు. అపుడు బైటికి వచ్చేశాను. వాళ్లసంగతినాకు బాగా తెలుసు. వాళ్లు ఈ విషయములో యీవిధంగా చేస్తారని నాకు తెలుసు. వాళ్లు అపుడు రాజగోపాలాచారి యిలాచెప్పాడు అని, రాజగోపాలాచారి speech చదివి, తిమ్మారెడ్డి యిలాచెప్పాడని తిమ్మారెడ్డి speech చదివి, ఇంకొక speech చదివి అందరి speech లూ చదువుతున్నారు. వారు మాట్లాడడానికి ఏమీ వేరే point లు లేక అందరి speech లు చదువుతుంటారు. అంతేగాని వారి speeches చదవడంవల్ల ఏవిధంగానూ వీరికి ఉపయోగం ఉండదు. రాజగోపాలాచారినాకుస్నేహితుడే అతనిసంగతి మీరునాకు చెప్పనక్కర లేదు. చాలా తెలివైనవాడే, నేనూ ఒప్పుకుంటాను నాకు అతను బాగా స్నేహితుడు.

అటువంటి రాజగోపాలాచారితోటి మీరుపనిచేసుకొనివచ్చి చాలా తెలివితేటలు సంపాదించారు. ప్రవీణులు అయిపోయారు. రాజగోపాలాచారిని కూడ మించిపోయేట్లు చేశారు. రాజగోపాలాచారి పెట్టినటువంటి ఆర్డినెన్సును గురించి మాట్లాడానికి నేనుకూడా తంజావూరు వెళ్లాను, ఈ కమ్యూనిష్టులు అంతాకూడా మాట్లాడుకొని ఒప్పుకొని పనిచేసుకొచ్చారు. దీనిలో రైతు అనేవాడికి ఇంతఇష్టం అని, వ్రాసుకొనిక్కి వచ్చారు. నేను ఇలాకాదు అలాచేయాలని చెప్పాను. అందుచేత ఇక్కడ రాజగోపాలాచారిని quote చేయకండి. వార్ని ఎంతవరకు quote చేయవలసి ఉందో అంతవరకు చేశారు. మేము ఎంతవరకు spare చేయాలో అంతవరకూ చేశాం.

24th February 1954] [The Hon. Sri T. Prakasam]

మాననీయుడు పొట్టి శ్రీరాములు మరణంవల్ల మనకు ఈ రాష్ట్రం వచ్చింది. అతని బొమ్మను అక్కడపెట్టి అతన్ని దేవుడుగా భావిస్తున్నాం. జిల్లాబోర్డుల విషయంలో సిద్ధన్నగౌడుకంటె ఎక్కువగా చెప్పగలిగినవాడు లేడు. అతను ఇక్కడకూడా డిక్టేటరులాగ ఉండాలని మాట్లాడాడు. అయితే సిద్ధన్నగౌడు చెప్పినవిధంగా జిల్లాబోర్డులను నశింపచేస్తాం అనుకుంటే, అలా నశింపచేసి ఏమిచేయాలని అనుకుంటున్నారో మీలో ఒక్కరూకూడా ఆలోచించడంలేదు. కాంగ్రెసువారు నేరాలు చేస్తున్నారని అంటే, అందరూ చేశారు నేరాలు. కాంగ్రెసు వారు ఇప్పుడు ఆ నేరాలను సరిచేసుకున్నారు. మీరు చెప్పేదిఅంతా ఆలోచించుకొని ప్రజలకు సౌకర్యాలు చేయడానికి ఎంతవరకు వీలు అవుతుందో అది మేముః ఆలోచించి చేస్తున్నాం. కాని మీరు ప్రతి దానికి సెన్సర్ మోషన్ను అవీ తెస్తున్నారు. అసలు మేము ఇక్కడ ఉండకూడదని మీకు ఉంది. అది నాకు తెలుసు. కాని. ఆ పనిచేయడం మీకు సాధ్యంకాకుండా ఉంది. అది మీకు సాధ్యంకాదు కూడా. ఇన్ని ఏళ్ళయినప్పటికి ఇలాంటి తప్పులు చేస్తే ప్రజల ముందు ఉండేవాళ్ళం కాదు. జిల్లాబోర్డులవల్ల లాభం వస్తుందంటే నేను చెప్పేది వినండి. ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ అనేదాన్ని 3 ఏళ్ళు పనిచేసి మనం తెచ్చుకున్నాం. దానికి మీరు మేముకూడా బద్ధులమై ఉన్నాం. ఆచట్టం చెప్పేదేమంటే స్థానిక స్వపరిపాలన. ఈ కాన్‌స్టిట్యూషన్ వ్రాయడంలో డాక్టరు అంబేద్కర్‌కూడా ఉన్నాడు. రెండురోజులు చర్చ అయిన తరువాత నేను డాక్టర్ అంబేత్కర్‌ను అడిగాను. "మీరు చర్చలు జరుపుతున్నారు. అయితే దేశంలో జరిగినటువంటి స్వతంత్ర పోరాటంలో ఎక్కడాకూడా పనిచేసినట్టువంటి వాళ్ళు కాదుకదా మీరు, ప్రజలను వెంటపెట్టుకొని గాంధీగారు దేశంలో ప్రజలకు మార్గంచూపించడానికి ప్రజలచేత పోరాటం జరిపించి వాళ్ళరక్తం భూమిమీదపెట్టేటట్లు చేసి వాళ్ళకు మార్గం చూపించాడు. అతను చెప్పిన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలి" అనిచెప్పాను. తరువాత "నువ్వు కాన్‌స్టిట్యూషన్ వ్రాస్తున్నావే ఈహక్కు ఎవరైనా నాయకులుసంపాదించారా లేక ప్రజలు సంపాదించుకొన్నారా" అని అడిగాను. గాంధీగారు ఒక సిద్ధాంతాన్ని ఏర్పాటుచేసి అందరకు అన్నం, గుడ్డ ఉండేట్టుగా చేసుకొచ్చాడు

[The Hon. Sri T. Prakasam] [24th February 1954

ఇప్పుడు మీరు బైటఉన్న ప్రజలకు అన్యాయం చేస్తున్నారని చెప్పాను. ఈ విషయం అంతాకూడా అసెంబ్లీలో నా స్పీచెస్‌లో చెప్పిఉన్నాను. అది చదివితే మీకు తెలుస్తుంది. అప్పుడు వాళ్లుఅందరూ కూడా నా వెనకాల బైలుదేరారు. గ్రామాల్లో పంచాయితీలే కాకుండా సొసైటీల వంటివాటిని ఏర్పాటుచేసి గ్రామప్రజలకు సహాయం చేయాలని గాంధీగారు చెప్పాడు. కనుక నేనుచెప్పిన మార్గం మీద వాళ్లు కొంత వరకు అప్పుడు ప్రొసిడింగ్స్ ఆపుచేశారు. కాన్‌స్టిట్యూషన్ ఏర్పడి 3 ఏళ్లు అయిపోయిందనుకొండి. అయితే అది మళ్లీ తిరిగి వ్రాయాలంటే 3 ఏళ్లవరకూ కాన్‌స్టిట్యూషన్ తయారుకాదు. అందుచేత మీరు చెప్పినదాన్ని మేము ఏదోమార్గాన ఏర్పరచుకుంటాం అని చెప్పారు. అప్పుడు 1948 కాన్‌స్టిట్యూషన్‌లో దేశంలో ఉన్నటువంటి ప్రజలు అందరికీ కూడా అనుగుణంగా ఉండేపద్ధతిమీద కొన్ని ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని అలాచేశారు.

ఇంగ్లీషువాళ్లువచ్చి దేశాన్ని స్వాధీనంచేసుకుని రెవెన్యూపద్ధతి పెట్టినతరువాత, వాళ్లుపెట్టినచట్టాలు అమలులోకి వచ్చినతరువాత కొంత కాలానికి గ్రామాలలో ప్రజలకు అన్నము, గుడ్డలేకుండాచేసి వాళ్ళ దగ్గరనుంచి పన్నులు వసూలుచేసి ఆడబ్బునంత తీసుకుపోయి మద్రాసు లోను, ఇంగ్లండులోను వాళ్ళయిష్టమువచ్చినట్లు ఖర్చుపెట్టుకున్నారు. గ్రామాలు గుల్లలైపోయి ప్రజలు దరిద్రులైపోయారు. ఏగ్రామంనుంచి ఎంతడబ్బువసూలుచేస్తామో దాట్లోసగముగానిఅంతకుపైనగాని పంచాయితీల చేతుల్లోపెట్టి గ్రామాభివృద్ధికి, అనగా విద్య, వైద్యము, రోడ్లు వగైరా అన్నిపనులకు జవాబుదారిచేసి కావాలంటే పైనవున్న అధికారులను ఆగ్రామాలకు పంపించి వాళ్ళకునౌకరీచేసేటట్లుచేయాలనిచెప్పాము. ఇవి చంద్రమౌళిగారు యేర్పరచినటువంటి పంచాయితీల లాంటివికావు. గాంధీజీ ఏసిద్ధాంతాలతో గ్రామపంచాయితీలు కావాలన్నారో ఏసిద్ధాంతాలను అమలుపరిస్తే ప్రజలే తమగ్రామాలకు కావలసిన సౌకర్యాలన్నీ యేర్పరచగల్గుతారో అటువంటి పంచాయితీలు యేర్పరచాలని నిర్ణయించాము.

మీరుకూడా గ్రామాలలో మీ organisation పెట్టుకుని పని చేస్తూ మిగిలిన వాళ్లెవరూ చేయలేని పనులన్నీ చేస్తున్నారు. యెన్నికలలోకూడా ఏదోవిధంగానెగ్గారు. మీరుచెప్పిందే చట్టమని మీరు అన్నారు. అందుచేత పంచాయితీలు పనికిరావని మీరంటారు.

**Sri T. Nagi Reddi** :—పంచాయితీలు పనికిరావని మేము అనలేదు. జిల్లాబోర్డులు కూడా వుండాలన్నాము.

**The Hon. Sri T. Prakasam** :—మీరు అన్నీ కావాలంటారు. నేను అన్నీ కావాలనేవాణ్ణికాదు. మీరు ఆ మూలకు ఈమూలకు తప్పికుని arguments, law points చెపుతారు. భారతరాజ్యాంగ చట్టంలో 40 వ ఆర్టికల్ లో చెప్పినవిధంగా ప్రజలసొమ్ము ప్రజలచేతిలోనేపెట్టి వారి గ్రామ పొలిమేరలోపల కావలసిన ఖర్చు వారే పెట్టుకోవాలని మా ఉద్దేశ్యము. దానిని సమయం వచ్చినప్పుడు ప్రవేశపెట్టవచ్చును గదా అని అనుకున్నాను. డా॥ అంబేద్కరును ఈ విషయంలో వప్పించాను. కాని మనకు ఆంధ్రరాష్ట్రం యేర్పడుతుందని, మంత్రివర్గం యేర్పడుతుందని, నేనిక్కడకు వస్తానని అనుకోలేదు. ఇంత బ్రహ్మాండమైన చరిత్ర దీనివెనకవుండగా దీనికీవిధంగా అడ్డుపడవలసిన కారణం ఏముందని అడుగుతున్నాను. ఇవన్నీ ఎంతో constructive గా నడిపించవలసినవాళ్లు ప్రతిదానికి అడ్డుపడుతూవుంటే మమ్మల్ని ఏదోవిధంగా క్షోభపెట్టదలచినట్లుగా కనపడుతోంది. దేశంలో వుండే ప్రజలకు అన్నము, గుడ్డ యిచ్చి ప్రభుత్వాన్ని నడిపించుకుందామని అనుకుంటున్నాము. జిల్లాబోర్డులు 50 సంవత్సరాలనుంచి వున్నాయని వాటినిప్పుడు ఎందుకు తీసివేస్తారని మన వెంకటేశ్వర్లుగారు చెపుతున్నారు.

అప్పట్లో లార్డ్ రిప్పన్ అనే ఆయన మునిసిపాలిటీలు ఏర్పరచినా, జిల్లాబోర్డులు యేర్పరచినా మనం స్వతంత్రం నేర్చుకోడానికి శక్తి సామర్థ్యాలు వచ్చేటట్లు చేయడానికి మాత్రమేచేశారు. కానీ చిట్టచివరకి వీటివల్ల పేదప్రజలు అన్నివిధాలా పాడైపోయి, అన్నానికి దూరమై బాధపడుతూవుంటే, అటువంటి బోర్డులను రద్దుచేస్తామంటే దానికి మీరు వ్యతిరేకిస్తామంటున్నారు. ఏదో గ్రామాలవెంబడిపోయి ప్రజల మధ్య పనిచేసుకుంటున్నారనుకున్నాను. గాని ప్రజలశ్రేయస్సు కోసం తలపెట్టిన సంస్కరణలనే వ్యతిరేకించేటంత విపరీతమైనబుద్ధి మీకున్నదని నేననుకోలేదు. స్పీకరుగారుకూడా చాలా ఓర్పుతోను, సమర్థతతోను, న్యాయంగాను, పనిచేసుకుంటూ వస్తూయున్నారు. అధ్యక్షా, మీరు చాలా బుద్ధికుశలతతో manage చేసుకుంటూ వస్తున్నారు. మీకు నా ధన్యవాదాలు.

న్యాయప్రకారంగా దేశానికి సేవచెయ్యడానికి మనం ఇక్కడికి వచ్చాము. అటువంటి ప్రభుత్వాన్ని నిలుపుకోడానికి పనిచెయ్యాలిగాని ప్రతిదానికి మాకు వోటివ్వమని అడగడానికి మేము రాలేదు.

Sri T. Nagi Reddi:—అధ్యక్షా ! శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు మాట్లాడిన తర్వాత నేను మాట్లాడవలసిన అవసరంలేదనుకున్నాను. కాని ముఖ్యమంత్రిగారు మాట్లాడినతర్వాత నేను మాట్లాడవలసిన అగత్యం ఏర్పడింది. జిల్లాబోర్డులమీద ప్రేమ కమ్యూనిస్టుపార్టీకి ఎప్పుడువచ్చింది, అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం ఈ దేశంలో యేర్పడిన తరువాత జిల్లాబోర్డులను యేర్పరిచారు. వీటికి ఎక్కువ అధికారాలు యివ్వలేదనీ పంచాయితీలకుగాని, జిల్లా బోర్డులకుగాని, శాసనసభలకుగాని వారిచ్చిన అధికారాలు ఎక్కువ చెయ్యాలని కమ్యూనిస్టుపార్టీ ఎల్లకాలమూ అభిప్రాయపడుతోంది. ఇవేవీ కూడా స్వతంత్రాధికారాలు లేకుండా dual authority లో పడి నాశనమై పోతున్నాయి. వాటికి తగిన అధికారా లివ్వాలని కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయం. అప్పుడే స్థానిక స్వపరిపాలన సార్థకం అవుతుంది.

కమ్యూనిస్టుపార్టీకి ప్రేమ ఎప్పుడు వచ్చిందంటే ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారాలు విస్తృతంగా ఉండాలని మేము భావించినరోజు నుంచీ, బ్రిటిష్ ప్రభుత్వం జిల్లాబోర్డులను యేర్పరచి నప్పటినుంచీ.

ఈ మెట్లు అన్నికూడా వుండాలని ఏ భాగం తీసివేసినా లంకెకుదరకుండా అగత్యపర్పడు తుందని జిల్లాబోర్డులను రద్దుచేసి ప్రభుత్వం ఈ అగత్తను ఏలాపూడ్చ దలుచుకొందో తెలియకుండా ఉన్నది. కాని ఒకటి మాత్రం బైటకువచ్చింది. ఈప్రభుత్వానికి ఇంతకుముందు ప్రభుత్వాలకు లంకెవున్నది. ఈ కాంగ్రెసు ప్రభుత్వం హయాంలో స్వయం పరిపాలనా అధికారం ఎక్కువ చేయడానికి బదులు కుంచిస్తోంది అని నా అభిప్రాయం. పంచాయితీ బోర్డులకు universal adult franchise మీాద ఎన్నికలు జరిపిస్తున్నాం అనేపేరుతో బహిరంగంగా చేతులు ఎత్తించే పద్ధతిప్రారంభించారు తరువాత జిల్లాబోర్డుల ఎన్నికలు జరిగితే ఏ ప్రమాదంవస్తుందో అన్నభయంతో రద్దుచేస్తాంఅని అంటున్నారు. తరువాత ఏమిచేస్తారో కూడా బైటపడుతూనేవున్నది. పంచాయితీ బోర్డులనుంచి indirect ఎన్నికలు జరిపి తాలూకా బోర్డులను నిర్మించి తరువాత తాలూకా బోర్డులనుంచి indirect ఎన్నికలు జరిపించి

జిల్లాబోర్డులను నిర్మిస్తారనే ధోరణిబైలుదేరింది. వీటిని ఇంకాబాగు చేయడానికి advisory committees వుండాలనే ధోరణిబైలుదేరింది. వీటిలో ఏమిఅంతరార్థం వున్నదో తెలియదు. పత్రికలు వ్రాస్తూనే వున్నాయి. ప్రభుత్వం contradict చేయులేదు. ఇంతవరకు open elections పెట్టినాతమకు ఇష్టంవచ్చినవాళ్లు ఎన్నికకాలేదు కాబట్టి పంచాయితీ బోర్డులకు కూడా నామినేషన్లు ఏర్పాటు చేయడానికి చూస్తున్నట్లు మద్రాసుమెయిలు మొదలైన పత్రికలు ప్రకటించినాయి. సంజీవరెడ్డిగారు చెప్పనే చెప్పారు. ప్రభుత్వాన్ని బలపరిచేవారు చెబితేనే కార్యక్రమాలు సాగుతాయి అని-కాంగ్రెసు ప్రభుత్వం తమప్రభుత్వాన్ని బలపరిచేవారు ఎన్నికల్లో రావాలికాబట్టి direct ఎలక్షన్ల ద్వారా అటువంటివారు రావడం possible కాదు కాబట్టి జిల్లా బోర్డులను రద్దుచేసి దానిస్థానంలో indirect గా ఏర్పాటు చేస్తాము అంటున్నారు. Advisory councils ఏర్పాటుచేస్తామంటున్నారు. ఇది ఏమిటో మాకు తెలుసును అధికారంలేని advisers యొక్క advice తీసుకోక పోవచ్చు, త్రోసిపుచ్చడం సర్వ సాధారణం. Advisory councils అనేవి తాత్కాలిక మార్పును కొంచెం పెద్ద మార్పుగా కనిపించడానికిగాను కళ్లనీళ్లు తుడవడానికి చేసేప్రయత్నం. ఈ మబ్బు తెరను తొలగించవలసిన బాధ్యత ప్రతిపక్షానిది. ఈనాడు జిల్లాబోర్డు ఎన్నికలు చాలా అవసరం, ప్రజలహక్కుల్లో ఇదికూడా ఒకటి అనిమేము భావిస్తున్నాము. జిల్లాబోర్డులుఏమిపనిచేస్తునాయి అని, రోడ్లువేయించవలసిందికూడా ప్రభుత్వమేకదా అని ప్రకాశంగారు అంటున్నారు దానికి డబ్బులేదు పైగా అంటున్నారు. మనకు నేటి Constitution వల్ల వున్న అధికారాలు పైపైకి పోతున్నాయి. అట్లాగే finance centralised economy ఇది ఒక fundamental difficulty కాబట్టి పంచాయితీ బోర్డులకు, తాలూకాబోర్డులకు, జిల్లాబోర్డులకు తుదకు రాష్ట్రాలకు డబ్బులేదు. ఒక ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతున్నది. దీన్ని తొలగించే పద్ధతిగురించి ఆలోచించాలి, కాని జిల్లాబోర్డులను రద్దుచేయడంకాదు. Motor spirits లోనుంచి కొంతభాగం local boards కు ఇచ్చేవారు ఆదాయం పెరిగినా వాటిని పెంచలేదు. క్రొత్తగావచ్చే ఆదాయంలో వారికి భాగం ఇవ్వకపోవడంవల్ల ఇచ్చిన ఆదాయం అధికారంలో వున్నవారు సక్రమంగా ఖర్చుచేయక పోవడం వల్ల ఈ చిక్కు ఏర్పడింది. వీటి బాధ్యత జిల్లాబోర్డుల మీద త్రోసి

వేస్తున్నారు. ఇది చాలా ప్రమాదకరమని చెప్పదలచుకున్నాను. కమ్యూనిష్టులు పంచాయితీలు వద్దు అంటున్నారని. అన్నారు. ఎప్పుడూ వద్దు అనలేదు. గ్రామాల్లోని భూస్వాములు కరచేతబట్టుకొని తమకు అనుకూలంగా వుండేట్లా బహిరంగంగా ఎన్నికలు జరిపించేపద్ధతివద్దుఅన్నాము గ్రామాలలోని ఆర్థికస్థితిని గుప్పిట్లో పెట్టుకొని ఇక్కడ అధికారంచేస్తున్న ప్రకాశంగారికన్న ఎక్కువఅధికారాలు కలిగివున్న భూస్వాముల అధికారాన్ని కుంచించడానికి వీలులేకుండా open elections పెట్టడం తప్పు అన్నాము. గ్రామాల్లో వాళ్ళు సేవచేయడానికి వీలువున్నది కదా, జిల్లాబోర్డులు ఎందుకు అన్నారు ? గ్రామాలకువెళ్ళి సేవచేయడానికి మీకు ఎవరూఅడ్డురారు. జిల్లాబోర్డులువున్నా లేకపోయినా, ఈఎసంబ్లీయే వున్నా లేకపోయినా, గ్రామంలో పనిచేద్దామనుకునే వ్యక్తిని అడ్డుపెట్టే శక్తి ప్రపంచములో ఏదీలేదు. మునిసిపాలిటీలకు అధికారాలు పెంచమంటే పెంచరు. ప్రభుత్వం పంచాయితీలకు అధికారాలు పెంచమన్నా పెంచరు. అక్కడవుండే ఆర్థిక ఇబ్బందిని తొలగించడానికి ఆలోచించదు ప్రభుత్వం, కమ్యూనిష్టులకు జిల్లాబోర్డులమీద ప్రేమ ఎప్పుడు వచ్చిందిఅని ఆడిగేవారిని నేనొకటి అడుగుతాను, ఈప్రభుత్వానికి జిల్లా బోర్డులమీద కోపం ఎప్పుడువచ్చిందిఅని

**The Hon. Sri T. Prakasam** :— నీవు పుట్టకపూర్వం—

**Sri T. Nagi Reddi** :— కాదు. ఆనాడు జనరల్ ఎన్నికల్లో పరిపాలన చేస్తున్న పార్టి సంపూర్ణంగా నాశనమైన తరువాత అధికారంలోవున్న వారినందరిని ప్రజలు బైటకు లాగినతరువాత ఈ కోపం వచ్చింది. అధికారంలోనుంచి తొలగించ బడుతుంటే ప్రత్యర్థులు అధికారంలోకి వస్తారని చూడలేక, తమ అధికారం పోతున్నపుడు నిలువుకోవడానికి తెచ్చుకొన్న కోపంఅది. అర్థం అవుతూనేవుంది. ఈనాడుచేసే నిర్ణయం ప్రజానిర్ణయం కాదనేవిషయాన్ని మీదృష్టికి తెస్తున్నాను. ప్రకాశమే ప్రజలు, ప్రజలే ప్రకాశం అనిచెపుతుండే ప్రకాశంగారు అధికారములో వుండగా, అడుగు అడుగునా మాటిమాటికి democratic సాంప్రదాయలను కుంచిస్తూ "మేము అధికారంలోనికి రాకపోతే అధ్యక్ష పరిపాలన వస్తుంది. వస్తే అధికారములోనికి మేమేరావాలి కాని ఇంకెవ్వరూ రాకూడదు." అనిబెదరింపులతో ప్రారంభమైన ప్రభుత్వం పంచాయితీ బోర్డులకు కూడానామినేషన్లు ఏర్పాటు చేస్తామనే ప్రభుత్వం

24th February 1954] [Sri T. Nagi Reddi]

చాలా రోజులువుండదు. సమయం వచ్చినపుడు ప్రజానీకం తగుసమాధానం చెబుతుందని నాడు ప్రకాశంగారు కాంగ్రెస్ ప్రభుత్వానికి చేసిన హెచ్చరికనే నేనువారికి వారుముఖ్యమంత్రిగా వుండగా చేయవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను. ఈవిజ్ఞప్తిని మన్నించకపోతే రానున్న కాలములో వచ్చే ఫలితాలకు మేముబాధ్యులము కామని మావిజ్ఞప్తిని పాటించి ఈబిల్లునుతక్షణం ఉపసంహరించుకోవాలి అని కోరుచున్నాను. ఇది స్థానికస్వపరిపాలన మీాదనమ్మకంవున్న వారందరిమీాదవున్న బాధ్యత ఈబాధ్యతను మీారు నిర్వహించుకోవలసిందిగా కోరుచున్నాను, లేనిచో రానున్న ప్రమాదాలను ఎదుర్కొనడానికి సంసిద్ధంగా వుండాలి అని మనవి చేయుచున్నాను.

The Hon. Sri P. Thimma Reddi :-- అధ్యక్షా, యీా బిల్లును గురించి 3 రోజులుగా పెద్దపెద్దగా వుపన్యాసములు జరుగుతున్నాయి. Aims and objects లో adult franchise అనే వాక్యానికి ప్రత్యేకమయిన అర్థంతీసి, వెంట వెంటనే ప్రధానమంత్రి ప్రకాశం పంతులుగారు, నేను ఆవాక్యానికి అది అర్థంకాదని చెప్పినప్పటికీ కూడా వారికి ఎలాంటి అవకాశాలు లేనందువల్లనేమో 3 రోజులు వుపన్యాసములలో కూడా ప్రధానంగా యీా ప్రభుత్వం, కాంగ్రెసు పార్టీ, డెమోక్రటికు పార్టీలని వ్యవహరించే పార్టీలనుకూడా నిరంకుశత్వం కోరుతూ వున్నారనిచెప్పి, నిరంకుశత్వం పైనమ్మకంవున్న వ్యతిరేక పక్షం డెమోక్రాటికు ప్రిన్సిపిల్సు మీాద వుపన్యాసాలు యివ్వడం దేశం హర్షించ తగినదిగా లేదని అందరికీ తెలుస్తూనేఉన్నది. ప్రభుత్వం ఏర్పడి చాలా కొద్దికాలం మాత్రమే అయినది. అప్పటినుంచీ కూడా జిల్లాలనుండి టీచర్లు మాకు జీతాలు సకాలంలో అందలేదనీ కంట్రాక్టర్లు కరువుకాలంలో ఆస్తులమ్ముకొని పెట్టుబడిపెట్టి పనులుచేయిస్తె Contract డబ్బురాలేదని జిల్లా జిల్లానుంచి ఆక్రందనలు వస్తున్నాయి. ఈ డబ్బుకు సంబంధించిన సమస్యలను గురించి మేము, లోకలుబోర్డు సంబంధించిన వుద్యోగస్తులు సతమతమవుతున్నాం. ఇది డబ్బుకు సంబంధించిన విషయంయిది అని అందరికీ తెలుసును. కొత్తగా జిల్లాబోర్డులు ఏర్పాటు చేస్నినపుడు వారికి ఖచ్చితమైన ఆదాయం వస్తూవుండేది. యుద్ధంవచ్చిన తరువాత జీతాలు హెచ్చుకావడం, Dearness Allowance, ధరలు పెరగడంవల్ల కొత్త పనులు చెయ్యడానికి సాధ్యంకాక పోయింది. ఈనాడు పక్ష్యాల ఒత్తిడివల్లనైతేనేమి ప్రజల

ఒత్తిడివల్లనైతేనేమి అనేకచోట్ల స్కూల్సు పెట్టడం అయినది. 20 వేలు 40 వేలు, 60 వేలు యిస్తాం మావూర్లో secondary school పెట్టమని జిల్లాబోర్డు ప్రెసిడెంటుపై ఒత్తిడిచేస్తే ఆజిల్లాలో school ఏర్పాటు చేశారు. ఆర్థికంగా చాలాయిబ్బందులు పడుతున్నారు. ఈవిధంగావుండే పరిస్థితిలో మనకు ప్రత్యేక ఆంధరాష్ట్రంవచ్చింది. ప్రభుత్వంకూడా లోటుతోనే నడుస్తున్నది కనుక కేంద్రప్రభుత్వం సహాయం అర్థిస్తున్నది. అలాంటప్పుడు లోటులోవున్న రాష్ట్రప్రభుత్వం జిల్లాబోర్డులకు ఏమి సహాయం చేయగలదు. అలాంటిపరిస్థితులలో జిల్లాబోర్డు ఎంతలోటుగా నడుస్తున్నదో మీకందరకు తెలిసేవున్నది. ఈ మధ్య చంద్రమౌళిగారి పంచాయితీబోర్డుచట్టం ఏర్పాటయిన తరువాత పంచాయితీబోర్డులకు చాలఆదాయము వస్తున్నది. మనరాష్ట్రములోని పంచాయితీబోర్డు గ్రామాల ఆదాయం 3 కోట్ల రూపాయలున్నది. ప్రతి పంచాయితీబోర్డు నుంచి 10 వేలుయిస్తాం, 5 వేలుయిస్తాం హాస్పటల్సు కట్టించండి, హైస్కూల్సు కట్టించండి అంతేకాకుండా ధర్మ సంస్థలుకు contribution యిస్తాం అని University కి contribution యిస్తాంఅని పంచాతీబోర్డులు అడుగుతున్నవి. ఇది కాంగ్రెసుప్రచారంలోకి తెచ్చిన గ్రామ స్వరాజ్యం, గ్రామస్వయంసమృద్ధి, అనిమనవిచేస్తున్నాను. ప్రభుత్వం కొంతసహాయంచేస్తే స్థానికసంస్థలు కొంతడబ్బువేసి గ్రామాలను అభివృద్ధిచేసుకునే స్థితిలో వున్నాయి. ఇంకా 2, 3, 4 పంచాయితీ బోర్డులదగ్గర నుంచి ప్రత్యేకముగా హాస్పటల్సు నడిపించుకుంటాం అని proposals వస్తున్నాయి. తరువాత రోడ్లగురించి 5 మైళ్ళు, 15 మైళ్ళు, 50 మైళ్ళు, మాగ్రామాల దగ్గరరోడ్డు వేసుకుంటాం వుత్తరువులు యిప్పించండి అని పంచాయితీ బోర్డులుఅడుగుతున్నాయి తరువాత హెల్తుకి సంబంధించిన నెల్లూరులోని గ్రామాల్లో లరాగురించి శ్రీ కృష్ణారావుగారు చెప్పారు. అన్ని గ్రామాలలోను D. D. T. spray చెయించడానికి హెల్తు ఉద్యోగస్తులు నియమించబడ్డారు. గ్రామాలు నిద్రపోవడంలేదు. విపరీతమైన చైతన్యంవచ్చినది. గ్రామాలలో యీ గ్రామస్వరాజ్యం స్థాపించడానికి కాంగ్రెసు ప్రచారమే ముఖ్యకారణం అని మనవి చేస్తున్నాను. గ్రామాలలో చైతన్యం తీసుకురావడంలో opposition యితర పార్టీల వారికీ కొంత credit యివ్వకుండా వుండలేను. అయితే దానిని అజీర్తి వచ్చేటంతగా యివ్వకూడదని మనవి చేస్తున్నాను. గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి గౌరవనీయులైన ప్రకాశం పంతులుగారి ప్రధానమంత్రిత్వం

క్రింద సంజీవరెడ్డిగారి ఉప ప్రధానమంత్రిత్వం క్రింద ప్రభుత్వం నడుపబడుతుందని మనవి చేస్తున్నాను. ఈ విషయాలు తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను వయోజన వోటింగుమీద నమ్మకంలేదా, విశ్వాసం లేదా అని ఏదేదో పెద్దపెద్ద బెదరింపులుతో శ్రీ నాగిరెడ్డిగారు అంతిమ నిర్ణయంవస్తున్నది అని అంటారు. అయితే అది మాకుమాత్రమే కాక మీకుకూడ వస్తుందని మనవి చేస్తున్నాను.

ప్రభుత్వము ఓడిపోతుందని ప్రతిపక్షసభ్యులు బెదరిస్తున్నారు. మళ్లీ ఎన్నికలువచ్చిన ఫలితాలు ప్రజల నిర్ణయాలపైన ఆధారపడివుంటాయని మీకు మనవిచేస్తున్నాను. మొన్నజరిగిన ఎన్నికలలో ఓట్లు యిచ్చి ఇక్కడికి పంపిన సభ్యులను గురించి ఎందుకు వీండ్లకు ఓట్లు యిస్తిమని అక్కడక్కడ ఎంతెంతో చింతిస్తున్నారు. యీ విషయముకూడ జ్ఞాపకము పెట్టుకొమ్మని చెప్పుతున్నాను. కొన్నిచోట్ల అనుకుంటున్నారు మొదటి రకముపోయి రెండవరకము వచ్చింది. యీ అసెంబ్లీ రద్దయితే మూడవ రకానికికూడ అవకాశముంటుందేమో అని ఆలోచించుతున్నారు. మాకైన మీకైన ఎవరికైన నిర్ణయము చెప్పడానికి ప్రజలు సంసిద్ధముగావున్నారు. ప్రభుత్వము రేపో ఎల్లుండో అంతమౌతుంది అంటే ప్రయోజనములేదు. అందరికి అంతమనేది ఉందిఅని అందరు జ్ఞాపకము ఉంచుకోవడము మంచిది. యిక వయోజన ఓటింగులో నమ్మకము లేదు అంటారు. వయోజన వోటింగు హక్కు వుండకూడదని ప్రభుత్వము ఎప్పుడు అనలేదు. ప్రభుత్వ ఉద్దేశముకాదు. మీరు మేము వద్దన్నా Constitution ను మార్చడానికి వీలులేదు. Constitution ప్రకారము వయోజన ఓటింగు వుండి తీరుతుందని మీకుమనవిచేస్తాను జిల్లాబోర్డులను రద్దుచేయడములో ప్రభుత్వానికి రాజకీయ ఉద్దేశాలులేవు. జిల్లాబోర్డుల యందు ప్రేమాభిమానాలతోగాక ప్రభుత్వము ప్రవేశపెట్టింది అనేకారణముతో మాత్రమే ప్రతి పక్ష సభ్యులు యీబిల్లును oppose చేస్తున్నారు. జిల్లాబోర్డులు రోడ్లకు, ఆరోగ్యమునకు, చదువుకు డబ్బుఖర్చు పెట్టవలసి వుంది. డబ్బుకావాలంటే పన్నులు ఎక్కువ పెంచాలి. పన్నులు పెంచితే మీరే వాటిని ప్రతిఘటించుతారు. ఇప్పటిగ్రామ ప్రజలలో చైతన్యము ఎక్కువైంది. గ్రామపంచాయితీలలోని ప్రజానీకము తమవిషయాలను తామే నిర్వహించుకోవాలని తెలిసి కుంటున్నారు. రోడ్లు, విద్య, ఆరోగ్యము మొదలగువాటిని వారే నిర్వ హించుకోడానికి

సంసిద్ధముగావున్నారు. అలాంటప్పుడు డిస్ట్రిక్ట్ బోర్డులకు ఎక్కడ స్థానంవుంది. జిల్లాబోర్డులను ఇంకా కొనసాగించవలసిన అవసరము ఉన్నదా లేదా అని ఆలోచించడానికి యీ బిల్లుద్వారా కాలవ్యవధి కోరుతున్నాను మద్రాసురాష్ట్రములోని ప్రతిపక్షసభ్యునిగా వున్నప్పటి కంటె మంత్రిపదవిని స్వీకరించినతర్వాత జిల్లాబోర్డులోని లోపాలు బాగా అర్థమైనాయి. ప్రతిపక్షసభ్యులనుంచి వచ్చిన petitions బట్టి చూస్తే వారికికూడ యీ లోపాలు తెలిసేవుంటాయని అనుకుంటాను. హను మంతరావుగారు చెప్పారు మొదటబిల్లును చూస్తే హానిలేనట్టు కనపడిం దట. తర్వాత పులులు గండభేరుండాలు కనపడ్డాయట. దీనిలో మహా ప్రమాద మున్నదని అనిపించిందట. ఈబిల్లులో హానిలేదు, అన్యాయమూ లేదని వారు తెలిసికోవాలి. ఇప్పుడీఎలెక్షన్లు పెట్టిన అనేకశాఖలు Police, Revenue, Education, మొదలగునవి తమపనులు వదలి యీ ఎలెక్షనులు జరుపడానికి పాల్గొనవలసివస్తుంది. యీఎలెక్షన్లు జరుప డానిక కష్టాలు వుంటాయని చెప్పినానేకాని వయోజన ఓటింగుద్వారా ఎన్నికలు జరుపమని ఎప్పుడు చెప్పలేదని మనవిచేస్తున్నాను. Special Officers పరిపాలనమంచిదని నేనెన్నడు, చెప్పలేదు జిల్లాబోర్డులను కొన సాగించాలా లేక దానికి బదులుదేనినైన ఏర్పాటు చేయడానికికాలవ్యవధి కావాలన్నాను.

(At this stage Mr. Speaker resumed the chair.)

జిల్లాబోర్డులు యీనాడు ఏవిధంగా నడుస్తున్నవో కనిపిస్తూనే వున్నది. మీ రుగూడ యీ విషయ ప్రశ్నట్లయితే, సాధక బాధకాలు తెలుస్తవి. శ్రీ లక్ష్మీ నరసింహంగారు, జిల్లాబోర్డులగురించి, 4, 5 మెమొరాండలు పంపారు. అన్ని జిల్లాబోర్డులలోని స్కూళ్లకు, తదితర మైనవాటికి సంబంధించినవి. సంగతులుమీరందరు, నాతో చెబుతూనే యున్నారు. ప్రభుత్వం తరఫున, బట్టబయలుగా మీ ముందర చెబు తున్నాను. మీరందరు ఒప్పుకున్నారు. మీరు, ఇక్కడ అపోజిషన్ స్థానములో వున్నారు గాబట్టి అపోజ్ చేయక తప్పదని మీరు చెబుతున్నారు గాని మరేమీ కాదని చెబుతున్నాను. ప్రెసిడెంట్లను గురించి మరొకమిత్రుడు చెప్పారు మీరు పెట్టిన ప్రెసిడెంట్లేగదా, అంటున్నారు. నేను, శ్రీ లచ్చన్నగారు, శ్రీ బులు స్సిరెడ్డిగారు పరిశీలనచేసి, జిల్లాబోర్డులను పేరు ప్రతిష్టలు రావాలని మంచి వారిని ప్రెసిడెంట్లుగా పెట్టాము. ఆ తరువాత, గూడ శ్రీ ఆచార్యులుగా

గారు యీ కమిటీసభ్యులలోవున్నారు. వారు శ్రీ. శ్రీ ప్రకాశంగారు అందరు యోచించి మంచివారిని ప్రెసిడెంట్లుగా పెట్టాము. ఈ రోజున యిక్కడ నిందలు అపనిందలు వేయటం మంచిదికాదు. డబ్బులేకుండా, సంతృప్తిలేని ఉద్యోగస్థులతో, యీజిల్లాబోర్డులను కీర్తి ప్రతిష్టలతో నడపడం చాలాకష్టమని శ్రీ దొరగారు చెప్పారు. డబ్బుఎక్కువగా ఖర్చు పెట్టారని అంటున్నారు. ఆ ప్రాంతాలవారి అవసరాలు తీర్చవలసి వచ్చి నప్పుడు ఖర్చు చేయవలసివస్తుంది. ఏ జిల్లాబోర్డు ప్రెసిడెంటూ కూడా డబ్బుతినలేదని నేను గట్టిగా చెప్పుచున్నాను. ఎక్కడో ఎవరో, ఒకరు, ఇద్దరు తెలియకచేస్తే అది సమస్త బాధ్యతగాదు, పార్టీ బాధ్యతగాదని మనవిచేయుచున్నాను. ప్రెసిడెంట్లు బోర్డు ద్రవ్యాన్ని తమ స్వార్థానికి వుపయోగించు కోలేదని చెప్పుతున్నారు. జిల్లాబోర్డు సభ్యులకు, చర్చలు ఏ విధంగా జరపాలో వారికి తెలుసును. ఆవిధంగా వారు జరుపుతున్నారు. ఈ శాసనసభలో, సభ్యులుస్వేచ్ఛగామాట్లాడడానికి అవకాశములున్నవి. జిల్లాబోర్డు సమావేశాలలో అనవసరంగా మాట్లాడటానికి అవకాశము లేదు. ఆవిధముగా మాట్లాడితే ఇతరసభ్యులు సహించరు. జిల్లాబోర్డు ప్రెసిడెంట్లుమీద లేనిపోని నిందలువేయుటఅక్రమమనుఅన్యాయమనిచెబుతు న్నాను. నన్నుగురించి రెండునిందలు చెప్పారు. జిల్లాబోర్డు ప్రెసిడెంటు మర్యాదస్తులైన వారినే చూచి కంట్రాక్టర్లు యిచ్చినారు. నామినేషనుల మీాద కంట్రాక్టుపనులు యిచ్చుటకు వీలులేదు. టెండర్లు ద్వారాయివ్వా లని చెప్పారు

చిత్తూరు జిల్లాబోర్డుప్రెసిడెంటుగారు, ఎంతో శ్రద్ధతీసుకొని, కొన్ని మైళ్ళ పొడుగున రోడ్డు వేయించారు. ఈసంగతి, శ్రీ శీతారామయ్య గారు చెప్పారు ఆతరువాత, ఆ కంట్రాక్టర్లు - పలమనేరు తాలూకాలో, ఉచితంగా రోడ్లు వేశారు. ప్రతిపక్షసభ్యులు కొంచెము శాంతముగా వినటం మంచిది. జిల్లాబోర్డు ప్రెశిడెంట్ ఇంజనీరు చెప్పింది ఒప్పుకో లేదుగాబట్టి ట్రాన్స్ఫర్ చేశారని చెప్పుచున్నారు. ఒక కంట్రాక్టు విష యములో జరిగిన సందర్భమునుబట్టి ఆ ఇంజనీరును విచారించి transier చేయటం జరిగింది. Transfer కూడా ప్రెసిడెంట్ గారే చేయించారని అంటే లాభంలేదు. దీనినిగురించి శ్రీ శీతారామయ్యగారు ఎప్పుడు అడిగినా సమాధానము చెప్పటానికి సిద్ధముగా వున్నాను. వ్యక్తులను గురించి, పార్టీలను గురించి నిందలు చేయటం మంచిదిగాదని మనవి చేస్తున్నాను. నన్నుగురించి నిందలు చెప్పారు. నాకేమీ బాధలేదు.

వచ్చిన కాగితాలమీద ఎప్పటికప్పుడు నాకు న్యాయమని తోచింది వ్రాస్తున్నాను. ఏది కరెక్టుగా వున్నదని నాకు గట్టిగా తట్టుతుందో ఆవిధంగా వ్రాస్తున్నాను. నేను జిల్లాలకు టూర్ వెళ్లినప్పుడు చెరువుల మరమ్మతులు వగయిరాలగురించి వచ్చిన కాగితములమీద అప్పటి కప్పుడు వ్రాసి ఆ శాఖలకు సంబంధించిన ఉద్యోగస్తులకు పంపుతూ వచ్చాను. వాటిమీద ఆ ఉద్యోగస్థులు తగినచర్యలు తీసుకుంటూ వుంటే గా॥ శ్రీ తిమ్మారెడ్డిగారు ఎవరో టీచరును ట్రాన్స్ఫర్ చేసే విషయములో కల్పించుకున్నారని చెప్పటం భావ్యముగాదు.

తరువాత ఆ Special Officer యొక్క P. A. రిటైర్ అయ్యే కాలము దగ్గరకు వచ్చిందికాబట్టి ఆయన preparatory to retirement leave తీసుకొని వెళ్ళిపోయాడు. ఆయన ఆవిధముగా లీవు తీసుకున్నది తీసుకువచ్చి ఈ విషయానికి అంటగట్టారు. ఇక్కడ తెలుస్తున్నది వారి బుద్ధి. అది స్వాప్రదాయం అంటారో, లక్ష్యము అంటారో లేక ఒక పద్మవ్యూహము అంటారో ఏమన్నాఅనండి ఈ రకంగా ఎవరెవరినో నిందలు వేయడం మంచిదికాదు. మీరు opposition లో ఉన్న వారు, నిందలు వేయడం మీ యొక్క policy గా కన్పిస్తున్నది. కాని ఆ నిందలను వేసేటప్పుడు, వాటియొక్క సత్యాన్ని తెలుసుకొని కాస్తా నిజమైన వాటినే చెప్పండి అని మీకు మనవిచేస్తున్నాను. మన బాప నయ్య కృష్ణాజిల్లాబోర్డు ప్రశిడెంటుమీద పడ్డాడు. ఆజిల్లాలో ఎక్కడనో ఒక స్కూలుకుపదివేలు ఇచ్చినాము. పదివేలు ఇచ్చినమాట వాస్తవమే. స్థానికంగా కూడ 6 వేలు రూపాయలు వసూలుచేసిన మాట నిజమే. ఆంజనేయులు ఆస్కూలు కమిటీలో ఉండినమాట నిజమే. ఆయన బావ మర్ది కూడ సభ్యుడే. ఆ బిల్డింగుకు పునాదులు గోడలుకట్టిన తరువాత లెక్కలు చూపించవలెనని అడిగితే లెక్కలు చూపించారు. మీటింగులో ఆంజనేయులు, ఆయన బావమరది ఉండినమాట నిజమే. అయితేఆలెక్కలు వారుఒప్పుకోకుండా, వారుబయటికి వెళ్ళిపోయినమాటకూడనిజమే, దానికి సంబంధించిన report అంతాఉంది. దానిలో నిజానిజాలు తెలుస్తునే ఉంది. అట్లుండికూడ బాపనయ్య ఇక్కడ వకాల్తా తీసుకొని వారినిగురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వము, ఈవిషయాలన్నిటి లోను జాగ్రత్తగనేఉన్నది. తప్పులుంటే ఎక్కడెక్కడ ఏమి తప్పులు ఉన్నవో, వాటిని సరిదిద్దుటకు ఎప్పటికప్పుడు ప్రభుత్వము సిద్ధముగా యున్నదని మనవిచేస్తున్నాను. ఇక్కడ చెప్పినారు. జిల్లాబోర్డు ద్వారానే

పానగల్ A. P. Patro లాంటి పెద్ద పెద్దవారు శాసనసభ్యులయ్యారు అని, మంత్రులు అయ్యారుఅని, అయితే ఇప్పుడు చాలామంది శాసన సభ్యులు ఏ బోర్డులలోను ఉండకనే ఇక్కడికివచ్చారు. అయనా ప్రతి పంచాయితీబోర్డు విషయంలోను ఈ సభ్యులు కలిగించుకొంటూ యున్నారు. ఇదంతా చూస్తే ఇక పంచాయితీబోర్డులయొక్క, జిల్లా బోర్డులయొక్క అగత్యము లేదేమోనని అనిపిస్తుంది. ఒక పంచాయితీ బోర్డులో, ఒకచోట 5 రూపాయలు శిస్తు తక్కువ వసూలుచేసినా, ఒక వీధిలోఉండే చెత్త, మరొకచోట వేసినా, ఏమిజరిగినా, ప్రతిచిన్న విషయాన్ని శాసనసభ్యులు తెలుసుకొనుటకు సిద్ధముగాఉన్నారు. ఏ గ్రామములో ఏ చెరువులో ఎవరు చేపలు పడుతున్నారో అదికూడ తెలుసుకొంటారు. అక్కడ ఉండే, పోలీసు constable లేదా Sub-Inspector, వారు ఏమి చేస్తున్నారో వారి movements, అంతా తెలుసుకొంటూ ఈ విధంగా ప్రతిగ్రామమునకు ప్రతి ఫిర్కాకు సంబంధించిన ప్రతి విషయాన్ని శాసనసభ్యులే తెలుసుకొంటూ యుండగా జిల్లాబోర్డుల అగత్య ముండదేమోననిపిస్తున్నది. ఎక్కడ ఎవరు ఏమి మాట్లాడితే, ఏమి జరిగితే, అదంత ఎప్పటికప్పుడు record చేస్తూ ఇక్కడ మీకు తెలుపుతూ, తగు చర్యతీసుకొనేందుకు అవకాశ మిస్తున్నప్పుడు పంచాయితీబోర్డుల బాధ్యతలనుంచి జిల్లాబోర్డుల బాధ్యతల వరకు ప్రతి ఒకటివీరే మోసుకొని చేస్తున్నప్పుడు ఈజిల్లాబోర్డుల అవసరము ఉన్నదా అనే అనుమానము వస్తున్నది. మీరుచెప్పేదాన్ని బట్టి, ఆయా విషయములు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడమే ముఖ్యముగా కని పిస్తున్నది. ఆలాంటప్పుడు ఏకమిటి అయినా కౌన్సిల్ అయినా ఇది చేస్తుంది. కాబట్టి జిల్లాబోర్డులయొక్క అగత్యం ఏమున్నది? ఇప్పుడు శాసన సభ్యుల సంఖ్యచూస్తే, ప్రతి ఇద్దరు జిల్లాబోర్డు మెంబర్లకు ఒక శాసన సభ్యుడు ఉంటున్నాడు. అంటే, ఇప్పుడు 12 జిల్లాబోర్డులుఉంటే, 6 జిల్లా బోర్డులలో ఉన్నంతమంది ఉన్నారన్నమాట. కనుక ఇంతమంది శాసన సభ్యులుంటూ అన్నిపరిస్థితులు గమనిస్తూ యుండగా జిల్లాబోర్డుల అగత్యం కనుపించదు.

తరువాత శంకరయ్య వేరొక నిందవేశారు. కాని, నేను ఆత్మకూరు తాలూకా పంచాయితీబోర్డు ప్రసిడెంట్ల సభలో గంటసేపు మాట్లాడాను. అప్పుడు, వారు, G. C. కొండయ్య ఉండినారు. ఏమి మాట్లాడితే ఏమి చిక్కువస్తుందో, ఏ పొరపాటు వస్తుందోనని ముఖ్యంగా వీరినుండి

[The Hon. Sri P. Thimma Reddi] [24th February 1954

ఏవైన objections వస్తాయేమోనని గమనిస్తూయుంటిని. కాని వారు అక్కడ ఒక మాటైనా మాట్లాడలేదు. వీరు స్వయముగా మాట్లాడకపోయిన, చీటీలు పంపించే అలవాటుంది. కాబట్టి ఆవిధంగా చేస్తారేమోననికూడ అనుకొనియుంటిని. కాని, అదికూడ చేయలేదు. వీరు, ఆత్మకూరుతాలూకాలో పరిస్థితులు చాలాఅధ్వాన్నంగాఉన్నాయి. త్వరగామీరు అక్కడికివచ్చి స్వయముగా చూడండి మీకేఅర్థమవుతుందని చెప్పితే, అప్పుడు నేను పంచాయితీబోర్డుల confcrence కొరకు నెల్లూరుకు పోవలసిన అగత్యముండగా, అటులనే ఆత్మకూరుకుకూడ వెళ్ళాను. అక్కడ పరిస్థితులు చాలా అధ్వాన్నంగానే ఉన్నాయి. మరీ నెల్లూరులో, అక్కడ conference జరిగినప్పుడు, కూడ వీరు ఉండినారు. కాని ఎవరుగాని ఒకమాట మాట్లాడలేదు. అప్పుడు నేనుమాట్లాడుతూ పంచాయితీబోర్డు ప్రసిడెంట్లకు ఈవిధముగా చెప్పాను. "ఇక్కడ ఈదినము మీరు ప్రసిడెంట్లుగా వచ్చారంటే, ఎన్నోఅక్రమాలకు, కష్టాలకు గురి అయి, డబ్బుఇచ్చి, కొన్నివేలు ఖర్చుచేసుకొని ప్రసిడెంట్లుగావచ్చారు. మీరు ఒకరి కొకరు పోటీలుపడి ఈ విధంగా ఎందుకువచ్చారని బాధగ అడుగుతున్నాను. ఎందుకంటె, ఈ విషయములో ఎన్నో complaints వస్తున్నాయి. ఈ ఆంధ్ర దేశములో పంచాయితీలకు సంబంధించి, సుమారు 20, 30 రిట్లు కూడ హైకోర్టులో ఉన్నాయి. ఎందుకు ఈరిట్లు, ఈపోటీలు ఈ తగాదాలు ? ప్రజలలో విశ్వాసము సంపాదించు కొనిరావాలిగాని ఎన్నికలలో ఇంతపోటీలుపడి, వేలకువేలు డబ్బు ఖర్చుపెట్టుకొని వచ్చి మీరు ఏమి చేయబోతున్నారు. ప్రజాసేవ ఏవిధంగా చేస్తున్నారు. ఈ విధంగా మెంబర్లు, ప్రసిడెంట్లు అవుతున్నారంటె, నాకు బాధవేస్తూంది. ఈ విధంగా పోటీలుపడి ఎన్నికలు జరుగుతూయుండే ఈ పంచాతీయిలు లేకుండా ఈ వ్యవహారాలన్ని కారణాలు చూచినట్లైతే, బాగుంటుందేమోనని అనుకుంటున్నాను. ఇలాంటిపద్ధతి పోవాలి ఇటువంటి ఎన్నికలు ఈ అవాంతరాలు జరుగకూడదు. ఇది గ్రామాభివృద్ధికి ఏ మాత్రము అనుకూలపడదు. గ్రామాలలో ప్రజలలోవిబేధాలు, పార్టీలుకల్పించి వారిని చీల్చివేయుటమే అవుతుంది. కనుక ఈ రకంగా కాకుంటే అందరు కలసి ఒక పద్ధతి ననుసరించి శాంతియుతంగా అందరికీ అంగీకారయోగ్యముగా ఒక విధానము ననుసరించుట మంచిది. మనము గ్రామాలలో శాంతిభద్రతలు నెలకొల్పాలని గ్రామాల అన్నివిధాల అభివృద్ధి పరచాలి. అవికోరేటప్పుడు ఈవిధంగా అక్కడరాజకీయపార్టీలు విబేధాలు

పోటీలు పడడం ఆ గ్రామాల అభివృద్ధికి ఏ మాత్రం దోహదంచేయక పోగా గ్రామాలను చెరిపివేస్తాయని చెప్పవలసి యుంటుంది, కనుక పంచాయితీలు ఈ రకంగా ఏర్పడడం నాకు ఇష్టంలేదు మీ చేతితో వేల కొలది ప్రజలు ఉంటున్నారు. వారిని కాపాడవలసిన బాధ్యత మీపైన ఉంటుంది. పోటీలతోను ఎన్నికలతోను ఇది జరుగదు. ఈవిధంగా మెంబర్లు గాను, ప్రెసిడెంటుగాను రావడంనాకు ఇష్టంలేదు. ఎలెక్షను లేకుండానే గ్రామాలలో ఒక ఏర్పాటును, ఒక శాంతియుతమైన పద్ధతిని అనుసరిస్తే బాగుంటుంది. పోటీలకు మట్టుకు అవకాశమివ్వకూడదు." పోటీలు పడే వారికి ఏ మాత్రం అవకాశ మివ్వకూడదు ఈ విధంగా చెప్పాను. దాన్నిగురించి బి. శంకరయ్యగారు బ్రహ్మాండమైన రాజకీయ ఎత్తులు వేసి మాట్లాడడం చాలాఆశ్చర్యంగా ఉన్నది

తరువాత సిద్ధన్నగౌడుగారు మాట్లాడారు. నాకుచాలా సంతోషమైనది. ఆయన నిజమైన democrat గా కనిపిస్తున్నాడు. ఆయన స్వంత అనుభవాన్నిబట్టి స్థానికపరిపాలనలో Executive Officers యొక్క సంబంధము ఉండాలనే మాట్లాడిన మాటలు కొంతమందికి నెగటుగా తోచినప్పటికిని వాస్తవపరిస్థితులు గురించి సరిగాచెప్పినాడు. ఆయన నిజంగా democracy పైన నిలబడే పెద్దలలో ఒకి పెద్దఅని చెప్పుటకు సందేహములేదు. ఆయన ఎప్పుడైతే Executive Officers యొక్కఅవసరం కూడా ఉన్నది. అని అన్నాడో, అప్పుడు ఆయన practical గాఅన్ని స్వయముగా చూచి మాట్లాడుచున్నాడని చెప్పవలసియుంటుంది.

ఈ పంచాయితీలకు సంబంధించి ముందుగా చేయవలసిన మార్పులను నా అనుభవజ్ఞానమునుబట్టి జిల్లాలలో చేయవలసిన అగత్యము మాత్రం కన్పిస్తున్నది. వారు నా view కోరనక్కరలేదు. ఏ పార్టీకి ఆ పార్టీ పంచాయితీలకు సంబంధించినది అప్పుడప్పుడు వచ్చినప్పటికి కూడా, యీ దినం అంతసులభంగా, శీఘ్రంగా చేయాలని అంటే, ప్రతి విషయమును మనస్సులో పెట్టుకొని, వాటికి సంబంధించిన వివరాలు అన్నియు సభ్యులు సూచించినట్లయితే, నాకు చాల సంతోషమని సభ్యులందరికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా! యీ మూడురోజులనుంచి యీ జిల్లాబోర్డు బిల్లుమీద చాలా వుపన్యాసాలు జరిగాయి. ఎన్నో విషయాలు వచ్చినవి. వీటన్నిటికిని జవాబులు చెప్పాలంటే చాలాకష్టంగా వున్నది. చెప్పివదంతయు

రిపోర్టు అయివుండదు. కాబట్టి, అవి రిపోర్టులు కావని నిందిస్తే, నిందించిన మిత్రులు అవి తెలుసుకోకపోవడము అనేది సాంప్రదాయముకాదు. పొరబాటు చేశారు కాబట్టి అలాంటి మిత్రులు మరల బాధ్యతారహితంగా మాట్లాడవద్దని అంటున్నాను. నేను మీకందరికి జవాబు చెబుతున్నాను. ప్రభుత్వానికి సంబంధించిన ఎలాంటి కార్యక్రమములో కుట్రగాని, ద్రోహముగాని, అశ్రద్ధగాని, ఎవరికిని తలపెట్టకుండా గ్రామాలలో ప్రజలందరి అభివృద్ధికి తీసుకొని వెళ్ళటానికి మనము సహాయపడాలి. Opposition మిత్రులు చెప్పే plan ప్రకారము ఆలోచించినట్లయితే, వారిది నిరంకుశము, మాది ప్రజాస్వామికము అయినప్పటికిని మిత్రులు చెప్పేవి ప్రజాభ్యుదయాని కనుగుణంగా ఏవైనా పద్ధతులు ఉంటే అవన్నియు చెప్పి ప్రభుత్వానికి సహాయము చేయమని కోరుతున్నాను. ముందుగానే సహాయము చేయాలని మిమ్మలను కోరగా, దానికి సంబంధిన amendments కొన్ని యిచ్చారు. అందులో ప్రగడ కోటయ్యగారు ఆరు నెలలు అనే సవరణ తెచ్చారు. దీని అంతరార్థము చూడగా ఆరు మాసములలో యీపని చేయడానికి వీలుకాదా, అని వారు అడుగుతున్నారు. ప్రభుత్వము కోరేగడువు 1 సంవత్సరము కాని, యీ సంవత్సరములోపుగా ఎంతత్వరలో ప్రభుత్వమునకు యీ పని చేయుటానికివీలు అవకాశమువుంటే అంతత్వరలో పూర్తిచేయటానికి నాకుగూడా యిష్టమే. కొంతమంది మిత్రులు ఆరు మాసాలే కోరుతున్నారు. కాని ఆరుమాసాలవరకు యీ విషయానికి సంబంధించిన సహాయము మిత్రులను చేయుమని కోరుతూయింతటిలో విరమిస్తున్నాను.

Sri K. Rajagopala Rao :—On a point of order Sir, మంత్రిగారు ఉపన్యాసములో గౌరవసభ్యులైన శంకరయ్యగారిని గురించి మాట్లాడుతూ "మోసగాడు" అని పదము ఉపయోగించారు. ఆ పదము మంత్రిగారు withdraw చేసుకోవాలంటాను.

The Hon. Sri P. Thimma Reddi :—అధ్యక్షా! తమ సమక్షములోనే యీ ప్రసంగము అంతా జరుగుతున్నది. పయోజన పోటీరంగుకు సంబంధించిన విషయాలనుగురించి మాట్లాడుతూ, ఆసమయములో అలా మాట్లాడవలసివచ్చింది. అంతేగాని ఆయనని ప్రత్యేకించి నిర్దేశించి వ్యక్తిగతంగా మాట్లాడలేదు. ఆసందర్భము అంతా మీకే తెలుసు

కాబట్టి, దానిలోవున్న సారాంశము యేమిటో మీరే గ్రహించాలి. ప్రయోజనవోటింగు విషయము ఉపయోగించే భావానికి ఏవిధంగాను అపార్థముగా తీసుకోనక్కరలేదు అదిసారాంశముగా తీసుకోవాలని అంటున్నాను.

Sri Pillalamarri Venkateswarlu :—ప్రయోజన వోటింగు విషయమునకుగాను ఉపయోగించే భావానికి ఆ మాటను సారాంశముగా తీసుకోవాలా, లేక serious గా తీసుకోవాలా ?

Mr. Speaker :—ఈ బిల్లులోని సవరణలను గురించిన చర్చఅంతా ముగిసింది. ఈ సవరణలన్నియు యిప్పుడే ఓటుకు పెట్టబోతున్నాను. అయితే యీ సవరణలు అన్నీ తేదిని గురించిన సవరణలే. ఒక తేది విషయములోనే తొమ్మిది సవరణలు వచ్చినవి, అందులో మొదటి సవరణలు వెంకట సుబ్బారెడ్డిగారివి ప్రగడ కోటయ్యగారివి. అంటే ది 30-9-54 వరకు అని. తతిమ్మా సవరణలు 3, 4, 5 నెలలు, ఆవిధంగా అందరివి వరసగావున్నవి.

Sri Pillalamarri Venkateswarlu :—ముందు సవరణలు ఓటుకు పెట్టేటప్పుడు మొదట ఆరు మాసములనుంచి క్రిందకు వస్తారా, లేక మూడు మాసములు, నాలుగు మాసములు అని పైకివెళ్ళడమా? పంతులుగారు యింతసేపు కూర్చున్నందువల్ల వారికి చాలాకష్టముగా వుండవచ్చు, ఓపిక గూడా తగ్గిపోయివుండవచ్చు. అయినను పంతులుగారు యిప్పుడు యిక్కడ కూర్చునేవున్నారులెండి. ఆరుమాసాల సవరణ pass అయిన తరువాత మూడుమాసాల సవరణ pass అయిన తరువాత చిక్కులు ఎన్నోవున్నవి.

Mr. Speaker :-- ది 30-9-54 వరకు అనే సవరణ ప్యాసుఅయితే మిగిలిన సవరణలు అన్నిగూడ drop అయిపోతవి. కాబట్టి ది 30-9-54 వరకు అనేది మొదలు పెట్టబోతున్నాను.

Sri T. Nagi Reddi :-- అధ్యక్షా! ఇప్పుడు జూన్, వరకు జూలై వరకు అని వరసగా అనేక సవరణలు వచ్చాయి. ఈ సవరణలు క్రమపద్ధతిని ఓటుకు పెట్టాలంటే దగ్గరగా వున్న తేదీతో ప్రారంభించి సాగడం మంచిది. న్యాయముగాను, సక్రమపద్ధతిగావుంటుంది. కాబట్టి యిప్పుడు యీ చర్చలు జరుపుతూన్నప్పుడు మూడు

[Sri T. Nagi Reddi] [24th February 1954

నెలలు, నాలుగునెలలు వ్యవధి యిచ్చిన వారువుండగా 9 నెల అనేది ఓటుకుపెట్టడం ఏవిధంగా సక్రమమైన మార్గము? కాబట్టి 9 నెలలు అనేదిఉంటే, అంతకు ముందువున్న నెలకు సంబంధించిన సవరణ ముందు తీసుకోవడం సక్రమమైంది అని అంటున్నాను. కాబట్టి 9 నెలలనేదానికి తక్కువ గడువువుంటే, ఆ సవరణలు ముందుతీసుకుంటే బాగుంటుందని అంటున్నాను

Mr. Speaker :-- దానివల్ల ఎక్కువ ఉపయోగము యేమిటో నాకు కన్పించడములేదు. అందువల్ల ది 30-9-54 వరకు అనే సవరణ ఓటుకు పెట్టి తేల్చుకుంటాను. ఎక్కువ దానినిముందు ఓటుకుపెట్టితే దానివల్లఉపయోగము కన్పిస్తుంది.

Sri T. Nagi Reddi :—మరొకసారి చెప్పవలసిన విషయము ఒకటి వున్నది. ఆపద్ధతికూడా సక్రమమైన పద్ధతికాదని నాఅభిప్రాయము.

Mr. Speaker:—దానికి authority ఏమైనావుంటే చూపించండి.

Sri T. Nagi Reddi :—ఏది తక్కువగా వుంటుందో అదిముందు వోటుకు పెట్టడమే సరియైనదని నేను అనుకొంటున్నాను. సాధారణంగా ఒకసారి మద్రాసు ఎసెంబ్లీలో యిటువంటిది చర్చకు వచ్చినప్పుడు వ్యవధియివ్వాలనే సంగతివచ్చింది. అక్కడ జిల్లాబోర్డులకు కాలపరిమితి పొడిగించడం విషయంలో యిదేవిధమైన చర్చకు వచ్చినప్పుడు సభ్యుల యొక్క అభిప్రాయం ప్రకారం earlier date కు ముందుగా ఓటుతీసు కొని ఆ వృద్ధిలోనే పైవరకు వెళ్ళాము. కాబట్టి యీ విషయము జాగ్రత్తగా ఆలోచించి యీ సవరణలు ఓటుకు పెట్టవలసి వుంటుంది.

Sri Pillalamarri Venkateswarlu :— అధ్యక్షా, యిప్పుడు మీరు ఆరునెలలకు సంబంధించిన సవరణఓటుకు పెడుతారనుకోండి. మూడునెలల సవరణ ప్యాసు అయివుంటె, ఆతరువాతనాలుగు నెలలది ప్యాసుఅయితే యిందులో ఏది నిర్ణయించబడగలదు? అటువంటి సందర్భములో మిగిలిన సవరణలు ఓటుకువచ్చే అవకాశముండదు. గనుక ఆవిధంగా ఓటింగుకు పెట్టమని అంటున్నాను.

Sri M. Veerabhadram :— అధ్యక్షా, దీర్ఘకాలంగావున్న amendments ను ఓటుకు పెట్టితే, ప్యాసుఅయితే మిగిలినవి పోతవి అని అంటే 31-3-1955 అనేది పోతుంది. అసలు అన్ని amendments

ఓటుకు పెట్టవలసిన అవసరమువుంది కాబట్టి, స్వల్పకాలపు amendments నుంచి దీర్ఘకాలపు amendments వరకు క్రిందనుంచి పైకివెళ్ళితే బాగుంటుందని నా అభిప్రాయం.

Sri T. Nagi Reddi:—అధ్యక్షా, నేను ఒకవిషయం మీదృష్టికి తీసుకొని రాదలచాను. Amendments లో క్రిందనుంచి పైకిఅంటె తక్కువకాలంనుంచి హెచ్చుకాలమువరకూ పోయేటట్లుగా ఓటుకు పెట్టుతారా? వచ్చిన Amendments లో మీరు దీర్ఘకాలపు amendments ముందు ఓటుక పెటుతామని అంటున్నారు. దీనికి మేము తక్కువ గడువుగల amendments పెట్టాలని కోరుతున్నాము. మా amendments withdraw చేసుకోవటమూ లేదా అనేది వేరే సంగతి. కాబట్టి వచ్చిన amendments లో దేనిని ముందు తీసుకోవాలి అనేది ఆలోచించేటప్పుడు, దీర్ఘకాలపు amendment ముందు పెట్టినట్లైతే, యీపద్ధతి వెనుకవున్న మూలసూత్రము యేమిటో తెలివివ్వాలని నేనుకోరుతున్నాను. చిన్నగడువునుంచి పైకిపోవడము అనేది న్యాయాము, సాంప్రదాయము. దీనివిషయములో ఆలోచించి మీరు మీరూలింగును యివ్వాలి. ఈనాడు మీరుయిచ్చే రూలింగు, రాబోయే వాటికిగూడా ప్రాతిపదికగా వుండబోతుంది. కాబట్టి మీరు రూలింగు యిచ్చేవిషయములో జాగ్రత్తగా ఆలోచించి రూలింగు యివ్వమని కోరుతున్నాను. పైనుంచి క్రిందకు రావడమనేది సాంప్రదాయము, ధర్మముకాదు. అనిమీాకు విజ్ఞప్తిచేస్తున్నాను తక్కువ గడువుతో ప్రారంభించి పైకిపోవాలని నాఅభిప్రాయము

Sri M. Venkata Subba Reddi:— అధ్యక్షా, Objects and reasons అనేదాన్నిగురించి ఒకచిన్నవిషయము మనవిచేయదలచాను. Government have come to the conclusion that it is necessary to abolish the District Boards అనేది తెచ్చారు. ఆరునెలల amendment ను తీసుకొంటే, తరువాత, అదిప్యాసు అయితే ఆరునెలల అనంతరం అప్పుడు ఏరకమైన ప్రభుత్వ పరిపాలన ఏర్పడుతుందో తెలుపవలసివుంది. ఫలాన రూపములో చట్టముతీసుకొనివస్తాము యీజిల్లాబోర్డుల పరిపాలనకు ప్రత్యామ్నాయింగా యీవిధంగా మారబోతుంది అనే విషయము ముందుగా ప్రభుత్వమువారు నిర్ధారించి చెబుతూ ఆవిధంగానే చట్టముతెచ్చి శాసనసభ్యుల ఆమోదముపొందు

తాము అనేహామీ ప్రభుత్వము యిస్తేదానికి నేనుఓటుచేస్తాను. నాసవరణ 30-9-54 అనే గడువుకాదు. కాని యిందులో ప్రభుత్వము కొంత assurance యివ్వాలని అంటున్నాను,

The Hon. Sri N. Sanjeeva Reddi :— జిల్లాబోర్డులను రద్దుచేసినతరువాత ఎటువంటిసంస్థలను నెలకొల్పాలి అనే విషయము ఆలోచించి చేయాలని ప్రభుత్వము భావిస్తున్నది ఓటు పెట్టేవిధముపై ముందు చర్చ జరపకుండా ఆరు నెలల గడువు యిష్టము లేకపోతే అదితీసివేయవచ్చు. ఆరు నెలల సవరణకు వోటుచేస్తాము మూడు నెలల సవరణకు వ్యతిరేకిస్తామంటే దానికి ఏమని argument చెప్పేది!

Sri T. Nagi Reddi :— అధ్యక్షా! తొమ్మిది నెలల సవరణకు ఎవరైనా ఒప్పుకోకపోతే, దానిని vote down చేయటానికి వారికి హక్కువుంటుంది.

Mr. Speaker: I am putting the amendment moved by Sri M. Venkata Subba Reddi and Sri Pragada Kotaiah to the vote of the House.

The question is:

'For the words "31st March 1955", substitute the words "30th September 1954".

The Hon. Sri P. Thimma Reddi: Sir, I accept the amendment.

Sri T. Nagi Reddi: Sir, we protest against the method of taking this vote and I want our protest to go into the proceedings, and yet we participate in the voting under protest.

Sri V. Sri Krishna :—On a point of order, Sir, నేను మూడు నెలల సవరణ ఒకటియిచ్చాను. ఇప్పుడు అవలంబించే విధానము వల్ల మొదట ఎక్కువ వ్యవధిగల సవరణను ఓటుకుపెట్టి, తక్కువ వ్యవధిగల సవరణను తోసివేయటానికి అవకాశమువున్నది. అలాగా అవకాశంకొద్దీ ఓటింగు జరుగుతుంది.

Mr. Speaker:—The question before the House is :

24th February 1954]

Sri M. Venkata Subba Reddi:—On a point of Order, Sir నేను అడిగిన ప్రశ్నకు సమాధానం ఉపముఖ్యమంత్రిగారివద్దనుంచి రాలేదు అనవలసి వస్తున్నది. కారణమేమిటంటే, 30-9-54 తరువాత elections జరపటానికి ప్రభుత్వం సంసిద్ధముగా వున్నదా? అందుకుగానుఇప్పటినుంచి elections కుకావలసిన కార్యకలాపాలు జరపటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా? అనిఅడుగుతున్నాను Elections లేవుఅంటే, యీ ప్రభుత్వము వారి సవరణ మేమువ్యతిరేకించ దలచుకొన్నాము.

Mr. Speaker: The question is:

"For the words '31st March 1955' substitute the words '30th September 1954.'"

The motion was carried and the amendment was adopted.

Mr. Speaker: The question is:

"Clause 2 as amended do stand part of the Bill."

The motion was carried.

Sri Pillalamarri Venkateswarlu:—అధ్యక్షా! మీరుయిప్పుడు బిల్లును అంతా ఓటుకు పెట్టుతున్నారా?

Sri C. Subbarayudu:—Amendmants carry out కాకపోతే main Bill carry out అయితే, ఏమి అవుతుంది అని అడుగుతున్నాను.

Mr. Speaker:—It is already over. The amendment has been put and carried and the amended clause also has been passed.

Clause I and the Preamble were put and carried.

The Hon. Sri P. Thimma Reddi:—Sir, I move that the Madras District Boards (Amendment) Andhra Amendment Bill, 1954, as amended be passed into law.

Mr. Speaker:—The motion is that the Madras District Boards (Amendment) Andhra Amendment Bill 1954, as amended be passed into law. If any member wants to speak on the Bill he may do so.

Sri Pillalamarri Venkateswarlu:— అధ్యక్షా, దీని మీద ఉపన్యాసాలు ఇంక చేయవలసిన అవసరం లేదు. ఇప్పుడు తిమ్మారెడ్డిగారు ఏదైనా మాట్లాడితే దానికి మేమందర్నం సమాధానములు యివ్వవలసి ఉంటుంది. చాలా time అవుతుంది, [illegible], అందరూ మాట్లా

[Sri Pillalamarri Venkateswarlu] 24th February 1954]

డారు. అందుచేత ఉపన్యాసములు ఇంక చేయనవసరం ఉండదని మీాకు మనవి చేస్తున్నాను.

Sri Vavilala Gopalakrishnayya :— Point of order అధ్యక్షా, మీారు second reading అయిపోయింది అంటున్నారు. కాని second reading అవలేదు. ఎందువలన అంటే అసలు బిల్లును నగ్గిన amendment తో సహా సభముందు చదివినతరువాత దానిని ఈ సభ accept చేసినతరువాత, దానిని చదివినట్లైతే అది second reading అవుతుంది.

Mr. Speaker :—The question is :

That the Madras District Boards (Amendment) Andhra Amendment Bill, 1954, as amended be passed into law.

The motion was declared lost. A poll was demanded and the House divided thus:

AYES.

1. The Hon. Sri T. Prakasam
2. The Hon. Sri N. Sanjeeva Reddi
3. The Hon. Sri K. Koti Reddi
4. The Hon. Sri T. Viswanatham
5. The Hon. Sri D. Sanjivayya
6. The Hon. Sri S. B. P. Pattabhirama Rao
7. The Hon. Sri P. Thimma Reddi
8. Sri P. Ranga Reddi
9. Sri Krishna Raja Bahadur Raju, V. V.
10. Sri K. Adikesavalu Naidu
11. Sri D. Ramabrahmam
12. Sri R. B. V. Sudarsana Varma
13. Sri M. Doraikannu
14. Sri T. N. Venkatasubba Reddi
15. Sri L. Lakshmana Das
16. Sri K. V. Vema Reddi
17. Sri B. Krishnamurthy Rao
18. Sri P. Satyanarayana Reddi
19. Sri G. Nagabhushanam
20. Sri H. Satyanarayana Dora

24th February 1954]

21. Sri K. Shanmugam
22. Sri P. Gunnayya
23. Sri P. Venkatasubbayya
24. Sri Thota Ramaswamy
25. Sri G. Sivasankara Reddi
26. Sri S. Narayanappa
27. Sri A. Venkatramiah
28. Sri Ch. S. R. V. P. Murthy Raju
29. Sri P. Venkataswami Reddi
30. Sri T. Mallayya
31. Sri Y. V. Krishan Rao
32. Sri N. Sankara Reddi
33. Sri Raja Meka Appa Rao
34. Sri N. Ramabhadra Raju
35. Sri P. Gapalakrishna Reddi
36. Sri D. Basivi Reddi
37. Sri K. Santhappa
38. Sri Ch. Indrayya
39. Sri K. Venkatanarayana Dora
40. Sri R. Lakshminarasimham
41. Sri Y. Audinararayana Reddi
42. Sri K. V. Ramesam
43. Sri K. Veeranna Padal
44. Sri C. Subbarayudu
45. Sri Pragada Kotaiah
46. Sri Raja Sagi Suryananarayana Raju
47. Sri Asi Neeladrirao Reddi
48. Sri K. Ramamurthy
49. Sri B. Ramakrishna Reddi
50. Sri K. Bapanna Dora
51. Sri K. Ramiah Chowdary
52. Sri Bojja Appalaswamy
53. Sri K. Venkata Shetty
54. Sri Srungaram
55. Sri M. Subba Reddi
56. Sri P. Chinnamma Reddi

NOES.

1. Sri P. V. R. Gajapathi Raju
2. Sri M. Veukatasubba Reddi
3. Sri K. V. S. Padmanabha Raju
4. Sri K. Venkataswami Naidu
5. Sri G. Suryanarayana
6. Sri S. Vemiah
7. Sri M. Pentannanaidu
8. Sri Kavali Narayana
9. Sri P. Bapu Naidu
10. Sri P. Pundarikakshacharyulu
11. Sri B. Gangayya Naidu
12. Sri G. Latchanna
13. Sri G. C. Kondayya
14. Sri Vavilala Gopalakrishnaiah
15. Sri M. Kune Rao
16. Sri K. Pattabhi Ramaiah
17. Sri M. Bapaiah Chowdary
18. Sri T. Lakshminarayana Reddi
19. Sri K. Krishna Rao
20. Sri K. Malakondayya
21. Sri K. Subba Reddi
22. Sri K. Rajagopala Rao
23. Sri P. Narasimha Reddi
24. Sri M. Narayanaswamy
25. Sri P. S. Ramachandra Rao
26. Sri P. Venkatasiviah
27. Sri C. V. K. Rao
28. Sri G. Nageshwara Rao
29. Sri G. Joseph
30. Sri G. Rama Rao
31. Sri T. Potha Raju
32. Sri G. Bapanayya
33. Sri C. Prabakara Chowdary
34. Sri G. Anjaneyulu
35. Sri B. Sankarayya

36. Sri D. Seetharamiah
37. Sri C. Pulla Reddi
38. Sri P. Syamasundara Rao
39. Sri P. Rama Rao
40. Sri N. Sivarami Reddi
41. Sri G. Yellamanda Reddi
42. Sri K. Venkiah
43. Sri K. Ranga Rao
44. Sri B. Lakshminarasa Raju
45. Sri K. Govinda Rao
46. Sri M. Hanumantha Rao
47. Sri D. Lakshmayya
48. Sri V. Rama Rao
49. Sri Chandra Ramalingaiah
50. Sri G. Satyanarayana
51. Sri Pillalamarri Venkateswarlu
52. Sri S. Kasireddy
53. Sri V. Sri Krishna
54. Sri M. Veerabhadram
55. Sri T. Nagi Reddi
56. Sri N. V. L. Narasimha Rao

NEUTRAL

R. Siddanna Gowd

Mr. Speaker :—Ayes 56, Noes 56, Neutral 1. Under these circumstances the Chair will have a casting vote: I want to hear both sides as regards the convention.

Sri T. Nagi Reddi :—Speaker Sir, ఈ విషయంలో మనకు ఒక అనుభవముంది. మద్రాసు అసెంబ్లీలో ఈ విధంగా ఒక tie వచ్చినప్పుడు status quo ను maintain చేయడం ఒక సాంప్రదాయం కనుక ఆవిధంగా అక్కడ స్పీకరు కేస్టింగ్ ఓటు వేయడం జరిగింది. ఆవిధంగా అక్కడ ఉన్న స్పీకరుగారు ఆ అసెంబ్లీ సభ్యులు అందరికి తెలియచేసి ఓటుచేశారు. అదేవిధంగా చేయాలని నేను చెప్తున్నాను. అందువల్ల సరిసమానంగా ఓట్లు వచ్చినప్పుడు ఏవిధమైన ఓటు ఉపయోగిస్తే ఇప్పుడున్నటువంటి పరిస్థితి ఉన్నది ఉన్నట్లుగానే ఉంటుందో ఆలోచించి వేయాలి. ఇప్పుడున్న పరిస్థితులను మార్పుచేయడానికి ఏది లేకుండ

ఉట్టుంతో ఆవిధంగా ఓటుచేయడం పార్లమెంటరీ ట్రెడిషన్ అని స్పీకరు గారికి తెలియచేస్తున్నాను.

Mr. Speaker :—మీరు confuse చేస్తున్నారా?

Sri T. Nagi Reddi :—నేను confuse చేయడంలేదు. అది మద్రాసులో మనకు అనుభవం ఉంది. ఈ ట్రెడిషన్స్‌కు తగినట్లుగా మీరు ఉంటారని నేను ఆశిస్తున్నాను. ఇంతకంటె మీకు నేను ప్రత్యేకంగా చెప్పవలసిందిగాని నేర్పవలసిందిగాని ఏమీ లేదు.

Sri K. Krishna Rao :— Mr. Speaker, the position had already been decided once by Sri B. Ramachandra Reddi if we cannot get any recent precedents. During the debate on the question of land revenue, Sri B. Ramachandra Reddi voted for the status quo. In spite of the popular misapprehension about it he explained it like that later when asked to explain his action. There is one other point that is that the Speaker so gives his casting vote as to enable that 'things can be brought up again in this session'. That is also what Sri Swamikannu Pillai had said. Sri J. Sivashanmugam Pillai also said the same thing and they all voted for status quo. Unfortunately we have not got those proceedings just now hear.

The Hon. Sri N. Sanjeeva Reddi :—Status quo is for continuing the Special Officers for six months, Sir.

Mr. Speaker :—I am reading the relevent passage from May's Parliamentary Practice (14th Edition - page 415):

"The principle which guides a Speaker in giving his casting vote was thus explained by Mr. Speaker, Addington. On 12th May 1796, on the third reading of the Succession Duty on Real Estates Bill, there having been a majority against "now" reading the bill the third time, and also against reading it that day three months, there was an equality of votes on a third question, that the bill be read the third time tomorrow, when the Speaker gave his casting vote with the ayes, saying 'that upon all occasions when the question was for or against giving to any measure a further opportunity of discussion, he should always vote for the

further discussion, more especially when it had advanced so far as a third reading; and that when the question turned upon the measure itself-for instance, that a bill do or do not pass-he should then vote-for or against it "according to his best judgment of its merits, assigning the reasons on which such judgment would be founded."

Now, we are in the third reading that the bill be passed into law. I am now given discretion according to the convention. I will give my finding after 2 or 3 minutes.

(For 2 minutes, the Speaker was found referring books) It is stated "according to his best judgment of its merits, assigning reasons on which such judgment would be founded."

ఇప్పుడు జిల్లా బోర్డులన్నీ దాదాపు దివాళా స్థితిలో ఉన్నాయి. ఈ స్టేజిలో District Board లను run చేయడానికి వీలులేదు.

I agree with the government that a proper substitute for the District Boards has to be devised and therefore exercise my casting vote in favour of the Government.

The motion was carried and the Bill was passed into law.

The House then adjourned to 11 a.m. on 26th Feb. 1954.

---

# APPENDIX I

Vide answer to Starred Question No. 144 put by Sri K. Krishna Rao at the meeting of the Assembly held on 24-2-1954

(Extract of Rule 3 of the General Rules for the Madras State and Subordinate Services referred to in the answer to clasue (d) of Legislative Assembly Question No. 361*).

Rule 3. Application of rules:—Any rule contained by article 313 of the Constitution of India or made under the proviso to Article 309 of that Constitution in respect of any service, class or category thereof shall be applicable to all persons holding posts intended to be held by members of that service, class or category on the date on which such rule was made.

Provided that nothing in any such rule shall, unless a contrary itention expressly is indicated therein, operate to deprive any such person of any right or privilege to which he is entitled by or under any rule or order applicable to him prior to the making of such rule:

(True extract)

# APPENDIX III

[Vide Answer to Starred Question No. 147 put by Sri M. Lakshmanaswami at the meeting of the Assembly held on 24-2-54].

## STATEMENT SHOWING THE VILLAGES OF KOVVUR AND POLAVARAM TALUKS IN WEST GODAVARI DISTRICT FROM WHICH APPLICATIONS HAVE BEEN RECEIVED FOR PROVISION OF HOUSE SITES TO THE HARIJANS AND THE STAGE OF EACH CASE.

| S. No. | Name of the village | No. of families to be provided | Date on which the scheme for acquisition was sanctioned (in pending cases only) by Collector. | Reasons for the pendency |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| I. | YEAR | | | |
| 1. | Markondapadu, Kovvur tq. | 31 | | Award passed and sites granted to the Harijans. |
| 2. | Chendravaram h/o Mallavaram | 28 | | |
| 3. | Duddukur, Kovvur tq. | 82 | | |
| 4. | Dharmavaram, Kovvur tq. | 52 | | |
| 5. | Kunkudumilli h/o Markondapadu Kovur tq. | 50 | 1—4—46 | Draft notification was published. But it was subsequently found during the enquiry that all the applicants need not be provided with house sites. There is also some legal aspects involved in it and the |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| | | | | matter is under investigation. Draft declaration and Draft Notification under emergency provision are being prepared and will be submitted shortly. |
| 6. | Brahmanagudem, Kovvur tq. | 48 | | Award passed and sites granted to the Harijans. |
| 7. | Aurangabad h/o Vemulur | 40 | | |
| 8. | Nidadavolu, Kovvur tq. | 40 | | |
| 9. | Pangidigudem, Kovvur tq. | 48 | | |
| 10. | Pasivedala, Kovvur tq. | 32 | | |
| 11. | Nandamur, „ | 47 | | |
| 12. | Chinnayagudem, „ | 80 | 14—11—47 | Draft Declaration proposals are submitted to the Government. |
| 13. | Bhimole, Kovvur tq. | 40 | | Award passed and site granted to to the Harijans. |
| 14. | Malakapalli, „ | 100 | | |
| 15. | Peddavam, „ | 50 | | |
| 16. | D. Muppavaram, Kovvur tq. | 50 | 11—11—48 | D. D. proposals are submitted to the Government. |
| 17. | Tyajampudi, „ | 131 | | Award passed and sites granted to the Harijans. |
| II. | YEAR | | | |
| 18. | Chityala, Kovvur taluk. | 40 | 22—12—45 | Not yet taken up for want of funds. |
| 19. | Kovvur town. | 41 | 7—2—52 | D. D. proposals are submitted to the Government. |